

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అమరావతి విజయవాడ
★★★★★ మంగళవారం 22 ఆగస్టు 2017 20





కృష్ణమ్మ ఒడిలో జలక్రీడ

కృష్ణానదిలో జలక్రీడలకు రంగం సిద్ధమైంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుల్ని తయారుచేయడమే లక్ష్యంగా ఏర్పాటు చేస్తున్న జలక్రీడల అకాడమీ నమూనా కార్యక్రమాన్ని క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సోమవారం ప్రారంభించారు.

6



భయం భయం

ఇష్టానుసారంగా బ్లాస్టింగ్

- రక్షణ చర్యలు శూన్యం
- నిబంధనలకు తూట్లు
- నాలుగు దశాబ్దాలుగా మారని లీజు
- ఫిర్యాదుతో కదిలిన కేంద్ర మైనింగ్ అధికారులు

రాతి క్వారీలు... కొండల్లో బ్లాస్టింగ్..... నిత్యం ప్రాణాలతో చెలగాటం... డేంజర్ జోన్... మైనింగ్ నిబంధనలు పకడ్బందీగా అమలుచేయాల్సిన చోట రక్షణ చర్యలు శూన్యమయ్యాయి. ఆదాయమే లక్ష్యమన్నట్టు లీజుదారులు నిబంధనలను గాలికి వదిలేశారు. తమ ఇష్టమన్నట్టుగా బ్లాస్టింగ్ చేస్తూ కొండలను పిండి చేస్తున్నారు. మామూళ్ల మత్తులో జోగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన మైనింగ్ ఉన్నతాధికారుల పరిశీలనలో ఇప్పటి వరకు బయటకు తెలియని పలు అంశాలు బహిర్గతమయ్యాయి.

8

అంతా వైటే...

పింక్...

10%


జిల్లాలో మొత్తం కుటుంబాలు

14.03 లక్షలు

తెల్ల కార్డుదారులు

12.40 లక్షలు

- స్పష్టం చేస్తున్న పౌరసరఫరాల శాఖ లెక్కలు



ప్రభుత్వ లెక్కల ప్రకారం జనాభాలో మూడొంతులు మాత్రమే పేదలు. అయితే సంపన్నమైన జిల్లాగా పేరున్న 'కృష్ణా'లో 90 శాతం మంది 'తెల్లకార్డు' పేదలే ఉన్నట్టు గణాంకాలు చెబు తున్నాయి. జిల్లాలో మొత్తం 14.03 లక్షల కుటుంబాలు ఉండగా, వీరిలో 12.40 లక్షల కుటుం బాలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నాయని, కేవలం లక్షా 63 వేల కుటుంబాలు మాత్రమే బీపీఎల్‌కు ఎగువన ఉన్నాయని జిల్లా పౌర సరఫరాల శాఖ లెక్కలు చెబుతున్నాయి. అపార్ట్‌మెంట్లలో నివాసం ఉంటున్నవారు, కార్లు, బంగళాలు ఉన్నవారు కూడా జిల్లాలో తెల్లరేషన్ కార్డుదారులుగా ఉండడం గమనార్హం.

14

అక్కడ వాస్తు దోషం


- ఘాట్ రోడ్డులో వాటర్ ఫాల్‌కు మంచిదికాదు
- చీరల విక్రయ కౌంటర్ వద్ద గేటు తెరవాలి
- ఇంద్రకీలాద్రిపై నిర్మాణాలను పరిశీలించి, సూచనలు చేసిన వాస్తు సిద్ధాంతి రాఘవయ్య

వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై యథేచ్ఛగా జరుగుతున్న నిర్మాణాలను వాస్తు సిద్ధాంతి రాఘవయ్య తప్పుబట్టారు. ఘాట్ రోడ్డులో ఇష్టానుసారం చేపడుతున్న నిర్మాణాలు మంచిది కాదని సూచించారు. దుర్గగుడిలో అధికారులు చేపట్టిన అభివృద్ధి పనుల్లో

- మిగతా 14లో...



శివాలయం మెట్ల మార్గాన్ని పరిశీలిస్తున్న వాస్తు సిద్ధాంతి రాఘవయ్య పక్కన కమిటి సభ్యులు



చుట్టేయ్... చూపుల్ని కట్టేయ్



పిల్లలు, గృహిణులు... ఈ మధ్య ఏ మాత్రం తీరిక దొరికినా కాగితాన్ని చుట్టేసి, అందమైన కళాకృతల్ని సృష్టించేస్తున్నారు. నగరంలో కొంతమంది ఇళ్లలోని షోకేసులు, గోడల మీద, ఫ్రేముల రూపంలో ఈ తరహా కళారూపాలు దర్శనమిస్తున్నాయి. కొంతమంది ఈ కాగితం చుట్టే కళకే ఎంబ్రాయిడరీ సొగసుల్ని అద్ది ఆకర్షణీయతను ద్విగుణీకృతం చేసేస్తున్నారు. మరికొందరు బొమ్మలు జోడిస్తూ సృజన చాటుతున్నారు. ఇతర హస్తకళలకు ఏమాత్రం తీసిపోకుండా వాటితో జోడీ కట్టేసేంతటి స్థాయికి చేరిందంటే అతిశయోక్తి కాదు. ఈ కళల్లో ఆరితేరిన వారిని క్విల్లర్స్ అంటారు. ఆ కళే పేపర్ ఫిలిగ్రీ.. ఉరఫ్ క్విల్లింగ్.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్

- కాగితంతో అందమైన కళాకృతులు
- తీరిక వేళల్లో గృహిణులకు ఆటవిడుపు
- పేపర్ ఫిలిగ్రీతో అలంకరణ వస్తువుల సృష్టి
- ఎంబ్రాయిడరీ, బొమ్మలతో నగిషీలు
- ఇంటిని ఆహ్లాదభరితం కావిస్తున్న క్విల్లింగ్ కళాఖండాలు





సిల్వర్ ఫిలిగ్రీ తెలిసే ఉంటుంది. అందమైన డిజైన్లలో వెండితీగల్ని అల్లుతూ రకరకాల ఆభరణాలు, అలంకరణ వస్తువులు తయారు చేయడం. పేపర్ ఫిలిగ్రీ అలాంటిదే. కాకపోతే అచ్చంగా కాగితంతో చేసినవి. మీకూ ఈ కళ నేర్చుకోవాలనుందా? అయితే దగ్గర్లోని స్టేషనరీ షాపుకు పదండి. అక్కడున్న క్రాఫ్టింగ్ మెటీరియల్‌లో క్విల్సింగ్ సెట్ తీసుకోండి. ఇక మీకు చేతి నిండా పనే. సెట్‌లోనే కళారూపాలు ఎలా తయారుచేసుకోవాలో ఇస్తారు. వాటిని ఫాలో అయిపోండి. మీరూ క్విల్లర్స్ కావచ్చు.

● కనువిందు చేసే కళాఖండాలు

పెళ్లి, పుట్టినరోజుకు ఆహ్వానపత్రికలు, గ్రీటింగ్ కార్డులు, స్క్రాప్‌బుక్‌లు, టీపాయ్‌లు, పెట్టెలు... ఇలా అన్నింటి మీదా క్విల్లింగ్ కళాఖండాలు కనువిందు చేస్తున్నాయి. క్విల్లింగ్ కళలో వాడే ప్రధాన వస్తువులు మందపాటి రంగు కాగితాలే.. సన్నటి స్ట్రిప్స్, అంగుళం లేదా అంతకన్నా తక్కువ వెడల్పులో 24 అంగుళాల పొడవు ఉండేలా కత్తిరించిన కాగితాలు ఉన్న రెడీమేడ్ కిట్‌లు బుక్ షాపుల్లో దొరుకుతాయి. ఈ కిట్‌లోనే కాగితాలను చుట్టేందుకు అవసరమైన క్విల్ అంటే ఈక లాంటి సన్నటి లోహపు కాడ ఉంటుంది. దీన్నే రోలింగ్ పిన్ అంటారు. కాగితాలు చుట్టేందుకు అవసరమయ్యే రకరకాల పిన్నులతో పాటు కత్తెర, జిగురు, రూలర్, స్కేలు, కార్డ్‌బోర్డు అవసరమవుతాయి. తడిపిన స్పాంజ్‌ను దగ్గర ఉంచుకుంటే వేళ్లకు అంటిన జిగురును తుడిచేసుకోవచ్చు. ముందుగా ఈ రంగు కాగితాల స్ట్రిప్స్‌ను రోలింగ్ పిన్‌కి గుండ్రంగా చుట్టి, తరువాత వాటి అంచుల్ని జిగురుతో అంటించాలి. ఆ తరువాత ఆకులు, పువ్వులు, పక్షులు... ఇలా రకరకాల ఆకారాల్లోకి వచ్చేలా వాటిని వేళ్లతో మడవాలి. చుట్టిన చుట్టల్ని జిగురుతో అంటించాక వివిధ నమూనాల్లో కాసేపు ఉంచడం వలన అవి విడిపోకుండా అలాగే ఉంటాయి.

● కాగితంలోనూ ఎన్నెన్నో వర్ణాలు

క్విల్లింగ్‌కు వాడే కాగితాలు సుమారు 250 రంగుల్లో దొరుకుతాయి. వీటిలోనూ రకాలున్నాయి. క్విల్లింగ్, గ్రాడ్యుయేటెడ్, టూటోన్, యాసిడ్ ఫ్రీ క్విల్లింగ్ పేపర్.... ఇలా భిన్న రకాల్లో విభిన్న కొలతల్లో ఇవి దొరుకుతాయి. యాసిడ్ ఫ్రీ కాగితం దీర్ఘకాలం పాడవకుండా ఉంటుంది. దీన్ని ఎక్కువగా స్క్రాప్ బుక్‌లకు వాడతారు. గ్రాడ్యుయేటెడ్ కాగితం అలంకరణ వస్తువులకు బాగుంటుంది. అంచుల్లో ముదురు రంగు ఉండి, క్రమంగా ఫేడ్ అయినట్లుగా వస్తుంది. టూటోన్ కాగితంలో ఒకవైపు ముదురురంగు ఉండి, మరోవైపు లేతరంగు ఉంటుంది. ఇలా రెండు రంగులు ఉండటం వలన ఒకే పువ్వు లేదా ఆకులో రెండు రంగుల పేపర్లు చుట్టినట్లుగా కనిపిస్తుంది. ఇక రెండువైపులా ఏకరంగుతో ఉండేవే క్విల్లింగ్ కాగితాలు. ప్రాథమిక స్థాయిలో అందరూ వాడేది వీటినే.



● విభిన్న రూపాలు... వైవిధ్యభరితమైన డిజైన్లు

పిన్‌కి చుట్టిన కాగితం చుట్టగా వచ్చిన తరవాత వి ఆకారం వచ్చేలా మడవాలి. ఈ ఆకారంలో మడిచినవే క్విల్లింగ్ కళలో ఎక్కువగా వాడతారు. అందుకే దీన్ని క్విల్లింగ్ కళలోని ప్రాథమిక ఆకారంగా పేర్కొంటారు. కాగితాన్ని ఒకవైపు కొద్దిగా మాత్రమే చుట్టి, మిగిలిన భాగాన్ని వదిలేస్తే దాన్ని ఫీలర్ అంటారు. మధ్యలో రిబ్బన్ మాదిరి సాగా ఉండి, అంచుల్లో చుట్టినట్లుగా ఉండే ఈ ఫీలర్లు కూడా ఎక్కువగా ఈ కళలో వాడతారు. సూది పొడవునా చుట్టిన స్పైరల్స్‌ను తీగలకు, కొమ్మలకు వాడతారు. కాస్త వదులుగా లేదా బిగుతుగా పిన్‌కి చుట్టిన చుట్టని ఒకవైపు కాస్త నొక్కితే నెమలి కన్ను అని పిలుస్తారు. అంచులు అంటించి చదరం, దీర్ఘచతురస్రం, నక్షత్రం, త్రికోణం, హృదయం, డైమండ్, గుండ్రం, అర్ధచంద్రాకారం... కావాల్సిన ఆకారాల్లోకి వచ్చేలా ఆ చుట్టని వేళ్లతో నొక్కుతూ మడవాలి. పువ్వుల కోసమైతే ముందుగా కాగితాన్ని ఒకవైపు కత్తిరించి, చుట్టకి చుట్టి చేస్తారు. ఇలా కావాల్సిన ఆకారాన్ని చేసుకున్నాక వీటన్నింటినీ మందపాటి కాగితం, లేదా బోర్డు మీద అంటిస్తూ గానీ లేదా వస్తువులగా గానీ తయారుచేయాలి.







● క్విల్లింగ్ కళ ఎలా పుట్టిందంటే...?

సుమారు 500 ఏళ్ల క్రితం ఫ్రాన్స్, ఇటలీలోని సన్యాసినులు, మతగురువులు ఖాళీ సమయాల్లో కాగితాన్ని చుట్టి, మడిచి చేసిన వస్తువులనే పుస్తకాలకీ, వస్తువులకీ అలంకరించే వారు. 18వ శతాబ్దం నాటికి యూరోప్‌లో ఇదో ఒక అందమైన కళగా రూపాంతరం చెందింది. అక్కడి నుంచి అమెరికాకి, క్రమంగా ప్రపంచవ్యాప్తంగా ఈ కళ విస్తరించింది. మన వద్ద గత ఐదేళ్లుగా ప్రారంభమై ఇప్పుడిప్పుడే ఇంటింటికీ చేరుతోంది.

● ఇంటికి అందం...

కిట్‌ను చూసి నేర్చుకోవడం కష్టంగా అనిపిస్తే ఇంటర్‌నెట్‌లోని యూట్యూబ్‌లోకి వెళ్తే ప్రాథమిక అంశాల నుంచి క్లిష్టమైన డిజైన్ల వరకూ అన్నీ ప్రత్యక్షంగా చూసి నేర్చుకోవచ్చు. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ ప్రయత్నించండి.. స్వయంగా రూపొందించిన అందమైన కళాకృతులతో మీ ఇంటిని అలంకరించండి. స్నేహితుల పుట్టినరోజుకు అందమైన గ్రీటింగ్ కార్డులు తయారుచేసి ఇవ్వండి.. మీకన్నా మెరుగైన క్విల్లర్స్ లేరని నిరూపించుకోండి..!!

నడిరోడ్డుపై మాయాజాలం

ప్రదర్శించేది భారీ వస్తువులు

లాటరీలో వచ్చేవి చిన్న వస్తువులు

శివారు ప్రాంతాల్లో మోసగాళ్ల దందా


స్థానికులతో లాటరీ తీయిస్తున్న నిర్వాహకుడు

అజిత్‌సింగ్‌నగర్: 'ఓ వ్యక్తి ముందుగా బైక్‌పై గృహోపకరణాలు, స్టీల్ సామగ్రి తీసుకు వస్తాడు.. చుట్టూ పది ఇళ్లు.. పది మంది జనం కనబడగానే బైక్‌ను ఆపుతాడు.. వెంటనే బైక్‌పై తెచ్చిన వస్తువులను కిందకు దించి ప్రదర్శనగా పెడతాడు.. గృహోపకరణాలతో పాటు స్టీల్ బిందెలు, బకెట్లు ఇతర సామగ్రి చూసి మెల్లగా జనం రావడం మొదలు పెడతారు.. ఇదే సమయంలో అతనికి సంబంధించిన మరో ఇద్దరు వ్యక్తులు స్థానికుల్లా అక్కడకు చేరుకుని మాటలు కలుపుతారు.. రూ.10 చెల్లిస్తే మూడు నంబర్లు కేటాయిస్తాం.. నంబరు వచ్చిన వారికి అందులోని వస్తువులు అందజేస్తాం' అంటాడు.. 10 నుంచి 20 మందికి టోకెన్లు ఇచ్చి స్థానికులతోనే లాటరీ తీయిస్తాడు. రూ.30 నుంచి రూ.50 విలువైన వస్తువులు మినహా ఇతర ఏ వస్తువులూ జనానికి దొరకవు.. ఇలా 20 మంది నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.10 తీసుకుని రూ.200 వసూలు చేసుకుంటున్న మాయగాళ్లు 20 మందిలో ఒక్కరికి రూ.30, 50 వస్తువులు అందజేస్తున్నారు. పెద్ద వస్తువులు వస్తాయన్న ఆశతో మహిళలు, యువకులు తమ వద్ద డబ్బులతో లాటరీ తీసి లబోదిబోమంటున్నారు. ఇలాంటి మాయాజాలం ప్రధాన రోడ్ల వెంటే జరుగుతోంది. నయా మాయగాళ్లు సింగ్‌నగర్‌లో హల్‌చల్ చేస్తున్నారు. ముస్తాబాద, ఆగిరిపల్లి ప్రాంతాలకు చెందిన ఈ మాయగాళ్లు గత కొన్ని రోజులుగా అజిత్‌సింగ్‌నగర్, పాయకాపురం పరిధిలో తమ మాయా జాలాన్ని ప్రదర్శిస్తూ పేదలను దండుకుంటున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి వీరిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

పోలీసులు దృష్టి పెట్టాలి



పేదల బలహీనతను ఆసరా చేసుకుని లాటరీలు నిర్వహిస్తున్న మోసగాళ్లపై పోలీసులు దృష్టి పెట్టాలి. గృహోపకరణాలు పెద్ద వస్తువులు ప్రదర్శనలో పెట్టి పదుల సంఖ్యలో జనాల వద్ద డబ్బులు దండుకుంటూ ప్లాస్టిక్ వస్తువులు ఇస్తున్నారు. వీటిని ఇలాగే వదిలేస్తే మాయగాళ్లు మరింత పేట్రేగే ప్రమాదం ఉంది. ఆదిలోనే వీరిపై పోలీస్ నిఘా ఉంచాలి. ఇలాంటి వ్యక్తులను ప్రజలు కూడా ప్రోత్సహించకూడదు.

– మంగపట్ల నవీన్, సింగ్‌నగర్

నగరంలో పోలీసుల తనిఖీలు -112 వాహనాలు సీజ్

గుణదల: నగరంలోని పలు ప్రదేశాల్లో సోమవారం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి 112 వాహనాలు సీజ్ చేశామని ట్రాఫిక్ ఏడీసీపీ నాగరాజు తెలిపారు. రికార్డులు లేని 95 మోటారు సైకిళ్లు, 13 ఆటోలు, మూడు కార్లు, ఒక లారీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ టి.మురళీకృష్ణ, డి.శ్రావణ్‌కుమార్, ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం రామానగర్ ప్రాంతంలో అనుమానితులను విచారిస్తున్న ఎక్సైజ్ పోలీసులు
కొండపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో గంజాయి దాచిపెట్టే ప్రాంతాల్లో వెతుకుతున్న సిబ్బంది

గంజాయి దాచిపెట్టే ప్రాంతాలు జల్లెడ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఇబ్రహీంపట్నం: గంజాయి విక్రయ అనుమానిత ప్రదేశాల్లో మైలవరం ఎక్సైజ్ పోలీసులు సోమవారం తనిఖీలు చేశారు. 'గంజాయి మత్తు...యువత చిత్తు' శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి మైలవరం ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ స్పందించారు. కొండపల్లి రైల్వేస్టేషన్, బీ కాలనీ ప్రాంతాల్లో పర్యటించి అనుమానస్పదంగా తిరుగుతున్న యువకులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. వారి వద్ద గంజాయి ఆనవాళ్లు లేకపోవడంతో వదిలిపెట్టారు. రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లోని చెట్ల పొదల్లో, సమీపంలోని పాన్ దుకాణాలను పరిశీలించారు. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్‌లో పూల దుకాణాల సమీపంలో మహిళలను విచారించారు. పాత నేరస్థుల ఇళ్లకు వెళ్లి సోదాలు చేశారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. గంజాయి దాచిపెట్టే ప్రాంతాలను జల్లెడ పట్టారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ గంజాయి రవాణా కాకుండా ఎక్సైజ్ పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నారన్నారు. పాత నేరస్థులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచినట్లు తెలిపారు. గంజాయి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి తాగే వారిపై కూడా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్సైజ్ ఎస్సై భవాని, సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో పెయింటర్ మృతి

సత్యనారాయణపురం: ఇంటి నుంచి పనికి వెళ్లిన వ్యక్తి రెండు రోజులకు శవమై కనిపించాడు. మధురానగర్ యు.నరసరాజు రోడ్డులో నివసిస్తున్న వల్లంగి నాగేశ్వరరావు (48) పెయింటింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పనికి వెళ్లిన ఇతను ఒక్కోసారి మూడు నాలుగు రోజుల తర్వాత వస్తుంటాడు. ఈ నెల 17న ఇంటినుంచి పనికి వెళ్లాడు. మధురానగర్ రైల్వేస్టేషన్ రోడ్డులో ఆదివారం గుర్తు తెలియని మృత దేహం ఉందని అందిన సమాచారం మేరకు పోలీసులు వెళ్లి పరిశీలించారు. అతని వద్ద లభించిన ఆధారాలతో నాగేశ్వరరావుగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. భార్య మల్లిక ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తల్లీకొడుకుల హత్య కేసులో నిందితుడి అరెస్టు

గన్నవరం: తెంపల్లిలో ఈ నెల 16వ తేదీ రాత్రి శ్రీకృష్ణుడి గ్రామోత్సవంలో తల్లి కొడుకులను హత్య చేసిన నిందితుడు గొంగటి బసవేశ్వరరావును పోలీసులు సోమవారం అరెస్టు చేసి సోమవారం కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి 15 రోజులు రిమాండ్ విధించినట్లు ఇన్‌చార్జి సీఐ కె.శ్రీధర్‌కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన జొన్నలగడ్డ శ్రీనివాసరావు భార్య నాగలక్ష్మి, కుమారుడు ఆకాష్, అవినాష్‌లపై పెనకత్తితో దాడి చేయగా నాగలక్ష్మి, ఆకాష్‌లు అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన అవినాష్‌ను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. ఏడాదిన్నర క్రితం బసవేశ్వరరావు కుమారుడు మృతి చెందగా దానికి జొన్నలగడ్డ శ్రీనివాసరావు, సత్యన్నారాయణలు కారణమనే అనుమానంతో ఉన్నాడు. ఈ నేపథ్యంలో ఎలాగైనా వారికి పుత్ర శోకాన్ని కలిగించాలని భావించాడు. గ్రామోత్సవం అదునుగా తీసుకుని ఈ ఘటనకు పాల్పడినట్లు సీఐ తెలిపారు.

రైల్వే హాస్పటల్‌లో సిక్ లిస్ట్ రికార్డులు మాయం

విచారణకు ఆదేశించిన ఉన్నతాధికారి

రైల్వేస్టేషన్: విజయవాడ రైల్వే హాస్పటల్‌లో సిక్ లిస్ట్ రికార్డులు మాయమయ్యాయి. రైల్వే ఉద్యోగులు అనారోగ్య కారణాలతో రైల్వే హాస్పటల్‌లో వైద్యం చేయించుకుంటుంటారు. వారికి సంబంధించిన రికార్డుల పుస్తకాలు మాయమైనట్లు తెలుస్తోంది. చాలా మంది రైల్వే ఉద్యోగులు సెలవులు దొరకనప్పుడు రైల్వే హాస్పటల్‌కు వచ్చి సిక్ లీవ్ తీసుకుంటుంటారు. కొన్ని సందర్భాల్లో ఆబ్సెంట్ కూడా అవుతుంటారు. ఎంతమంది ఉద్యోగులు, ఎన్నాళ్లు సిక్ లీవ్‌లో ఉన్నారు? అనే వివరాలన్నీ సిక్ లిస్ట్ బుక్‌లో నమోదు చేస్తారు. ఆ వివరాలకు సంబంధించిన గత ఏడాది మార్చి, జూన్, సెప్టెంబరు నెలల రికార్డులు మాయమయ్యాయి. ఈ విషయంపై రైల్వే హాస్పటల్ ఉన్నతాధికారి విచారణకు ఆదేశించినట్టు సమాచారం. రైల్వే హాస్పటల్‌లో కొందరు ఉద్యోగులు మద్యం తాగి విధులకు హాజరవుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని హాస్పటల్ రోగులు ఆరోపిస్తున్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తుల ఆహ్వానం

మైలవరం: స్థానిక వీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఇంగ్లీషు సబ్జెక్టు బోధించుటకు గెస్టు ఫ్యాకల్టీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.శ్రీరామ్మూర్తి తెలిపారు. ఈ నెల 24వ తేదీ 3 గంటలలోగా దరఖాస్తులను కళాశాల కార్యాలయంలో అందజేయాలన్నారు. జీతభత్యాలు నెలకు రూ.10 వేలని తెలిపారు. రిటైర్డు అధ్యాపకులకు ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు.

సినిమాలు

(మైలవరం)
సంఘమిత్ర: జయ జానకీ నాయక
నారాయణ : నేనే రాజు నేనే మంత్రి

డంపింగ్ యార్డు ఏర్పాటు సవాలే..

- 6 కి.మీ దూరంలో స్థలం ఎంపిక
- రహదారి ఏర్పాటుకే రూ.20 లక్షల ఖర్చు
- రోజుకు ఆరు టన్నుల చెత్త తరలింపు సాధ్యమేనా..


మైలవరంలో బైపాస్ రోడ్డు వెంట వేసిన చెత్త

మైలవరం: మైలవరం పట్టణానికి డంపింగ్‌యార్డుకు ఎట్టకేలకు స్థలాన్ని గుర్తించారు. ఎంపిక చేసిన పూరగుట్ట ప్రాంతం పట్టణానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉండటం గమనార్హం. చెత్తా చెదారం నింపిన వాహనాలు(ట్రాక్టర్లు) పట్టణం నుంచి పూరగుట్ట ప్రాంతానికి రాకపోకలు సాగించేందుకు రహదారి సౌకర్యం చాలా ముఖ్యం. రహదారి ఏర్పాటుకు గ్రావెల్, మెటల్ వేయడానికి దాదాపు రూ.20 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. ఇంత సొమ్ము మైలవరం పంచాయతీ భరించే స్థితిలో లేదని అధికారులు అంటున్నారు. అంతేకాకుండా ఆరు కిమీ దూరం పెరిగిన నేపథ్యంలో మరో రెండు ట్రాక్టర్లను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మైలవరం పట్టణానికి డంపింగ్ యార్డు ఏర్పాటు అత్యవసరం. పట్టణంలో ప్రతిరోజు ఉత్పన్నమవుతున్న ఐదారు టన్నుల చెత్తను సేకరించి మైలవరం బైపాస్ రోడ్డు జాతీయ రహదారి 30 పక్కన, సమీప కొండవాగులో డంప్ చేస్తున్నారు. బైపాస్ రోడ్డు సమీపంలో రెండు విద్యాలయాలు, రెండు దేవాలయాలు, ప్రభుత్వాసుపత్రి, వందల కొద్ది నివాస గృహాలు ఉండటంతో, స్థానికులు దుర్గంధంతో నిత్యం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దశాబ్దాలుగా డంపింగ్ యార్డు సమస్యను పట్టించుకున్న నాథుడే కరవయ్యాడు. ఎట్టకేలకు డంపింగ్‌యార్డుకు స్థలాన్ని ఎంపిక చేసినప్పటికీ చెత్తను తరలించేందుకు తగిన మార్గాలు అన్వేషించాల్సి ఉంది. దీని కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో చెత్త సమస్యకు పరిష్కారం చూపాల్సి ఉంది. ప్రజారోగ్యం దృష్ట్యా పాలకులు ప్రత్యేక నిధులు మంజూరు చేసి చెత్తను ఎప్పటికప్పుడు సజావుగా సకాలంలో ఎంపికచేసిన డంపింగ్ యార్డుకు తరలించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

రూరల్‌లో రుణాలకు ఇంటర్వ్యూలు 23 నుంచి

విజయవాడ రూరల్: ప్రభుత్వ సంక్షేమ కార్పొరేషన్ల రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 23, 24 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు రూరల్ మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షురాలు డి.శకుంతల తెలిపారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలలో 409 మందికి స్వయం ఉపాధి కల్పించడం లక్ష్యమన్నారు. 2337 మంది నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ నెల 23న గూడవల్లి, నిడమానూరు, ఎనికేపాడు, ప్రసాదంపాడు, రామవరప్పాడు, 24న గొల్లపూడి, రాయనపాడు, పైడూరుపాడు, కె.తాడేపల్లి, జక్కంపూడి, అంబాపురం, నైనవరం, పాతపాడు, నున్న గ్రామాలకు చెందిన ధరఖాస్తుదారులు నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. ధ్రువీకరణ పత్రాలు ఒరిజినల్స్ తీసుకురావాలని ఆమె సూచించారు.

గ్రామాల్లో దోమల మందు పిచికారీ


జి.కొండూరులో దోమల మందు పిచికారీ చేయిస్తున్న సర్పంచ్ అంజన

జి.కొండూరు: మండల కేంద్రమైన జి.కొండూరులో దోమల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ పజ్జూరు అంజన తెలిపారు. జనావాసాల మధ్య, ఇళ్లల్లో సోమవారం దోమల మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీధులను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో ఆంజనేయ ప్రసాద్, వైద్య సిబ్బంది కె.సాంబశివరావు, కార్యదర్శి కుసుమ పాల్గొన్నారు.

గడ్డమణుగులో దోమల మందు పిచికారీ చేయించినట్లు సర్పంచ్ అజ్మీరా హేమానాయక్ తెలిపారు. ప్రధాన డ్రెయినేజీల వెంట, ఇళ్లల్లోను దోమల మందు పిచికారీ చేయించినట్లు చెప్పారు.

స్త్రీ నిధి రుణాలపై అవగాహన


సమావేశంలో మాట్లాడుతున్న విస్సన్నపేట ఏసీ త్రిపురసుందరరావు

రెడ్డిగూడెం: స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం మండల మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. బ్యాంక్ రుణాలు, స్త్రీ నిధి రుణాలు, సామాజిక పెట్టుబడి నిధి, పశుగ్రాస క్షేత్రాలు, ప్లాంటేషన్, హార్టీ కల్చర్ తదితర అంశాలపై విస్సన్నపేట ఏసీ త్రిపురసుందరరావు అవగాహన కల్పించారు. అనంతరం ఏపీఎం రామకృష్ణ మాట్లాడుతూ 23న ఇబ్రహీంపట్నం నిమ్రా కళాశాలలో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. జాబ్‌మేళాకు 35 కంపెనీల ప్రతినిధులు రానున్నారని, 10వ తరగతి నుంచి పీజీ వరకు చదివిన నిరుద్యోగ యువత జాబ్‌మేళాలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సరోజిని, కుమారి, బుక్ కీపర్లు, సీసీలు పాల్గొన్నారు.

మీ కోసంలో 18 దరఖాస్తులు

రెడ్డిగూడెం: స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో 18 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో బీవీ రామకృష్ణనాయక్ తెలిపారు. పెన్షన్‌ల కోసం 10, ఇళ్లస్థలాల కోసం 7, పక్కాగృహాల కోసం 1 దరఖాస్తు వచ్చినట్లు ఆయన తెలిపారు.

గ్రామాభివృద్ధే ధ్యేయం


మాట్లాడుతున్న టీడీపీ నేతలు

జి.కొండూరు: గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని, అందుకు దాతల సాయం కూడా తోడైందని చిననంది గామ గ్రామ టీడీపీ నేతలు పేర్కొన్నారు. సర్పంచ్ ఉప్పు నాగమల్లేశ్వరరావు నివాసంలో సోమవారం టీడీపీ నేతలు ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న 325 కుటుంబాలకు సుమారు ఒక్కొక్క కుటుంబానికి రూ.3 నుంచి 4 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. రైతులకు రూ.38 లక్షలు, డ్వాక్రా మహిళలకు రూ.13 లక్షలు రుణమాఫీ అయ్యిందన్నారు. బుడమేరులోని బెడ్ డ్యాం పునఃనిర్మాణంకు రూ.3.75 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఆర్‌వీఆర్ గ్రామాభివృద్ధికి రూ.26.60 లక్షలు డిపాజిట్ చేస్తే వాటికి మూడొంతుల కలుపుకుని గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నుంచి రూ.1.40 కోట్లు మంజూరయ్యాయన్నారు. సమావేశంలో సర్పంచ్ ఉప్పు నాగమల్లేశ్వరరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు ఈలప్రోలు వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కొండపల్లి శివరామకృష్ణ పాల్గొన్నారు.

'టీడీపీ, వైసీపీలకు ప్రజలే బుద్ధి చెప్తారు'

ఇబ్రహీంపట్నం: ప్రత్యేక హోదాను తుంగలో తొక్కిన టీడీపీ, వైసీపీలకు ఉప ఎన్నికలో నంద్యాల ప్రజలు బుద్ధి చెప్పనున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొర్రా కిరణ్ పేర్కొన్నారు. నంద్యాల కాంగ్రెస్ అభ్యర్థి ఫరూక్ ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గ నేతలు ప్రచారంలో పాల్గొని సోమవారం తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ అధికార పార్టీ ఆర్భాటపు ప్రచారాన్ని అక్కడ ప్రజలు నమ్మటం లేదని, ప్రతిపక్ష వైసీపీ చేతకాని హామీలు ఇస్తుందని ప్రజలు బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన రావాలంటే కాంగ్రెస్ పార్టీని ప్రత్యామ్నాయంగా భావిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా నాయకుడు కాంద్రకొండ అప్పారావు పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ అధ్యక్షుడిగా శామ్యూల్


శామ్యూల్ దంపతులను సత్కరిస్తున్న టీడీపీ నాయకుడు చిట్టిబాబు తదితరులు

ఇబ్రహీంపట్నం: పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ మండల అధ్యక్షుడిగా నిమ్మకురి శామ్యూల్ ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన పాస్టర్ ఫెలోషిప్ ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. ఉపాధ్యక్షుడిగా సీహెచ్ రాబర్టు(గుంటుపల్లి), ప్రధాన కార్యదర్శి గంథం ప్రేమ్‌కుమార్(కేతనకొండ), కార్యదర్శిగా మొగులూరి ఏలేషా(కొండపల్లి), కోశాధికారి కె.ఇమ్మానీయేలు(కొండపల్లి), సలహాదారులుగా చింతపల్లి మోజెస్(గుంటుపల్లి), ఏ విలియంప్రకాశ్(ఇబ్రహీంపట్నం) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు చెన్నుబోయిన చిట్టిబాబు నూతన కమిటీని అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో దాస్, ఎ.కోటేశ్వరరావు, అర్జునరావు, పి.పండు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన కార్యదర్శికి సన్మానం


కార్యదర్శి బసవలింగేశ్వరరావును సన్మానిస్తున్న పంచాయతీ కార్యవర్గం

జి.కొండూరు: మండలంలోని కుంటముక్కల పంచాయతీ కార్యాలయంలో పదోన్నతి పొందిన కార్యదర్శిని సోమవారం పంచాయతీ కార్యవర్గం ఘనంగా సన్మానించింది. కార్యదర్శి వై.బసవలింగేశ్వరరావు గ్రేడ్-3 నుంచి గ్రేడ్-2కు పదోన్నతి పొంది వెల్లటూరు పంచాయతీకి బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆయనను కుంటముక్కల పంచాయతీ పాలకవర్గం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో సర్పంచ్ యర్రగుంట భారతి, ఉప సర్పంచ్ గుణగంటి నాగేంద్రమ్మ, మన్నం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ముస్తాబవుతున్న చవితి పందిళ్లు



జి.కొండూరు: గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వహకులు చవితి పందిళ్లను ఏర్పాటు చేసే పనిలో పడ్డారు. మండల కేంద్రమైన జి.కొండూరులో గణపతి సేవా సమితి సభ్యులు పీర్ల పంజా సెంటర్‌లో పందిరి వేశారు. ఆత్కూరు రోడ్డు వద్ద గణపతి దేవాలయం వద్ద పందిరి వేస్తున్నారు. ఈ నెల 25న వినాయక చవితి సందర్భంగా అందమైన పందిళ్లలో గణనాథుడికి పూజలు చేసేందుకు వాడవాడల్లో పందిళ్లను సిద్ధం చేస్తున్నారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు 23న

జి.కొండూరు: ఈ నెల 22న జరగాల్సిన బీసీ, మైనార్టీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు బ్యాంకర్ల సమ్మె కారణంగా ఈ నెల 23న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బీఎం లక్ష్మీకుమారి సోమవారం తెలిపారు. ఈ నెల 23న జరిగే కాపు కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలతో పాటు బీసీ, మైనార్టీ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

బీసీ, మైనార్టీ రుణాలకు అర్జీలు పెట్టుకున్న యువత ఈ మార్పును గమనించి ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు.

ప్రైవేటు నర్సరీలే.. నయం

- పది లక్షల మొక్కల పెంపకం
- నర్సరీల్లోనే కొనుగోలు చేస్తున్న రైతన్నలు
- ప్రభుత్వమే నడిపితే మరింత మేలు



నర్సరీలో పెరుగుతున్న మిరప, వంగ, టమోట నార్లు

జి.కొండూరు: మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ప్రైవేటు నర్సరీలు రైతులు నమ్మకాన్ని చూరగొంటున్నాయి. మండలంలో ఉన్న రెండు నర్సరీల్లో సుమారు 10 లక్షల మొక్కలను పెంచుతున్నారు. రైతులే విత్తనాలు కొనుగోలు చేసి నర్సరీ వారికి ఇచ్చి నారు పెంచుకుంటున్నారు. ఇందు కోసం రైతులు నర్సరీ వారికి మొక్కకు 60 పైసలు చెల్లిస్తున్నారు. నర్సరీల్లో పెరిగిన నారు నాణ్యంగా ఉంటుందని రైతులు భావిస్తున్నారు. గతంలో చేళ్లల్లోనే రైతులు నార్లు పెంచుకునే వారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నారు పెంపకంలో జాగ్రత్తలు అవసరమయ్యాయి. షేడ్ నెట్స్ కింద నారు పెంపకం అనివార్యమైంది. లాభదాయకంగా ఉండటంతో మండలంలోని రైతులు నర్సరీల్లోనే నారు పెంచుతున్నారు.

ప్రారంభమైన తోటలు

మండలంలో గత వారం నుంచి పలు గ్రామాల్లో మిరప, వంగ తోటలను రైతులు ప్రారంభించారు. నర్సరీల్లో పెంచిన నారును తీసుకెళ్లి మొక్కలు నాటున్నారు. మరి కొద్ది రోజులు ఆగితే తోటల సాగు ముమ్మరంగా సాగుతుందని రైతులు చెపుతున్నారు.



ట్రేల్లో పెరిగిన వంగ మొక్కల్ని చూపిస్తున్న రైతులు

తేమే ప్రధానం

మొక్కలు జీవించి ఉండేందుకు తేమే ప్రధానమని రైతులు చెబుతున్నారు. చేళ్లలో పెంచే నారు చుట్టూ వేరు పూర్తిగా అల్లుకోదని, అందువల్ల నాటిన మొక్కల్లో కేవలం 60 శాతం మాత్రమే జీవించి ఉంటాయని, అదే నర్సరీల్లో పెంచి మొక్కలు 95 శాతం జీవించి ఉంటాయని తెలియజేస్తున్నారు. నర్సరీల్లో పెరిగిన మొక్కల చుట్టూ వేళ్ల అల్లుకోవడమే కాక తేమ శాతం అధికంగా ఉంటుందని, అందువల్ల మొక్కలు మూడు, నాలుగు రోజుల వరకు జీవించి ఉంటాయని రైతులు తెలియజేశారు.

ప్రభుత్వమే నడిపితే రైతులకు మేలు

ప్రైవేటు నర్సరీలనే రైతులు ఇంతాలా ఆదరిస్తుంటే, అదే ప్రభుత్వమే నర్సరీలను పెట్టి రైతులకు మరింత రాయితీలు కల్పిస్తే టమోటా, మిర్చి, వంగ, మునగ తోటల్ని రైతులు విరివిగా సాగు చేసే అవకాశం ఉంటుంది. లేదా తోటలు సాగు చేసే రైతులకు సబ్సిడీపై షేడ్ నెట్స్‌తో పాటు సబ్సిడీపైనే నాణ్యమైన విత్తనాలను అందిస్తే రైతులకు మేలు జరుగుతుంది. ఎక్కడి రైతులు అక్కడే షేడ్ నెట్స్ కింద నార్లు పెంచుకుంటే రవాణా ఖర్చులు కలిసొచ్చే అవకాశం ఉంది.

కోర్టు భవన నిర్మాణానికి సహకరిస్తా

- జిల్లా జడ్జి లక్ష్మణరావు



మైలవరం బార్ అసోసియేషన్ వార్షికోత్సవంలో మాట్లాడుతున్న జడ్జి లక్ష్మణరావు

మైలవరం: మైలవరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు శాశ్వత భవన నిర్మాణానికి సహకరిస్తానని జిల్లా సెషన్స్ జడ్జి వై.లక్ష్మణరావు పేర్కొన్నారు. మైలవరం బార్ అసోసియేషన్ ఏడో వార్షికోత్సవంలో జడ్జి లక్ష్మణరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బుద్దారపు వెంకట్రావు మాట్లాడుతూ సివిల్ జడ్జి కోర్టుకు శాశ్వత భవనం, సెకండ్ క్లాస్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ పోస్టును భర్తీ చేయాలంటూ జిల్లా జడ్జి లక్ష్మణరావు దృష్టికి తెచ్చారు. జిల్లా జడ్జి లక్ష్మణరావు మాట్లాడుతూ స్థల సేకరణ స్థానిక బార్ సభ్యులు చేపట్టాలని, అనంతరం కలెక్టర్‌తో సంప్రదించి అన్ని హంగులతో విశాలమైన కోర్టు భవనాన్ని ఏర్పాటుకు సహకరిస్తానన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు ఎంతో హుందాగా ఉంటూ పలు సంక్షేమ, సేవా కార్యక్రమాలు కొనసాగించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో న్యాయూర్తులు, న్యాయవాదులు వెంకటేశ్వరప్రసాద్, రాజీవ్, చంద్రమౌళేశ్వరదేవి, ఎస్.వరలక్ష్మి, అజయ్‌కుమార్, కృష్ణమూర్తి, వెంకట్రావు, పి.సాంబశివరావు పాల్గొన్నారు.

నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి



సీసీ రోడ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ ప్రసూన, సర్పంచ్ అమ్మాజీ

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): కొండపల్లిలో వంద శాతం సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు కృషి చేయనున్నట్లు ఎంపీపీ చీదిరాల ప్రసూన తెలిపారు. మండల పరిషత్ నిధులు రూ.3 లక్షలతో కొండపల్లి 11వ వార్డు కోటయ్యనగర్‌లో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణాలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అత్యధిక జనభా గల కొండపల్లిలో మండల పరిషత్ నిధులు ద్వారా పలు అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వెనిగళ్ల అమ్మాజీ, టీడీపీ గ్రామ అధ్యక్షుడు చట్టుకుదురు శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు గౌరా శ్రీనివాసరావు, వార్డు సభ్యుడు మిక్కిలి విజయ్‌కుమార్, చుక్కపల్లి రాజేశ్వరరావు, వంగవీటి రాజేశ్వరరావు, మల్లెంపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వారం రోజులుగా తాగునీరు వృథా



కె.తాడేపల్లిలో మీ సేవా కేంద్రం వద్ద పైపు లైను లీకేజీతో బురదమయంగా మారిన రహదారి

కె.తాడేపల్లి(విజయవాడ రూరల్): పైపులైనుకు లీకేజీ ఏర్పడి తాగు నీరంతా రోడ్డు పాలవుతున్నా ఎవరికీ పట్టని పరిస్థితి రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లిలో నెలకొంది. వారం క్రితం గ్రామంలో రోడ్డు వెడల్పు పనులను ఆర్‌అండ్ బీ అధికారులు చేపట్టారు. ఎక్స్‌కవేటర్‌తో రోడ్డు వెడల్పు పనులు చేస్తున్న సమయంలో పైపు పగిలింది. దీంతో వారం రోజుల నుంచి నీరంతా విజయవాడ-విస్సన్నపేట రహదారిపై ప్రవహిస్తుండటంతో రోడ్డు బురదమయంగా తయారైంది. దీంతో స్థానికులకు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మీ సేవా కేంద్రం ఎదుటే రోడ్డు తటాకంలా తయారైంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపులైన్ కు మరమ్మతులు నిర్వహించి, రోడ్డుపై నిలిచిన నీటిని తొలగించాలని పలువురు కోరుతున్నారు.

హిందూ పరిరక్షణ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు

ప్రసాద్ మృతి తీరని లోటు

ఇబ్రహీంపట్నం: ఏపీ హిందూ పరిరక్షణ ట్రస్టు రాష్ట్ర అధ్యక్షుడు పీవీఆర్‌కే ప్రసాద్ మృతి తీరని లోటని సమరసత సేవా ఫౌండేషన్ మండల ధర్మ ప్రచారక్ రచ్చా శ్రీరామమూర్తి పేర్కొన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి, టీటీడీ మాజీ ఈవో, పి.వి.నరసింహారావు ప్రభుత్వ సలహాదారుడిగా సేవలు అందించిన ప్రసాద్ సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా మండలంలో ఆయనకు సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించి నివాళులర్పించారు. దళిత, గిరిజన తండాలలో హిందూ దేవాలయాల కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మండల అర్చక సంఘం పెద్దలు, కన్వీనర్ చెల్లు వెంకట రాజారావు పాల్గొన్నారు.

పిల్లలందరికీ ఎమ్మార్ వ్యాక్సిన్

గొల్లపూడి: గ్రామంలోని తొమ్మిది నెలల నుంచి 15 లోపు పిల్లలందరకి ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించినట్లు అంగన్‌వాడీ టీచర్ సీత, ఏఎన్ఎం ప్రసన్నలు తెలిపారు. రాయనపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలోని 30 మంది చిన్నారులకు సోమవారం వ్యాక్సిన్‌లు వేయించినట్లు తెలిపారు. ఇంకా ఎక్కడైన పిల్లలు ఉంటే వ్యాక్సిన్ వేస్తామని తెలిపారు.



మొక్కలు నాటుతున్న టీడీపీ నేతలు

మానవ మనుగడకు మొక్కలు పెంచాలి

మైలవరం: మానవుల మనుగడ కోసం మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీపీ బాణోతు లక్ష్మి పేర్కొన్నారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని వివిద గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటారు. మైలవరం, పొందుగల, చంద్రగూడెం పంచాయతీ గ్రామాల్లో దాదాపు 400 మొక్కలు నాటారు. వీటిలో 80 శాతం పండ్ల మొక్కలు, 20 శాతం నీడనిచ్చే మొక్కలు నాటినట్లు ఆమె తెలిపారు. పట్టణ పరిధిలోని శుద్దిపేట, బాలయోగినగర్ ప్రాంతాల్లో స్థానికులు, నాయకులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోతురాజు, శోభన్‌బాబు, రాజా, గోపి, బాలకృష్ణ, మల్లెల రాధాకృష్ణ, రుక్మిణీ పాల్గొన్నారు.

కృష్ణమ్మ ఒడిలో.. జల క్రీడ

- నమూనా కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి కొల్లు
- అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేసేందుకు సన్నద్ధం
- త్వరలో పూర్తి స్థాయి అకాడమీ అందుబాటులోకి



జల క్రీడలను తిలకిస్తున్న విద్యార్థినులు



జల క్రీడల నమూనా ప్రారంభిస్తున్న మంత్రి రవీంద్ర


(ఆంధ్రజ్యోతి, విజయవాడ/లబ్బీపేట స్పోర్ట్స్): వాటర్ స్పోర్ట్స్‌కు విజయవాడలో రంగం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వ కృషితో జిల్లా క్రీడా రంగం అభివృద్ధి దిశగా అడుగులేస్తుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుల్ని తయారుచేయడమే లక్ష్యంగా కృషి చేస్తోంది. కనీవిని ఎరుగని రీతిలో తీర్చిదిద్దుతున్న జలక్రీడా అకాడమీ నమూనా కార్యక్రమాన్ని క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సోమవారం ప్రారంభించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారుచేసేందుకు సకల సౌకర్యాలను ఏర్పాటుచేసినట్లుగా మంత్రి వివరించారు. జలక్రీడల్లో భాగంగా కెనాయింగ్, కయాకింగ్, కానో, కయాక్, రోయింగ్ వంటి క్రీడలను జిల్లాకు పరిచయం చేస్తున్నట్లుగా ప్రకటించారు. త్వరలో అమరావతి నుంచి అంతర్జాతీయ వాటర్ స్పోర్ట్స్ క్రీడాకారులు ఉద్భవించబోతున్నట్లు ఆయన ప్రకటించారు.

ఏపీలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడలను అభివృద్ధి చేయడంతోపాటు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారుచేయడానికి పది అకాడమీలు ప్రారంభిస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జలక్రీడా నమూనా కార్యక్రమాన్ని మంత్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆవిష్కరించిన క్రీడా పాలసీలో భాగంగా నాలుగు జలక్రీడా అకాడమీలు ఏర్పాటుచేయడంలో భాగంగా పున్నమి ఘాట్లో ఈ అకాడమీని ప్రారంభించినట్లు చెప్పారు.విజయనగరం జిల్లాలోని తాడిపూడి, పశ్చిమ గోదావరి జిల్లాలోని ఎర్రకాలువ, నాగాయలంకలోనూ అకాడమీలను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. నిష్ణాతులైన కోచ్‌ల ఆధ్వర్యంలో 12-18 సంవత్సరాల వయసు గల క్రీడాకారులకు శిక్షణ ఇస్తామని వివరించారు. మూడు స్పోర్ట్ సిటీలను రాష్ట్రవ్యాప్తంగా విశాఖ, అమరావతి, తిరుపతిలో ప్రారంభించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయి ప్రణాళికలను రూపొందించిందని తెలిపారు.

ఈ జలక్రీడా అకాడమీలను రూ.3కోట్లతో అన్ని వసతులు కల్పించడంతోపాటు దూరప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు హాస్టల్ వసతి కూడా కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ క్రీడా వికాస కేంద్రాలు ఏర్పాటుచేసేందుకు ముఖ్యమంత్రి ఆదేశాలను జారీచేశారని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో క్రీడా మైదానాలు, క్రీడాకారులకు పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించేందుకు బెస్ట్ పాలసీని రూపొందించిందని అన్నారు. నగరంలోని విద్యాధరపురంలో ఉన్న ఎనిమిది ఎకరాల స్థలాన్ని అభివృద్ధి చేసి క్రీడా మైదానం ఏర్పాటుచేసే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

పాల్వంచ ప్రక్రియపై స్పందన

పాల్వంచలో ఇటీవల జరిగిన కోచ్‌ల నియామకాలపై మంత్రి స్పందించారు. అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు అందిపుచ్చుకున్న సంస్థ పాల్వంచలో నియామక ఇంటర్వ్యూలు నిర్వహించిందని, అంతకు మించి మరే తప్పు జరగలేదని ఆయన స్పష్టం చేశారు. ఎంపికయిన వారి నుంచి రూ.50వేలు డిమాండ్ చేస్తున్నట్లు మంత్రి దృష్టికి పలువురు తీసుకెళ్లగా ఆయన స్పందిస్తూ ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని, ఒకవేళ డిమాండ్ చేస్తే పూర్తి వివరాలను తన దృష్టికి తీసుకు వస్తే తగు చర్యలు తీసు కుంటామని తెలిపారు.



పోటీపడుతున్న క్రీడాకారులు

హోరెత్తనున్న జానపదం

- నేడు ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా భారీగా ప్రదర్శనలు
- ముస్తాబైన సంగీత కళాశాల
- అన్ని జిల్లాల నుంచి కళాకారుల రాక

విజయవాడ కల్చరల్ : రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ జానపద దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించనుంది. సత్యనారాయణపుర ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాల ఆవరణంలో సుమారు 500 మంది జానపద కళాకారులు తమ జానపదుల ప్రదర్శనలతో హోరెత్తించనున్నారు. విశాఖపట్నంకు చెందిన కళాకారులతో నెమలి నృత్యాలు, శ్రీకాకుళంకు చెందిన కళాకారులతో తప్పెటగుళ్ళ, ముదినేపల్లి ప్రాంతానికి చెందిన కళాకారులతో డప్పు నృత్యాలు, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన కళాకారులతో గరగలు, నగరానికి చెందిన కళాకారులతో పులివేషాలు, కడప జిల్లాకు చెందిన కళాకారులతో 'చెక్కభజన', తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కళాకారులతో బుట్టబొమ్మలు, కథాకళి నృత్యాలు, కర్నూలు ప్రాంతానికి చెందిన కళాకారులతో పిచ్చిగుంట్ల వారి జానపదాలతో బయలాట ప్రదర్శనలు చేయనున్నారు. వీరితో పాటు వేదికపై రాష్ట్ర సాంస్కృతిక యువజన రాయబారి జువ్వాది అంబికా నరసమ్మ ప్రత్యేక జానపద బృంద నృత్యాలు, ప్రముఖ జానపద పరిశోధకులు పిళ్లా ఉమామహేశ్వరరావు పాత్రుని బృందం వీరనాట్యం, కరగలు, నాట్యాచార్యులు యల్లా జోష్యుల అనురాధ, సప్పా శివకుమార్, ఘంటసాల పవన్‌కుమార్, లంబాడీ నృత్యాంశాలు, పద్మశ్రీ హేమంత్, గుట్టు రాజగోపాల్, మావులూరి త్రినాథచారి బృందాలతో నృత్యాలు ప్రదర్శించనున్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ ప్రదర్శనలకు ముందు కళాకారులతో బీఆర్‌టీఎస్ రోడ్డులో ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సృజనాత్మక, సాంస్కృతిక సమితి సీఈవో డాక్టర్ డి.విజయభాస్కర్ పేర్కొన్నారు.

ఉప రాష్ట్రపతి సన్మానానికి ఏర్పాట్లు

- సచివాలయం వద్ద వేదిక
- ఐదు వేల మందితో బహిరంగ సభ
- స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ శశిధర్
- మూడు హెలీప్యాడ్‌లు సిద్ధం చేయాలని ఆదేశం

తుళ్లూరు: రాజధాని అమరావతిలోని సచివాలయం వద్దనే ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడుకు సన్మాన కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కోన శశిధర్ ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. వెలగపూడి సచివాలయం దక్షణ భాగంలోని ఎమ్మెల్యేల వాహన పార్కింగ్ ప్రదేశంలో సన్మాన కార్యక్రమం జరపాలని అధికారులు తుది నిర్ణయం తీసుకున్నారు. సభ జరిగే ప్రదేశం రోడ్డు అవతలి వైపు మూడు హెలీ ప్యాడ్‌లు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అత్యున్నత పదవికి తెలుగు తేజం వెంకయ్య నాయుడు ఎన్నిక కావటంతో ప్రభుత్వం పౌర సన్మానం చేయాలని నిర్ణయించింది. ఈ నెల 26న ఉదయం పది గంలకు సన్మాన కార్యక్రమం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఐదువేల మందితో ఈ సన్మాన సభ జరపాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది. కలెక్టర్‌తోపటు సీఆర్‌డీయే కమిషనర్ శ్రీధర్, లాండ్సు డైరెక్టర్ చెన్నకేశవరావు, ఏడీ సర్వే శ్రీనివాసకుమార్, ఇతర విభాగాల అధికారులు ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శశిధర్


ఎయిమ్స్ ముఖద్వార నిర్మాణం

'ఎయిమ్స్' రహదారికి గ్రీన్ సిగ్నల్


ప్రహారీ నిర్మాణ పనులు

- 1.60 కి.మీ పొడవున నాలుగు వరసల రహదారి
- పరిపాలన అనుమతి
- రూ.10 కోట్లు కోర్‌నెట్ ప్లాన్ కింద విడుదల
- ఎన్‌హెచ్-16తో అనుసంధానం
- సిద్ధమవుతున్న పశ్చిమ ప్రవేశ ద్వారం
- చివరి దశలో ప్రహారీ నిర్మాణం

ఆంధ్రజ్యోతి, గుంటూరు/మంగళగిరి: మంగళగిరిలో నిర్మాణం జరుగుతున్న ఎయిమ్స్‌కు అప్రోచ్ రోడ్డుని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. అటవీ భూముల్లో భూసేకరణకు ఉన్న అడ్డంకులను తొలగించడంతో నాలుగు వరసల రహదారి నిర్మాణానికి రోడ్లు, భవనాల శాఖ ముందుకొచ్చింది. 1,600 మీటర్ల పొడవున నిర్మాణం జరగనున్న ఈ రోడ్డుకు రాష్ట్ర ప్రభుత్వం కోర్‌నెట్ ప్లాన్ కింద నిధులను మంజూరు చేసింది. అత్యవసర పనిగా ప్రభుత్వం గుర్తిస్తూ ఆర్అండ్‌బీ శాఖ పిలిచిన షార్టుటెండర్ల నిర్ణయాన్ని ఆమోదిస్తూ సోమవారం ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సుమితా ద్వారా ఉత్తర్వులు వెలువరించారు.

ఎయిమ్స్‌కు పాత జీఎన్‌టీ రోడ్డు నుంచి ఒకవైపు కనెక్టివిటీ ఉన్నది. అయితే ఎన్‌హెచ్-16 నుంచి రోడ్డు కనెక్టివిటీ కావాలని ఎయిమ్స్ యాజమాన్యం కోరడంతో రాష్ట్ర ప్రభుత్వం అందుకు సమ్మతించింది. సెంట్రల్ డివైడర్, లైటింగ్ సౌకర్యంతో నాలుగు వరసల రహదారిని జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించాలి. అలానే రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్ తప్పనిసరి. అలానే డ్రైనేజీ నిర్మాణం చేయాలి. సుమారు 1.60 కిలోమీటర్ల పొడవునా ఈ రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేసి ఇవ్వాల్సిన బాధ్యతను ఆర్అండ్‌బీ జిల్లా శాఖకు ప్రభుత్వం అప్పగించింది. సుమారు రూ.10 కోట్లు రోడ్డు నిర్మాణానికి అవసరమౌతాయని అంచనా వేసి పరిపాలన అనుమతిని ఇచ్చింది. ఈ రోడ్డుని ఎమర్జన్సీ వర్కు కింద రోడ్లు, భవనాల శాఖ చేపడుతుంది. ఈ నేపథ్యంలో షార్టు టెండర్లు పిలిచి ఏజెన్సీని ఎంపిక చేసేందుకు ముందస్తు అనుమతిని కూడా మంజూరు చేసింది. దీని దృష్ట్యా సాధ్యమైనంత త్వరగా కాంట్రాక్టర్‌ని ఎంపిక చేసి రోడ్డు నిర్మాణం చేపడతామని ఆర్అండ్ బీడిపార్టుమెంట్ పర్యవేక్షక ఇంజనీర్ కేవీ రాఘవేంద్రరావు తెలిపారు.

తుది దశకు ప్రహారీ

ఇప్పటికే ఎయిమ్స్ నిర్మాణ ప్రాంతం చుట్టూ నాలుగైదు కిలోమీటర్ల నిడివిలో రూ.8.86 కి.మీ. వ్యయంతో ప్రహారీ నిర్మాణం చేపట్టారు. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రస్తుతం పశ్చిమ నైరుతీ దిశలో మిగిలివున్న నిర్మాణ పనులను జరుగుతున్నాయి. మంగళగిరి ఓవర్ బ్రిడ్జి నుంచి ఎయిమ్స్‌లోకి దారితీసే ప్రస్తుత రోడ్డు మార్గంలో తొలి మలుపు సమీపంలో అంటే పాత హైవే నుంచి 500మీటర్ల దూరంలో ఎయిమ్స్ ముఖద్వారాన్ని రెండు వరుసలుగా నిర్మిస్తున్నారు. ఎయిమ్స్ ప్రహరీ పనుల్లో భాగంగా దీనిని కూడ నిర్మిస్తున్నారు. ఈ పనులు నెల రోజుల్లో పూర్తి కాగలవని అంచనా వేస్తున్నారు. మరి కొద్ది రోజుల వ్యవధిలోనే ప్రధాన భవంతుల నిర్మాణాలను చేపట్టనున్నట్టు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ చెబుతున్నారు.

ముందున్న పనులు ఇలా..

మాస్టర్‌ప్లాన్ ప్రకారం ఎయిమ్స్ పనులు జరిపించాలంటే.. అందులో వున్న పాత టీబి శానిటోరియం తాలూకు భవంతులను పూర్తిగా తొలగించాలి. వీటితో పాటు ఎన్డీఆర్ఎఫ్ నిర్మించుకున్న రెండు భవంతులను సైతం తొలగించాల్సి రావొచ్చు. పెద్దఎత్తున జంగిల్ క్లియరెన్స్ చేపట్టాల్సి వుంటుంది. ప్రాంగణంలోకి నిర్మాణ ముడి పదార్థాలను తరలించడానికి, భారీ మెషినరీని తీసుకురావడానికి తూర్పువైపున్న హైవే నుంచి కిలోమీటరు పొడవున వందడుగుల రహదారి నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన నిర్మించాల్సివుంది. ప్రత్యేక తాగునీటి పథకాన్ని, ప్రత్యేక విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేసుకోవల్సివుంది. ప్రధానంగా పర్యావరణ అనుమతులను సాధించడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టాల్సివుంది. నిర్మాణ పనులు మొదలయ్యేలోగా ఈ పనుల్లో కొంత పురోగతిని సాధించగలిగితేనే 2019 నాటికి ఎయిమ్స్ ప్రారంభోత్సవానికి సన్నద్ధం అవుతుంది.

అగ్రి కోర్సులతో ఉద్యోగ అవకాశాలు

వీసీ డాక్టర్ వీ దామోదరనాయుడు

తాడికొండ: వ్యవసాయ అనుబంధ కోర్సులను కష్టపడి చదివితే ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ వీ దామోదరనాయుడు అన్నారు. లాం ఆడిటోరియంలో ఐదురోజులుగా నిర్వహిస్తున్న బైపీసీ స్ట్రీమ్ డిగ్రీ కోర్సుల కౌన్సెలింగ్‌ను సోమవారం ఆయన పరిశీ ంచారు. ఈసందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. వ్యవసాయ విద్యను అభ్యసించే విద్యార్థులు రైతు సేవలకు అంకితం కావాలని అన్నారు. కూలీ చేసుకుని, బిడ్డలను చదివిస్తున్న తల్లిదండ్రుల కష్టాన్ని వృధా కానివ్వ కుండా విద్యార్థులు ఇష్టపడి, కష్టపడి చదివి, ఉన్నత స్థానా లకు ఎదగాలని సూచించారు. సమావేశంలో రిజిస్ట్రార్ డాక్టర్ టీవీ సత్యనారాయణ, డీన్ డాక్టర్ టీ రమేష్‌బాబు, లాంఫాం ఏడీఆర్ డాక్టర్ పీ రత్నప్రసాద్ పాల్గొన్నారు.

ఎవరెస్ట్ అధిరోహకులకు ప్రోత్సాహకం

తాడేపల్లి టౌన్: ఇటీవల ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ విద్యార్థులకు హైదరాబాద్ స్వర్ణభారతి ట్రస్ట్ వారు రూ.3 లక్షల ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. ఈ మొత్తాన్ని ఒక్కో విద్యార్థికి రూ.17 వేల చొప్పున నగదు చెక్కులను ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి దేవర వాసు తమ సంస్థ కార్యాలయంలో సోమవారం విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న సంస్థ కార్యదర్శి వాసు

నాలుగు నెలలు ట్రాఫిక్ మళ్లింపు

ఫ్లైఓవర్ కోసం త్వరలో ప్రణాళిక

(అమరావతి,ఆంధ్రజ్యోతి): కనకదుర్గ ఫ్లైఓవర్ నిర్మాణ పనుల వేగం పెంచాలని కాంట్రాక్టు సంస్థను ప్రభుత్వం ఆదేశించింది. 2018 మార్చి చివరి నాటికల్లా పూర్తిచేయాలని నిర్దేశించింది. ఈ నిర్మాణంలో కీలకమైన వింగ్స్, స్పాన్స్ లాంటివి అమర్చేటప్పుడు ఎలాంటి ప్రమాదాలకూ తావివ్వకుండా నాలుగు నెలలపాటు ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికను రూపొందించాలని అధికారులకు సూచించింది. రోడ్లు, భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి సుమితా ద్వారా సోమవారం ఈ ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించారు. మరోవైపు జాతీయ రహదారులకు ఇరువైపులా పచ్చదనం పెంచి సుందరీకరించే ప్రాజెక్టుపైనా చర్చ జరిగింది. వనం-మనంలో భాగంగా రహదారుల వెంట పచ్చదనం పెంచేందుకు అటవీశాఖ సహకారం కూడా తీసుకోవాలని నిర్ణయించారు.

లూనా సెంటర్‌లో పట్టపగలు చోరీ

40 కాసుల బంగారు నగలు మాయం

అజిత్‌సింగ్‌నగర్: నిత్యం రద్దీగా ఉండే ప్రధాన సెంటర్‌లో సోమవారం పట్టపగలు చోరీ జరిగింది. ఇంటికి వేసిన తాళాలు వేసినట్లే ఉన్నాయి. బీరువాలో ఉన్న సుమారు 40 కాసుల బంగారు నగలు అపహరణకుగురయ్యాయి. లూనాసెంటర్‌లో నివసించే ఉషారాణి రోజు మాదిరిగానే కుమార్తె ఉదయం ఆరు గంటలకు కళాశాలకు వెళ్లిపోగా ఆమె 10 గంటలకు విధులకు వెళ్లారు. సాయంత్రం ఆరుగంటలకు ఇంటికి వచ్చి తాళం తీసి ఇంట్లోకి వెళ్లగా బీరువా తలుపులు తెరిచి ఉండడంతో పాటు అందులోని వస్తువులన్ని చిందరవందరగా మంచంపై ఉన్నాయి. నేరం జరిగినట్లు గుర్తించి అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు సమాచారం అందించారు. బీరువాలో సుమారు 40 కాసుల బంగారం నగలు చోరీ అయినట్లు పోలీసులకు పిర్యాదు చేశారు. ఇన్‌చార్జ్ ఏసీపీ నాయుడు, ఇన్‌చార్జ్ సీఐ ఎం.సత్యనారాయణ, అజిత్‌సింగ్‌నగర్ ఎసైలు నరేష్‌కుమార్, రామకృష్ణ, సీసీఎస్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. లూనా సెంటర్ ప్రధాన రోడ్డులోని మూడంతస్తుల భవనంలో చోరీ జరిగింది. క్లూస్‌టీం ఫింగర్, ఫుట్ ప్రింట్‌లను సేకరించింది.

అక్కడ వాస్తు దోషం

(మొదటి పేజీ తరువాయి)

వాస్తు దోషం ఉన్నదని దేవాదాయ శాఖ ఆస్థాన జ్యోతిష్యుడు పూజ్యం విశ్వనాథంకు ఇటీవల కమిటీ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులను విశ్వనాథం సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు రాజధానిలో నిర్మాణాల వాస్తును పర్యవేక్షిస్తున్న వాస్తు సిద్ధాంతి రాఘవయ్య సోమవారం రంగంలోకి దిగారు. ఆలయ కమిటి సభ్యులతో కలిసి ఆయన దుర్గగుడి ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘాట్ రోడ్డులో వాటర్ ఫాల్ నిర్మాణం వాస్తురీత్యా మంచిది కాదన్నారు. మెట్ల మార్గం దిగువన తప్పనిసరిగా వినాయకగుడి, ఆంజనేయస్వామి గుడి నిర్మించాలని కమిటీ సభ్యులకు, ఆలయ ఈఈలకు సూచించారు. దుర్గమ్మను దర్శించుకున్న భక్తులు శివాలయానికి నేరుగా వెళ్లాలని, చీరల విక్రయ కౌంటర్ వద్ద ఉన్న గేటు పక్కన నుంచి వెళ్లటం మంచిది కాదన్నారు. తక్షణమే మూసివేసిన గేటును తెరవాలని సూచించారు. నిర్మాణం చేపట్టనున్న వంటశాల, యాగశాల, ప్రస్తుత యాగశాల, మల్లిఖార్జునపేట వైపు నుంచి కొండపైకి వెళ్లే మెట్లను పరిశీలించిన ఆయన వీటి గురించి రెండు, మూడు రోజులలో వివరాలు వెల్లడిస్తానన్నారు. దుర్గగుడి కమిటీ సభ్యులు వెలగపూడి శంకరబాబు, కె.పద్మశేఖర్, బి.ధర్మారావు, ఈడి సాంబశివరావు, సిహెచ్.సాంబసుశీల, కె.సూర్యలత, ఆలయ ఈఈ భాస్కర్ తదితరులు సిద్ధాంతి వెంట ఉన్నారు.

ప్రభుత్వాస్పత్రిని సందర్శించిన జడ్పీ చైర్‌పర్సన్


రోగుల నుంచి సమాచారం తెలుసుకుంటున్న జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ

ప్రభుత్వాసుపత్రి: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదప్రజలకు వైద్యసౌకర్యాలు కల్పించేందుకు వేలాది కోట్లు రూపాయలు వెచ్చిస్తున్నారని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గద్దె అనురాధ తెలిపారు. సోమవారం గద్దె అనురాధ ప్రభుత్వాసుపత్రి రోగులకు అందుతున్న వైద్యసేవల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అత్యవసర విభాగం, ఆర్థో, సర్జరీ విభాగాలతో పాటు పలువార్డులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతినెల ఆసుపత్రి అభివృద్ధి కమిటి సమావేశం ఏర్పాటు చేసుకుని ఆసుపత్రి అభివృద్ధిపై చర్చించుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో రోగులకు అందించే గుడ్డు, పాలు కూరలు బాగున్నాయని, నాణ్యమైన బియ్యం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ చక్రధర్, డిప్యూటి సూపరింటెండెంట్ భీమేశ్వరావు, ఆంఎంవో రవికుమార్, విభాగాధిపతులు పాల్గొన్నారు.

విషజ్వరాలతో ప్రభుత్వాసుపత్రిలో చేరిన పాములంకవాసులు

ప్రభుత్వాసుపత్రి: తోట్ల వల్లూరు మండలంలోని పాములంక గ్రామానికి చెందిన 25 మంది విషజ్వరాలతో ప్రభుత్వాసుపత్రిలో చేరారు. వీరిలో 15 మంది మహిళలు, పది మంది పురుషులు. వీరి ఆరోగ్య సమస్యలను అనుసరించి వీరికి ప్రత్యేక వార్డు కంటి విభాగంలో ఏర్పాటు చేశారు. వీరికి అవసరమైన వైద్య సేవలను అందిస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం

ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చక్రధర్

ప్రభుత్వాసుపత్రిలోని మెడిసిన్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సిద్దేశ్వరిని పాములంక పంపామని, ఇంత మంది ఒకేసారి జ్వరాల బారిన పడటానికి కారణాలను, ఆ ఊరులోని పరిస్థితులను తనకు తెలియజేయవల్సిందిగా కోరానని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చక్రధర్ తెలిపారు. నివేదిక రాగానే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈలోగా వీరికి అవసరమైన రక్తపరీక్షలు చేయిస్తున్నట్లు, వారికి అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందిస్తున్నట్లు తెలిపారు.

బండరాళ్ల మధ్య భయం.. భయం

- ఇష్టానుసారంగా బ్లాస్టింగ్ ● కనిపించని రక్షణ చర్యలు
- ప్రమాదం జరిగినా బయటకు రాదు ● పేరుకే ప్రభుత్వ నిబంధనలు
- నాలుగు దశాబ్దాలుగా మారని లీజు ● ఫిర్యాదుతో కదలిన కేంద్ర మైనింగ్ అధికారులు

కొండలు కరుగుతున్నాయి. కాంట్రాక్టర్ల జేబులు నిండుతున్నాయి. పాటించవలసిన నిబంధనలు గాలికొదిలేశారు. అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారు. జిల్లాలో ఉన్న క్వారీలను పరిశీలిస్తే పై విషయం స్పష్టంగా కనిపిస్తోంది. కంచికచర్ల మండలం పరిటాల పరిధిలో ఉన్న కొండల్లో నిత్యం బ్లాస్టింగ్ జరుగుతూనే ఉంటుంది. డేంజర్ జోన్ అయినప్పటికీ ఎక్కడా రక్షణ చర్యలు కనిపించవు. ప్రమాదాలు జరిగినా బయటకు రావు. జిల్లాలో ఉన్న క్వారీలపై కథనం.

కంచికచర్ల: నిబంధనలకు విరుద్ధంగా క్వారీల్లో బ్లాస్టింగ్ జరుగుతున్నా పట్టించుకునే వారే లేరు. ప్రమాదాలు జరిగినా బయటకు రాని వైనం. జిల్లాలో మొత్తం 187 రాతి క్వారీలు ఉన్నాయి. వీటిలో కంచికచర్ల మండలం పరిటాల పరిధిలోనే 97 క్వారీలు ఉన్నాయి. సుమారుగా నాలుగు దశాబ్దాల నుంచి క్వారీల్లో తవ్వకాలు జరుగుతున్నాయి. మొదట్లో బండరాళ్లను కూడా కూలీలే బలమైన సుత్తులతో పగులకొట్టేవారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావటంతో కొండలను ఒకేసారి పేలుడు పదార్థాలతో ముక్కలు చేస్తున్నారు. బ్లాస్టింగ్ సమయంలో రక్షణ చర్యలు లేవన్నది బహిరంగ రహస్యం. పరిటాల గ్రామంలో టీడీపీ వర్గీయులతో నెలకొన్న వైషమ్యాల దృష్ట్యా వైసీపీ నేతలు, క్వారీల్లో అడ్డగోలుగా జరుగుతున్న బ్లాస్టింగ్ గురించి కేంద్ర ప్రభుత్వ మైనింగ్ శాఖకు ఫిర్యాదు చేశారు. హైకోర్టులో కూడా పిటీషన్ వేశారు.కేంద్ర మైనింగ్‌శాఖ ఉన్నతాధికారులు రెండు దఫాలుగా ఇక్కడికి వచ్చి రాతి క్వారీలను నిశితంగా పరిశీలించారు. ఏ ఒక్క క్వారీలో కూడా నిబంధనలు అమలు చేయడం లేదని తెలిసింది.

బ్లాస్టింగ్ కోసం కొండలను ఎక్కేందుకు ప్రస్తుతం గట్టితాడు (రోప్)లను వాడుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో రోప్‌లు వాడకూడదు. కొండ ఎక్కేందుకు, దిగేందుకు వీలుగా ముందుగా మెట్ల మార్గాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఏ క్వారీలో కూడా మెట్ల మార్గం కనిపించటం లేదు. కార్మికులు రోప్‌లనే వాడుతున్నందున ప్రమాదాలకు గురవుతున్నారు.



కొండను ఎక్కేందుకు మెట్ల మార్గం ఏర్పాటు చేయకుండ వినియోగిస్తున్న గట్టితాడు

పేలుడు పదార్థాలు నింపేందుకు కొండలపై గాతాల లోతు 7.5 మీటర్ల మాత్రమే ఉండాలి. ఇక్కడ రిగ్‌లతో 20 మీటర్ల లోతకు పైగా గాతాలు వేస్తున్నారు. ఒకేసారి వందల సంఖ్యలో గాతాలు వేసి పేల్చుతున్నారు. కొండను పైభాగం నుంచి బ్లాస్టింగ్ చేయాల్సి ఉంది.పైభాగంతో పాటు మధ్యన, అడుగున కూడా బ్లాస్టింగ్ చేస్తున్నారు. మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా క్వారీలు నడుస్తుంటంతో కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు సీరియస్‌గా ఉన్నారు. త్వరలో లీజుదారులకు నోటీసులు ఇవ్వనున్నట్టు తెలిసింది.

రాతి క్వారీలను రెవెన్యూశాఖ అనుమతితో లీజులకు ఇవ్వటం, సీనరేజ్ వసూలుచేయటం వరకు రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోని మైనింగ్ శాఖ బాధ్యత. క్వారీల్లో తవ్వకాలు, బ్లాస్టింగ్ అంతా కేంద్ర మైనింగ్ శాఖ పర్యవేక్షణలో ఉంటుంది. ఇక్కడ 2011 తర్వాత కొత్తగా ఎవరికీ లీజులు ఇవ్వలేదు. పాత లీజులే నడుస్తున్నాయి. నిబంధనలకు తూట్లు పొడుస్తున్నందున లీజులు రద్దు చేయాల్సిందిగా కేంద్ర మైనింగ్ ఉన్నతాధికారులు సిఫార్సు చేయవచ్చంటున్నారు.

దీనిపై మైనింగ్ నందిగామ ఏడీ వైఎస్ బాబును వివరణ అడగ్గా, కేంద్రం నుంచి వచ్చే నివేదికను బట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

బాక్సింగ్ రగడ

- ముదురుతున్న అసోసియేషన్ల ఆధిపత్య పోరు
- గుర్తింపు లేకుండా ఛాంపియన్‌షిప్‌ల నిర్వహణపై అభ్యంతరాలు
- రాఘవులుదే నిజమైన ప్యానెల్ అంటున్న రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్
- స్పందించని జిల్లా క్రీడాధికారులు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: ఆదిపత్య పోరు అడ్డదారులు తొక్కుతోంది. గుర్తింపు లేకున్నా.. బూటకపు పోటీలను నిర్వహించేందుకు వెనుకాడటంలేదు. రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు రాఘవులు ప్యానల్‌కు జిల్లాలో అధికారిక గుర్తింపునిచ్చినట్టు ప్రకటిస్తున్నా.. రెండో వర్గం ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తూనే ఉంది. గుర్తింపు లేని బాక్సింగ్ అసోసియేషన్ నిర్వహిస్తున్న క్రీడల కారణంగా అటు క్రీడాకారులు, ఇటు క్రీడారంగం తీవ్రంగా నష్టపోతుందంటూ పలు క్రీడా సంఘాలు ఆరోపిస్తున్నాయి. గత ఇరవై ఏళ్లుగా ఉన్న రాఘవులు వర్గానికి చెందిన అసోసియేషన్‌ను కాదని, రెండో అసోసియేషన్‌ను ఇటీవల భుజాన వేసుకున్న కృష్ణాజిల్లా ఒలింపిక్ అసోసియేషన్(కేడీఓఏ) పెద్దల తీరు ప్రశ్నార్థకంగా మారుతోంది.

జిల్లాలో బాక్సింగ్ అసోసియేషన్ రెండుగా చీలిన నేపథ్యంలో నిబంధనలకు నీళ్లొదిలి ఏకపక్షంగా వ్యవహరిస్తున్న కేడీఓఏపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక అసోసియేషన్‌ను అధికారికంగా గుర్తించే ముందు దానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు ఉన్నదీ లేనిది గమనించాలి. కనీసం ఆ నిబంధనను కూడా పాటించని కేడీఓఏ సభ్యులు గుర్తింపును ప్రకటించడం ఇపుడు చర్చనీయాంశంగా మారింది. 2016లో గుర్తింపు పొందినట్లు ఆధారాలు చూపుతున్న రెండో వర్గంపై రాఘవులు ప్యానెల్ అసోసియేషన్ ఆరోపణలు చేస్తుండగా, ఆ ఆరోపణలు నిజమేనంటూ కేడీఓఏ ఒకవైపు సమర్థిస్తూనే.. గుర్తింపుపై మాత్రం చర్యలు తీసుకునేందుకు వెనకడుగు వేస్తుండడంతో బాక్సింగ్ క్రీడాకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





ఎప్పుడు? ఎక్కడ?

రాష్ట్ర విభజన అనంతరం బాక్సింగ్ అసోసియేషన్‌కు 2016 అక్టోబర్ 23న ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలకు జిల్లా క్రీడా శాఖ నుంచి బాక్సింగ్ కోచ్ కె.వి.ఎస్.కృష్ణ, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ నుంచి యూ.వి.రాఘవులు పరిశీలకులుగా వ్యవహరించారు. అప్పటివరకు సెక్రటరీగా వ్యవహరించిన రాఘవులును ప్రెసిడెంట్‌గా, సెక్రటరీగా చైతన్యకుమార్‌ను, వైస్‌ప్రెసిడెంట్‌గా కృష్ణను ఎన్నుకున్నారు. గుర్తింపులేని మరో అసోసియేషన్‌కు పోలీస్ శాఖలో ఉన్నతాధికారి మద్దతిస్తుండటంతో ఆ అధికారిపై డీజీపీకి ఫిర్యాదు చేసేందుకు సిద్ధం కానున్నట్టు తెలిపారు.

రాఘవులదే అసలైన అసోసియేషన్

జి.వి.రవిరాజు, ఏపీ బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ

జిల్లాలో ఒలింపిక్ అసోసియేషన్ రెండుగా చీలిన నేపథ్యంలో ఏర్పడ్డ గందరగోళంలో భాగంగా ప్రెసిడెంట్ చిట్టిబాబు ప్యానెల్‌కు అవకాశం కల్పించాం. కృష్ణా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అందుకు మద్దతు పలికింది. కానీ అప్పటికే ఉన్న రాఘవులు ప్యానెల్ ప్రశ్నించడంతో అసలు విషయం తేటతెల్లమైంది. అందుకే చిట్టిబాబు ప్యానెల్‌ను పక్కన పెట్టాం. చివరగా రాఘవులు ప్యానల్‌నే అసలైన అసోసియేషన్‌గా గుర్తించాం. త్వరలో అందరికీ స్పష్టత ఇస్తాం.

● పోటీల నిర్వహణపై అభ్యంతరాలు

గుర్తింపు లేకుండానే పోటీలను నిర్వహిస్తున్నారంటూ రెండో అసోసియేషన్ వ్యవహార తీరును పలు క్రీడా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. విజయవాడలోని రైల్వే స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలపై ప్రస్తుతం హాట్‌హాట్ చర్చలు జరుగుతున్నాయి. ఆ రెండో వర్గానికి గుర్తింపులేదని రాష్ట్ర స్థాయి బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు ప్రకటిస్తున్న సందర్భంలో నిర్వహించిన పోటీలకు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ ఆర్జా పాండురంగారావు, ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఏ.రాఘవేంద్రరావులు పోటీలు నిర్వహింపజేయడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

శనగపప్పుపై జీఎస్టీ మినహాయించాలి

రాష్ట్ర ఫ్రైడ్ గ్రామ్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బి. సుబ్రహ్మణ్యం

ఈడుపుగల్లు (కంకిపాడు) : శనగపప్పుపై కేంద్ర ప్రభుత్వ జీఎస్టీ మినహాయించినా స్థానిక అధికారులు అమలుచేయడం లేదని ఆంధ్రప్రదేశ్ ఫ్రైడ్ గ్రామ్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బి. సుబ్రహ్మణ్యం అన్నారు. కృష్ణా జిల్లా కంకిపాడు మండలంలోని ఈడుపుగల్లు గ్రామ పరిధిలో ఉన్న రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ రమేష్‌బాబును రాష్ట్రంలోని 13 జిల్లాల మిల్లర్ల అసోసియేషన్ నాయకులు సోమవారం కలిసి విజ్ఞాప పత్రాన్ని అందచేశారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, శనగల నుంచి ఉత్పత్తి అయ్యే పచ్చిపప్పు, శనగపప్పుల్లో పచ్చిపప్పుకు జీఎస్టీని మినహాయించారని, అయితే శనగపప్పుకు జీఎస్టీ కట్టాల్సిందే అని వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన కోడ్ 07136000 ప్రకారం శనగపప్పుకు కూడా జీఎస్టీ మినహాయింపు ఉందన్నారు. జీఎస్టీ అమలు అయిన నాటి నుంచి నేటి వరకు కమర్షియల్ ట్యాక్స్ అధికారులను మూడు సార్లు కలిసి విన్నవించడం జరిగిందన్నారు. అయినా అధికారుల్లో చలనం లేదన్నారు. కేవలం ఆంధ్రప్రదేశ్‌లో మినహా ఏ రాష్ట్రంలోనూ శనగపప్పుపై జీఎస్టీ విధించటం లేదన్నారు. కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో అడిషనల్ కమి షనర్ రమేష్‌బాబును కలిసి వినతి పత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఆర్‌వి సుబ్బయ్య, టి. సురేంద్ర నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం అమలులో జిల్లా అగ్రస్థానం

విజయవాడ: రాష్ట్ర వ్యాప్తంగా అమలవుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనుల అమల్లో భాగంగా జిల్లా అగ్రస్థానంలో ఉందని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. ఉపాధి హామీ ప్రగతిపై సోమవారం జరిగిన ముఖ్యమంత్రి టెలీ కాన్ఫరెన్స్‌లో ఈ మేరకు ఆయన వివరాలను వెల్లడించారు. జిల్లాలో అమలవుతున్న ఉపాధి హామీ పనుల్లో మొత్తం 68926 మంది కూలీలకు ఉపాధి కల్పించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పంట సంజీవని పనుల్లో కూడా జిల్లా ముదంజలో ఉందని తెలిపారు.

అద్దె భత్యం పెంపుపై హర్షం

విజయవాడ: రాష్ట్రంలోని మచిలీపట్నం, చిత్తూరు, శ్రీకాకుళం పట్టణ పరిధిల్లో విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు అద్దె ఇంటి భత్యం 20 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో ఏపీ ఎన్జీఓ ఉద్యోగ సంఘాల నేతలు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఉన్న 14.5 శాతం నుంచి 20 శాతం పెంచాలని ఇటీవల శ్రీకాకుళం సిక్కోలులో జరిగిన సభలో ఏపీ ఎన్జీవో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.అశోక్‌బాబు, ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి విజ్ఞప్తి చేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి అద్దె అలెవెన్సుల దస్త్రాలపై సంతకం చేయడం పట్ల ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు.



పైలాన్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

చింతలపూడి ఎత్తిపోతల పైలాన్ పనుల పరిశీలన

రెడ్డిగూడెం: మండల పరిధిలోని మద్దులపర్వ ఎన్ఎస్‌పి కెనాల్‌పై ఈనెలాఖరున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆవిష్కరించనున్న చింతలపూడి ఎత్తిపోతల పథకం పైలాన్ నిర్మాణ పనులను సోమవారం నూజివీడు డీఎస్పీ శ్రీనివాసరావు పరిశీలించారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపట్టే సభా ప్రాంగణాన్ని, హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఎ.కొండూరు నుంచి విస్సన్నపేట వరకు ట్రాఫిక్‌కు సంబంధించిన మార్కింగ్‌లు ఇచ్చారు. కార్యక్రమంలో మైలవరం సీఐ రామచంద్రరావు, రెడ్డిగూడెం, మైలవరం ఎస్ఐలు సతీష్‌కుమార్, రామకృష్ణ, విస్సన్నపేట 25 డీసీ ఛైర్మన్ నాదెళ్ళ చెన్నకేశవరావు, సిబ్బంది పాల్గొన్నారు.

బందరు రోడ్డు విస్తరణ బాధితులకు పరిహారం పెంపు?

పెనమలూరు : బందరురోడ్డు విస్తరణలో భాగంగా రైతులు తమకు ఇచ్చిన నష్టపరిహారం చాలదని ఆర్బిట్రేషన్ దరఖాస్తు చేసుకోవడంతో జాయింట్ కలెక్టర్‌తో జరిగిన చర్చల్లో బాధితులకు 10 శాతం నష్టపరిహారం చెల్లించే యోచనలో ఉన్నట్లు అధికారుల నుంచి సమాచారం. కంకిపాడు, పెనమలూరు మండలాలకు చెందిన కొన్ని గ్రామాలకు చెందిన బందరురోడ్డు విస్తరణ బాధితులు తమ భూముల విలువలు తక్కువ ధర నిర్ణయించి నష్టపరిహారం అందించారని, ప్రస్తుతం ధర ప్రకటించి మరింత నష్టపరిహారం అందించాలని జాయింట్ కలెక్టర్‌కి ఆర్బిట్రేషన్ కింద దరఖాస్తు చేసుకున్నారు. దీంతో కంకిపాడు మండలానికి చెందిన బాధితులకు నష్టపరిహారం కింద కేటాయించిన ధరకు 10 శాతం పెంచి ఇస్తున్నట్లు జేసీ ప్రకటించారని, అదేవిధంగా పెనమలూరు మండలానికి చెందిన వారికి కూడా 10 శాతం లేదా కొంత పెంచి ఇచ్చే ఆటోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. దరఖాస్తు చేసుకున్న బాధితులందరికి వర్తిస్తుందని అధికారులు చెబుతున్నారు.

హైకోర్టు స్టేపై కౌంటర్ ఫైల్

బందరురోడ్డు విస్తరణలో భాగంగా పోరంకికి చెందిన కొందరు బాధితులు తమ నష్టపరిహారం విషయమై అధికారులు ఏకపక్ష ధోరణి అవలంభిస్తున్నారని హైకోర్టును ఆశ్రయించడంతో 2 వారాల పాటు తొలగించవద్దని స్టే మంజూరు చేశారు. దీంతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కలసి పెనమలూరు తహసీల్దార్‌తో స్టే వెకేట్‌కు కావాల్సిన ఆధారాలు తీసుకొని హైకోర్టుకు వెళ్ళారు. అదేవిధంగా నేషనల్ హైవే అధికారులు కూడా స్టే వెకేట్‌కి సంబంధించి వారు హైకోర్టుకు వివరాలను అందించనున్నారు. సెప్టెంబర్ 4న వాయిదా కావడంతో అధికారులు కౌంటర్ ఫైల్ సిద్ధం చేశారు. సెప్టెంబర్ 4న కోర్టు తీర్పు వెలువడనుంది.

- అమరావతి కోసం అటవీ భూమి మళ్లింపులో తొలి అంకానికి కేంద్రం ఆమోదం
- సీఎం, సీఆర్డీయే నిర్విరామకృషితో ఫలించిన భగీరథయత్నం
- మరో 2, 3 నెలల్లో సీఆర్డీయే చేతికి రానున్న 5,155 ఎకరాల అటవీ భూమి
- త్వరలోనే తాడేపల్లి, వెంకటాయపాలెం ఫారెస్ట్ బ్లాక్‌లలో ప్రతిపాదిత నిర్మాణాలు

రాజధానికి.. భూంధాం



(ఆంధ్రజ్యోతి, అమరావతి)

ఎప్పటికన్నా సాధ్యమవుతుందా, లేదా అనే అనుమానాలు, విస్తృత చర్చకు తావిచ్చిన అటవీ భూమి మళ్లింపులోని తొలి అంకంలో సీఆర్డీయే సఫలీకృతమైంది. అమరావతిని అగ్రశ్రేణి ప్రపంచస్థాయి నగరంగా నిర్మించాలన్న లక్ష్యానికి మరిన్ని మేలుబాటలు పడినట్లయింది! ఈ క్లిష్ట ప్రక్రియ దిగ్విజయమైందంటే అది స్వయానా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి వ్యక్తిగత శ్రద్ధాసక్తులు, కృషితోపాటు సీఆర్డీయే సాగించిన విస్తృత కృషి వల్లనే! రాష్ట్ర ప్రభుత్వం, రాజధాని రైతులతోపాటు అమరావతి హితైషుల్లో ఆనందోత్సాహాలకు కారణమైన ఈ ఘట్టానికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

ఇదీ నేపథ్యం...

ప్రజా రాజధాని రూపొందించేందుకు దాని పరిసరాల్లో ఉన్న 12,444 హెక్టార్ల (30,736.68 ఎకరాల) అటవీ భూమిని మళ్లించి(డైవర్షన్), తమకు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఆర్డీయే అభ్యర్థించింది. కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 25 అటవీ బ్లాక్‌ల్లో ఈ భూమి ఉంది. ఈ భూములను తనకు అప్పగిస్తే వాటిల్లో అమరావతిని అన్ని రంగాల్లో సమగ్రంగా తీర్చిదిద్దేందుకు తోడ్పడే పలు ప్రాజెక్టులను చేపడతామని పేర్కొంది. కొన్ని నెలలుగా అది పెద్దఎత్తున ప్రయత్నాలు సాగిస్తోంది.

ఇప్పటి వరకూ దేశంలో దాదాపు ఎక్కడా జరగని రీతిలో ఒకే ప్రాజెక్టు కోసం ఇంత భారీ ఫారెస్ట్ ల్యాండ్ డైవర్షన్‌ను సీఆర్డీయే కోరడం దేశవ్యాప్తంగా సంబంధిత వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ అనుమతిని ప్రసాదించాల్సిన కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు (ఎంఒఇఎఫ్ అండ్ సీసీ- మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమేట్ ఛేంజ్)ల మంత్రిత్వ శాఖ సీఆర్డీయే అభ్యర్థనను ఆమోదించకపోవచ్చునన్న వ్యాఖ్యానాలూ వినిపించాయి. అటవీ భూముల మళ్లింపు ప్రక్రియ అత్యంత క్లిష్టతరమైనది కావడం, అందుకోసం ఒకటికి పది నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సి ఉన్నందున సీఆర్డీయే విన్నపం ఫలించకపోవచ్చునన్న ఊహాగానాలూ వ్యాపించాయి.

ఇదీ.. 'ఫారెస్ట్ ల్యాండ్ డైవర్షన్' ..

దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా అటవీ భూమిని ఇతర ప్రయోజనాల కోసం వాడు కోవాలంటే కేంద్ర పర్యావరణ, అటవీ మరి యు వాతావారణ మార్పు (ఎంఒఇఎఫ్ అండ్ సీసీ- మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్ అండ్ క్లైమేట్ ఛేంజ్)ల మంత్రిత్వ శాఖ అను మతి తప్పనిసరి. దీనిని పొందడం చాలా కష్టంతో కూడుకున్నది. అటవీ భూముల మళ్లింపు (డైవర్షన్), లేదా డీనోటిఫికేషన్.. ఏది కావాలన్నా ఈ మంత్రిత్వ శాఖ ఎన్నెన్నో అంశాలను నిశితంగా అధ్యయనం చేస్తుంది. చిన్న అనుమానం వచ్చినా క్వెరీ లు వేసి, సంతృప్తికర సమాధానం వస్తేనే ఈ ప్రక్రియను ముందుకు తీసుకువెళ్తుంది. అటవీ భూముల మళ్లింపు, డీనోటిఫికేషన్‌వల్ల ఆయా ప్రదేశాల్లో పర్యా వరణంపై పడే ప్రభావం, వాటిల్లో ఉండే జంతు, జీవజాలానికి ఎదురయ్యే ఇబ్బందులేమిటన్నది కూలంకషంగా పరిశీలిస్తుంది. ఆ భూములను ఏ ప్రయోజనాలకోసం కోరుతున్నారనే విషయానికి అత్యంత ప్రాధాన్యమిస్తుంది. ఈ అన్ని అంశాల్లోనూ సంతృప్తి చెందినప్పటికీ అటవీ భూమికి ప్రత్యామ్నాయంగా (అడవులను పెంచేందుకు అనువుగా ఉన్న) భూములను ఇస్తేనే ఓకే అంటుంది. ఆ తర్వాత కూడా తన బృందాలను పంపించి, భూవినియోగాన్ని ఒక కంట కనిపెడుతూ ఉంటుంది. ఎక్కడన్నా తనకు తెలిపినట్లుగా కాకుండా వినియోగం జరుగుతున్నా లేదా అటవీ భూములను అప్పగించిన ఐదేళ్లల్లోగా నిర్ణీత నిర్మాణాలను చేపట్టకున్నా తిరిగి స్వాధీనం చేసుకుంటుంది.

ఫలించిన ఏకోన్ముఖ కృషి..

ఇంతటి ప్రక్రియ ఉన్నప్పటికీ, ప్రతి అంశంలోనూ కేంద్ర నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించడంతోపాటు దానికి వచ్చిన సకల అనుమానాలనూ సంపూర్ణంగా నివృత్తి చేయడం ద్వారా సీఆర్డీయే తాడేపల్లి, వెంకటాయపాలెం బ్లాక్‌లలోని ఫారెస్ట్ ల్యాండ్స్ డైవర్షన్‌ను సాధించగలిగింది. దేశంలోని పలు రాష్ట్రాలు కొద్ది ఎకరాల అటవీ భూమి డైవర్షన్ లేదా డీనోటిఫికేషన్‌కు ఏళ్ళకేళ్లుగా ప్రయత్నిస్తున్నా సాధ్యం కానిది, అమరావతి విషయంలో మాత్రం అందు వల్లనే సాకారమైంది! అమరావతికి చుట్టుపక్కల ఉన్న తాడేపల్లి (251.77 హెక్టార్లు), వెంకటాయపాలెం (1835.32 హెక్టార్లు) బ్లాక్‌లలోని 5,155.11 ఎకరాల (2,087.09 హెక్టార్లు) అటవీ భూమిని రాజధాని కోసం వినియోగించుకునేందుకు కేంద్రం కొద్దిరోజుల క్రితం అనుమతినిచ్చింది!

ఇదంతా అంత సులభంగా ఏమీ సాధ్యపడలేదు. కొందరి వ్యాఖ్యానాలు, 'నిపుణుల' అభిప్రాయాలను ఏమాత్రం పట్టించుకోకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి నేతృత్వంలో చీఫ్ సెక్రటరీ దినేష్‌కుమార్, సీఆర్డీయే కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులు జరిపిన అవిరళ యత్నాలతోనే ఇది సాకారమైంది. కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత దేశ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు కూడా ఈ ప్రయత్నాలకు మద్దతు పలుకడమూ తోడ్పడింది. 3 క్వెరీలు, 6 నివేదికలూ అనే చందంగా నడుస్తున్న ఫారెస్ట్ ల్యాండ్స్ డైవర్షన్ ప్రక్రియలో వేగం పెరిగేందుకు సీఎం చంద్రబాబు కేంద్రానికి ఎప్పటికప్పుడు రాసిన లేఖలు ఎంతగానో తోడ్పడ్డాయి. సంబంధిత కేంద్రమంత్రులతో తరచుగా టెలిఫోన్‌లో సంభాషించడంతోపాటు న్యూఢిల్లీ వెళ్లినప్పుడల్లా వారిని కలసి, ఈ విషయాన్ని ఆయన ప్రస్తావించేవారు. వీటితోపాటు సీఆర్డీయే కమిషనర్ డాక్టర్ శ్రీధర్, అటవీ విభాగ డైరెక్టర్ శ్రీనివాసులు, ఇతర ఉన్నతాధికారులు దేశ రాజధానికి వెళ్లి, కేంద్ర ప్రభుత్వం లేవనెత్తే ప్రశ్నలు, ప్రస్తావించే సందేహాలకు ఎప్పటికప్పుడు సమాధా నాలివ్వడం ఈ ప్రక్రియను ముందుకు తీసుకు వెళ్లింది.

పైగా.. తొలుత అన్ని (25) బ్లాక్‌లకూ కలిపి, ఒకే ప్రాజెక్టుగా పేర్కొంటూ ఏకమొత్తంగా డైవర్షన్ కోరిన సీఆర్డీయే దాని కారణంగా జాప్యం అనివార్యమవుతుందన్న ఉద్దేశ్యంతో అనంతరం నిర్దిష్ట ప్రాజెక్టుల వారీగా వేర్వేరు బ్లాక్‌లలోని కొంతకొంత భూమిని కోరుతూ తిరిగి నివేదికలు పంపడమూ తోడ్పడింది. ఈ విజయం ఇది తాము ఆశిస్తున్న విధంగా అమరావతిని రూపొందించడంలో ఎంతో ఉపకరిస్తుందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా తాము డైవర్షన్ కోరిన అటవీ భూముల్లోని మిగిలిన 25,581.57 ఎకరాలు (10,356.91 హెక్టార్లు) కూడా కాలక్రమంలో సీఆర్డీయే అధీనంలోకి వచ్చేందుకు ఈ అనుమతి దోహదపడగలదని పేర్కొంటున్నారు.

తాడేపల్లి, వెంకటాయపాలెం అటవీ భూముల్లో ఆక్రమణలు లేనందున (ఇతర లాంఛనాలన్నీ పూర్తయిన తర్వాత) ఒకట్రెండు నెలల్లో అవి సీఆర్డీయే అధీనంలోకి రానున్నాయి. వీటిల్లో తాడేపల్లి బ్లాక్ భూము ల్లో ప్రతిష్టాత్మక వరల్డ్ ట్రేడ్ సెంటర్, బిజినెస్ సెంటర్లు, కొన్ని కేంద్ర, రాష్ట్ర కార్యాలయాలు రానుండగా, వెంకటాయపాలెం బ్లాక్ భూము ల్లో కొన్ని కేంద్ర, రాష్ట్ర కార్యాలయాలతోపాటు వివిధ భద్రతా విభాగాల కేంద్ర కార్యాలయాలు ఏర్పాటవనున్నాయి.

కరకట్ట మార్గంలో భద్రతపై ఆరా



ఉండవల్లి కరకట్ట వద్ద సిబ్బందికి సూచనలిస్తున్న అర్బన్ ఎస్పీ విజయరావు

తాడేపల్లి: సీఎం నివాస గృహం మార్గంలోని ఉండవల్లి కరకట్ట ప్రాంతాన్ని సోమవారం సాయంత్రం గుంటూరు అర్బన్ ఎస్పీ విజయరావు పరిశీలించారు. కరకట్టకు ఇరువైపులా ఇబ్బడిముబ్బడిగా పెరిగివున్న చెట్లను, ముళ్లపొదలను గమనించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వీఐపీలు తిరిగే ఈ ప్రాంతంలో రహదారి అధ్వానంగా వుంటే ఎలాగని ప్రశ్నించారు. ముళ్లచెట్లను, మొక్కలను వెంటనే తీసివేయించాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే కరకట్ట ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా వేయాలని, పోలీసు సిబ్బంది ఈ మార్గంలో 24 గంటలూ అప్రమత్తంగా వుండాల్సిందేనని హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం కరకట్ట మార్గంలో వున్న పోలీసు చెక్‌పోస్టులను, సీతానగరం పోలీసు అవుట్ పోస్టు ప్రాంతాన్ని ఆయన పరిశీలించి సిబ్బందికి భద్రతా సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి రూరల్ సీఐ మధుసూదనరావు, తాడేపల్లి ఎస్ఐ ప్రతాప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు డీఆర్‌డీఏ శిక్షణ

గుంటూరు(విద్య): నిరుద్యోగ యువతకు డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పీడీహబీబ్‌బాషా ప్రకటనలో పేర్కొన్నారు. స్టీవార్డ్, అసోసియేట్, సెక్యూరిటీ గార్డులు, ఇన్వెంటరీ క్లర్క్, కంప్యూటర్, ఆంగ్లం తదితర కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 23, 24 తేదీల్లో అభ్యర్థులనుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. శిక్షణతోపాటు వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. 7729019019లో సంప్రదించాలని సూచించారు.

రాజధాని పనుల్లో వేగం పెంచండి

- మంత్రి నారాయణ
- ఇన్నర్ రింగ్‌రోడ్డు, ఇతర రహదారులు, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుపై చర్చ
- ఏడీసీ, సీఆర్డీయే ఉన్నతాధికారులతో సమీక్ష



సమావేశంలో పాల్గొన్న నారాయణ, లక్ష్మీ పార్థసారథి, శ్రీధర్ తదితరులు

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధానిలో చేపట్టిన వివిధ ప్రాజెక్టుల నిర్మాణపనుల్లో వేగాన్ని మరింతగా పెంచాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి, సీఆర్డీయే ఉపాధ్యక్షుడైన పి.నారాయణ ఏడీసీ, సీఆర్డీయే ఉన్నతాధికారులను ఆదేశించారు. విజయవాడలోని ఏడీసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆయన ప్రస్తుతం రాజధానిలో నిర్మిస్తున్న 10 రోడ్ల వెంబడి కీలక ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సమకూర్చి, సాధ్యమైనంత త్వరగా వాటిని ప్రజారవాణాకు అనువుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా ఈ పనులకు సంబంధించిన టెండర్లను మంగళవారం పిలవనున్నట్లు ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారధి మంత్రికి తెలిపారు. రాజధానిలోని 50 మీటర్ల వెడల్పు ఉండే దాదాపు 12 సబ్-ఆర్టీరియల్ రోడ్లకు కూడా వెంటనే టెండర్లు సిద్ధం చేయాలని నారాయణ చెప్పారు. ఇబ్రహీంపట్నం నుంచి రాజధాని స్టార్టప్ ప్రాంతానికి కృష్ణానదిపై నిర్మించనున్న ఐకానిక్ బ్రిడ్జికి టెండర్లను ఆహ్వానించడంలో పాటించాల్సిన విధివిధానాలను గురించి చర్చించారు.

ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణానికి సిద్ధమవ్వండి..

విజయవాడ- అమరావతి నగరాల్లో భవిష్యత్తులో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించే లక్ష్యంతో చేపట్టనున్న ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణానికి కూడా త్వరలో సిద్ధం కావాల్సిందిగా నారాయణ అధికారులను ఆదేశించారు. రాజధానిలో నిర్మించే ప్రతి రహదారీ ఈ రోడ్డును కలిసేలా చూడడంతోపాటు ఆయా రోడ్లలో ఎటువంటి వంపులు లేకుండా చూడాలన్నారు.

ఎన్టీఆర్ విగ్రహం కోసం..

అమరావతిలో భారీఎత్తున రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిన దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహ రూపకల్పన కోసం నియమించుకోవాల్సిన ఆర్కిటెక్ట్‌ల గురించి కూడా మంత్రి ఏడీసీ అధికారులకు కొన్ని సూచనలిచ్చారు. శాఖమూరులో 241 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఉద్యానవనం కోసం ఇటీవల ప్రఖ్యాత ఏజెన్సీలతో తాము నిర్వహించిన వర్క్‌షాపులో ప్రస్తావనకు వచ్చిన వివిధ అంశాల గురించి లక్ష్మీ పార్థసారధి ఈ సందర్భంగా ఆయనకు తెలిపారు. ఈ సమావేశంలో సీఆర్డీయే కమిషనర్ డాక్టర్ శ్రీధర్, ఏడీసీలోని వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తెలుగుకు వెలుగులు

● ప్రభుత్వానికి తెలుగు భాష, సంస్కృతుల అధ్యయన కమిటీ సూచనలు
● త్వరలో భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ఏర్పాటు

విజయవాడ కల్చరల్ : తెలుగు భాష విశిష్టతను విశ్వవ్యాప్తం చేసేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. తెలుగు భాషా సంస్కృతుల అభివృద్ధి అధ్యయన కమిటీ ఇచ్చిన సూచనలను అమలు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఏడు విభాగాలతో తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ ఏర్పాటు చేస్తూ తెలుగు భాషా దినోత్సవం రోజు జీవో విడుదల చేసే అవకాశం ఉంది. కర్నాటక, ఒరిస్సా, తమిళనాడు, కేరళ, ఢిల్లీ రాష్ట్రాలు పర్యటించిన అధ్యయన కమిటీ అక్కడి భాష సంస్థలు, అకాడమీలు, విద్యాలయాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి తెలుగు భాష అభివృద్ధి కోసం ఏడు విభాగాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచనలిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ సృజనాత్మక సాంస్కృతిక సమితి సీఈవో డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్ ఈ సూచనలను 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు.


డాక్టర్ డి.విజయభాస్కర్, సీఈవో రాష్ట్ర ప్రభుత్వ సృజనాత్మక, సాంస్కృతిక సమితి

పాలన మాతృభాషలోనే..

కమిటీ సూచనల ప్రకారం ఇకపై ప్రభుత్వ ఉత్తర్వులు, సచివాలయ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే ఉండాలి. తెలుగు అమలును నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్య తీసుకునే అధికారం ప్రాధికార సంస్థకుండాలి. ప్రభుత్వ సమీక్షా సమావేశాల్లో తెలుగు అమలు చర్చనీయాంశంగా ఉండాలి. అధికార భాష అమలు పర్యవేక్షణ బాధ్యతను ప్రతి జిల్లాలోనూ ఒక అధికారికి అప్పగించాలి. ఇందుకవసరమైన సాంకేతిక శిక్షణ ప్రభుత్వోద్యోగులకు ఎప్పటికప్పుడు ఇవ్వాలి. పాలనలో తెలుగు భాష అమలుకు తగినంత మంది సిబ్బందిని నియమించాలి. నామఫలకాలు, శిలాఫలకాలు తెలుగులో ఏర్పాటు చేయడంతో పాటు, ఉన్నత స్థాయి ప్రభుత్వ సమావేశాలు కూడా తెలుగులోనే నిర్వహించాలి.

బోధనలో తెలుగు...

అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రాథమిక విద్యను తెలుగులోనే బోధించాలని కమిటీ సూచించింది. ఓరియంటల్ పాఠశాలలు, కళాశాలలను అభివృద్ధి చేయాలి. హైస్కూలు నుంచి ఇంటర్మీడియట్ వరకూ రెండు మధ్యమాలూ సమాంతరంగా ఉండి, మాధ్యమాన్ని ఎంచుకునే అవకాశం విద్యార్థికి ఇవ్వడం, ఇంగ్లీషు మాధ్యమంలో తెలుగును, తెలుగు మాధ్యమంలో ఇంగ్లీషునూ ఒక బోధనాంశంగా ఉంచడం, డిగ్రీ స్థాయిలో అన్ని సెమిస్టర్లలోనూ, సాంకేతిక వృత్తివిద్యా కోర్సుల్లో మొదటి రెండు సంవత్సరాలూ తెలుగు తప్పనిసరిగా బోధించడం, ఇంటర్మీడియట్, డిగ్రీల స్థాయిల్లో పదవ తరగతి వరకూ అమలులో ఉన్న పద్ధతిలో తెలుగు, సంస్కృతం మిశ్రమ బోధనా విధానాన్ని పాటించడం. తెలుగు మాధ్యమంలో చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలలో పది శాతం రిజర్వేషను కల్పించడం ఈ సూచనల్లో ముఖ్యమైనవి.

ఇ-తెలుగు...

ఆన్‌లైన్లో తెలుగు బోధన, అంతర్జాలంలో తెలుగు సాహిత్యం, శాస్త్ర సాంకేతిక గ్రంథాల వ్యాప్తి, శాసనాల డిజిటలైజేషన్, తెలుగులో వెబ్‌సైట్ల నిర్వహణ, కంప్యూటర్లో తెలుగు ఉపకరణాల అభివృద్ధి లాంటి చర్యలు వేగవంతం చేయడం. ప్రభుత్వ వ్యవహారాలలో యూనీకోడ్ వాడకాన్ని ప్రవేశపెట్టడం. రాష్ట్రేతర ప్రాంతాల్లోనూ, విదేశాల్లోనూ ఉన్న తెలుగు వారికి, తెలుగు నేర్చుకోవాలనుకునే ఇతరులకు ఆన్‌లైన్లో సర్టిఫికెట్ కోర్సులు నిర్వహించడం ఈ సూచనల్లో ముఖ్యమైనవి.

అంతర్జాతీయంగా తెలుగు..

సరిహద్దు రాష్ట్రాల్లో తెలుగును రెండవ అధికార భాషగా గుర్తించేలా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని, త్రిభాషా సూత్రం ప్రకారం హిందీ రాష్ట్రాల్లో మూడవ భాషగా తెలుగు నేర్పేలా, కేంద్ర అధికార భాషా సంఘం కేవలం హిందీకి పరిమితం కాకుండా అన్ని రాష్ట్రాల అధికార భాషలనూ అభివృద్ధి చేయటానికి కృషి చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని, రాష్ట్రేతరాంధ్రులు, విదేశీ ఆంధ్రుల భాషా సమస్యలను పరిష్కరించాలని కమిటీ సూచించింది.

అకాడమీల ఏర్పాటు తప్పనిసరి..

రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, సంగీత నృత్య అకాడమి, నాటక, లలితకళా, చరిత్ర అకాడమీలను, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ సాంకేతిక, జానపద కళల అకాడమీని ఏర్పాటు చేయాలని కమిటీ సూచించింది. ప్రాచీన భాషా కేంద్రంను అవసరమైన వనరులతో అమరావతిలో ఏర్పాటు చేయాలని సూచించింది.

న్యాయ పాలనలో తెలుగు..

హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పరచి, న్యాయపాలనలో తెలుగు అమలు కోసం సత్వర చర్యలు తీసుకోవాలి. తెలుగులో తీర్పులు వెలువరించేలా న్యాయమూర్తులను ప్రోత్సహించాలి.

పురావస్తు ప్రాచీన భాండాగార శాఖలు

భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యలో రాష్ట్రంలో విజయవాడ, విజయనగరం, కర్నూలులో సంగీత నృత్య కళాశాలలు, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరులలో స్కూళ్లు, విద్యార్థులకు సంగీతం, నాట్యాలలో శిక్షణ సంస్థలను ఇంకా బలోపేతం చేయాలి.

తెలుగులో సాంకేతిక విజ్ఞానం..

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుగులో పని చేయించే విధంగా ఉపకరణాలు, తెలుగు యునికోడ్ ఫాంట్‌లను ఇంగ్లీషుకు సమానంగా ఉపయోగించే ఉపకరణాలను రూపొందించే పరిశోధనలు, వైజ్ఞానిక గ్రంథాలను తెలుగులో ప్రామాణికంగా అనువదింప చేయించి ప్రచురించడం.

గ్రాంథాలయ సంస్థ

రాష్ట్రంలో గ్రంథాయాల నిర్వహణను తెలుగు ప్రాధికార సంస్థకు అప్పగించాలని, గ్రంథాలయ జిల్లా కార్యదర్శికి కలెక్టర్ ఆధ్వర్యంలో తెలుగు అధికార భాష అమలు పర్యవేక్షకునిగా అదనపు బాధ్యతలను అప్పగించాలని, మూడు నాలుగేళ్లుగా నిలిచిపోయిన పుస్తకాల కొనుగోళ్లను పునరుద్ధరించాలని సూచించింది.

దేశ విదేశీ పర్యాటకులను, పరిశోధకులను ఆకర్షించే విధంగా అమరావతిలో సమగ్ర భాషా సాంస్కృతిక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. తెలుగు వారి సంప్రదాయ పండుగలైన వినాయక చవితిని పర్యావరణ చైతన్యోత్సవంగానూ, శ్రీరామ నవమిని కుటుంబోత్సవంగానూ, దీపావళి పండుగను మహిళా సాధికార దినోత్సవంగానూ, ఉగాది పండుగను తెలుగు సాంస్కృతిక మహోత్సవంగానూ, క్రిస్మస్ పండుగను కారుణ్య మహోత్సవంగానూ, రంజాన్‌ను సౌహార్ద్ర మహోత్సవంగానూ అమలు చేయాలని కమిటీ సూచించింది.

మట్టి మహా గణపతి

● నగర వాసుల్లో పెరుగుతున్న పర్యావరణ కాంక్ష
● ఈసారి మండపాల్లోనూ మట్టి గణనాథులే ● గుణదల యువకుడి వినూత్న ప్రయోగం
● విగ్రహాల్లో బెండ విత్తనాలు ● ఇంటి ఆవరణలో నిమజ్జనం చేసుకునేలా కుండీలు ● త్వరలో విగ్రహాలతో భారీ ర్యాలీ



గణనాయకాయ.... గణాదిత్యాయ.... అంటూ పచ్చని పత్రితో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను పూజల్లో పెట్టే బెజవాడ వాసులు మనస్సు మార్చుకుంటున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బైబై... చెప్పి, మట్టి గణపతే... మహా గణపతి అంటున్నారు. పర్యావరణ గణపతులకు జై అంటున్నారు. గడచిన మూడేళ్లతో పోల్చి చూస్తే మట్టి గణపతుల కొనుగోళ్లు సంఖ్య పెరిగిందని పర్యావరణ ప్రేమికులు చెబుతున్నారు. ఎకో (పర్యావరణ) వినాయకుడి వినియోగాన్ని ఉద్యమంలా చేపట్టాలని వారు ప్రతినబూనుతున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు మార్కెట్లోకి వచ్చిన తర్వాత కుమ్మరి వృత్తిదారులకు భా రీ దెబ్బ తగిలింది. మట్టితో తయారు చేసిన విగ్రహాలు ప్రదర్శనకే పరిమితమయ్యేవి. ఈసారి ప్రజానికం తీరు మారింది. పర్యావరణంపై మమకారం పెరిగింది. 'మనం ఇప్పటికే డేంజర్ జోన్‌లో ఉన్నాం' అన్న భావన విద్యావంతుల్లో వ్యక్తమవుతోంది. అటు విదేశాల్లో స్థిరపడి సొంత గడ్డపై అడుగుపెట్టిన వారూ పర్యావరణంపైనే దృష్టి సారిస్తున్నారు. రెండు, మూడేళ్లలో విజయవాడను ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చడానికి యువతరం అడుగులు వేస్తోంది.

- ఆంధ్రజ్యోతి - విజయవాడ సిటీలైఫ్

● మన గణపతి - మన మొక్క

చవితికి రెండు, మూడు రోజుల ముందు పూజా సామగ్రితో పాటు గణనాథుడి ప్రతిమను కొనుగోలు చేస్తారు. చవితి రోజున పూజిస్తారు. తర్వాత పత్రితోపాటు కాలువల్లోనో, చెరువుల్లోనో నిమజ్జనం చేస్తారు. ఇదంతా ఇప్పటి వరకు జరుగుతున్న ప్రక్రియ. మనం ఇంట్లో పూజించిన విగ్రహం నుంచే మొక్క పుట్టుకొస్తే ఎలా ఉంటుంది? అదీ మన పెరట్లో అయితే ఇంకెంతో బాగుంటుంది. ఈ నయా ట్రెండ్‌కి చిన్న టెక్నిక్ ఉపయోగించి శ్రీకారం చుట్టాడు గుణదల యువకుడు. కుమ్మరి బజార్‌లో ఉండే సంగెపు శంకర్ రవిచంద్రశేఖర్ ఎంబీఏ పూర్తి చేశాడు. కుండలు, ప్రమిదలు తయారు చేయడమే ఈ కుటుంబానికి జీవనోపాధి. ఎర్రమట్టితో సీజన్ వారీగా పరికరాలు తయారు చేస్తుంటారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడంతోపాటు తమ కుల వృత్తికి వన్నె తీసుకురావడానికి వినూత్నంగా ఏదోఒకటి చేయాలనుకున్నాడు. ఇంటర్నెట్‌లో ముంబయి, పుణె నగరాల్లో మట్టి విగ్రహాల తయారీపై పరిశీలన చేసిన అతడు వాటిని ఇంటి ఆవరణలో నిమజ్జనం చేసుకు నేలా ప్రాణం పోశాడు. విగ్రహాలకు కింది భాగాన బెండ విత్తనాలను పెట్టాడు. తయారు చేసేటప్పుడు విగ్రహాలకు అడుగున లోపల ఈ విత్తనాలను పెట్టి మట్టితో మూసేశాడు. నవరాత్రులు పూర్తయిన తర్వాత ఇంటి ఆవరణలో గానీ, కుండీల్లో గానీ వీటిని నిమజ్జనం చేసుకోవచ్చు. ఇందుకోసం ప్రత్యేకంగా మట్టి కుండీలనూ తయారు చేశాడు. ఎర్రమట్టితోపాటు ఎరువులు కలిపిన మట్టిని మిశ్రమం చేసి విగ్రహాలను, కుండీలను తయారు చేస్తున్నాడు. ఈ విగ్రహాలపై మూడు, నాలుగు రోజులపాటు నీళ్లు పోస్తే అదంతా మట్టిగా మారుతుంది. అందులో ఉన్న బెండ విత్తనాల నుంచి కొద్దిరోజుల తర్వాత మొక్కలు మొలకెత్తడం మొదలవుతుంది. వాస్తవానికి మహిళలు వారాల్లో పూజలు చేసే తులసి విత్తనాలను ఈ విగ్రహాల్లో పెట్టాలనుకున్నాడు. వేల సంఖ్యలో ఆ విత్తనాలను సేకరించాలంటే పెద్ద ప్రహసనంగా ఉంటుంది. పైగా ఇంటింటికీ వెళ్లి వాటిని సేకరించాలి. అందుకోసమే బెండ విత్తనాలు ఎంచుకున్నానని శేఖర్ రవిచంద్రశేఖర్ చెప్పారు. ఇలా చేయడం వల్ల పర్యావరణ గణపతులను పూజిస్తున్నా మన్న సంతృప్తి, దాని ద్వారా పచ్చని మొక్కలను పెంచుతు న్నామన్న భావన కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

● బెంగళూరులో నిమజ్జనం ఇలా..


నది నాశనమైపోయినా, చెరువు చెడిపోతున్నా, కాలువ కలుషితమైపోతున్నా పట్టించుకోకుండా రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను అందులో నిమజ్జనం చేస్తారు ఇక్కడ. బెంగళూరులో మాత్రం నిమజ్జనం పూర్తి భిన్నంగా ఉంటుంది. విగ్రహాలను పట్టుకుని ప్రజలు చెరువులు, కాలువల వద్దకు వెళ్లాల్సిన పని లేదు. ఒక నిమజ్జనమే కాదు ఉత్సవాల నిర్వహణ కూడా అలాగే ఉంటుంది. వినాయక చవితి నుంచి మొత్తం నెల రోజులపాటు ఒక్కో ప్రాంతంలో ఉత్సవాలను నిర్వహిస్తారు. ప్రతిష్ఠించిన విగ్రహాలను అక్కడే నిమజ్జనం చేసేలా ఏర్పాట్లు చేసుకుంటారు. బెంగళూరు నగర పాలక సంస్థ ప్రత్యేకంగా నీళ్ల ట్యాంకర్లను, డస్ట్‌బిన్లను కాలనీలకు పంపుతుంది. ఇళ్లలో ప్రతిష్ఠించిన చిన్నచిన్న విగ్రహాలను ఈ ట్యాంకర్లలో నిమజ్జనం చేస్తారు. చెరువులు, కాలువలు, నదులు చెత్తా చెదారంతో నిండి పోకుండా దానికోసం ప్రత్యేకంగా డస్ట్‌బిన్లను ఏర్పాటు చేస్తారు.



జీవం పోసుకున్న మట్టి విగ్రహాలు



ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పేరు వినిపించకూడదు



ముంబయి, పుణెలో జరుగుతున్న మట్టి విగ్రహాల తయారీ గురించి నేను ఇంటర్నెట్‌లో పరిశీలించాను. ఆ రెండు నగరాల్లో అంతా మట్టి విగ్రహాల్నే ప్రతిష్ఠిస్తారు. వ్యాపారులూ వీటినే ఎక్కువగా విక్రయిస్తారు. ఇక్కడ కూడా ఏదోఒకటి చేయాలన్న ఆలోచన వచ్చింది. చిన్నప్పటి నుంచి మట్టి విగ్రహాల తయారీపై ఆసక్తి ఉన్నందున చిన్న విగ్రహాలను ఇళ్లలోనే నిమజ్జనం చేసుకునేలా రూపొందించా. విగ్రహాల తయారీకి ఉపయోగించే మట్టి చాలా సారవంతమైనది. వీటి నుంచే మొక్కలను మొలకెత్తిస్తే ఎలా ఉంటుందని ఆలోచించా. అందుకే విగ్రహాలకు అడుగు భాగాన బెండ విత్తనాలు పెడుతున్నా. కుండీల్లో ఈ విగ్రహాలను నిమజ్జనం చేశాక అదంతా మట్టిగా ఉండిపోతోంది. అందులో నుంచి పచ్చని బెండ మొక్కలు మొలకెత్తుతాయి. విజయవాడలో రెండు, మూడేళ్ల తర్వాతైనా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పేరు వినిపించకుండా చేయాలన్నదే నా లక్ష్యం.

- శంకర్ రవిచంద్రశేఖర్

ప్లాస్టిక్ ఫ్రీ నగరంగా మారాలి



నగరంలో ఎక్కడ చూసినా పందిళ్లలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల్నే ప్రతిష్ఠిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో దీనిపై ఒక సర్వే చేశాం. పందిళ్లలో మట్టి విగ్రహాలను ఎందుకు ప్రతిష్ఠించడం లేదని నిర్వాహకులను అడిగాం. వాళ్లంతా చెప్పేది ఒకటే... మట్టి విగ్రహాల్లో మోడల్స్ రావడం లేదని. అందుకోసం వివిధ రకాల ఆకారాలు, పరిమాణాల్లో ఉండే విగ్రహాలను తీసుకొచ్చాం. ఈ విగ్రహాలను మహారాష్ట్రంలోని కల్కచర్ల మండలంలో తయారు చేయించాం. వీటిని ఇక్కడే తయారు చేయించాలనుకున్నాం. అంత సమయం లేకపోవడంతో మహారాష్ట్రలో తయారు చేయించాం. అక్కడ కళాకారులంతా మట్టితోనే విగ్రహాలు చేస్తారు.- రఘురాం మాగులూరి



జింఖానా గ్రౌండ్స్‌లో దూండీ మట్టి గణపతి

● పందిళ్లలో విగ్రహాలపై సర్వే

ప్రతి ఏడాది వినాయక చవితి వచ్చిందంటే వేలల్లో పందిళ్లు వెలుస్తాయి. అదే స్థాయిలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన భారీ విగ్రహాలను ప్రతిష్ఠిస్తారు. పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు దీనిపై నగరంలో ఓ సర్వే చేశారు. గడచిన ఏడాది పందిళ్లు వేసి, ఉత్సవాలను నిర్వహించిన కమిటీల వద్దకు ఈ సభ్యులు వెళ్లారు. పందిళ్లలో మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించకపోవడానికి గల కారణాలను తెలుసుకున్నారు. మట్టి విగ్రహాల్లో సరైన ఆకారాలు, రంగులు లేకపోవడం వల్ల వాటిని కొనుగోలు చేయలేకపోతున్నామని చాలామంది నిర్వాహకులు చెప్పారు. దీంతో కాస్తంత ఖర్చు పెరిగినా, మంచి కళాకారులతో మట్టి విగ్రహాలకు ప్రాణం పోయిస్తే బాగుంటుందని పర్యావరణ పరిరక్షణ సమితి ప్రతినిధులు భావించారు. మహారాష్ట్రలోని కల్కచర్ల మండలంలో చేయి తిరిగిన కళాకారులు ఉన్నారని గుర్తించి అక్కడ విగ్రహాలను తయారు చేయించి ఇక్కడికి తీసుకొచ్చారు. వీటికి ఓ కళ రావడానికి సహజసిద్ధమైన రంగులనే ఉపయోగిస్తున్నారు. వివిధ రకాల కూరగాయలను మిశ్రమం చేసి వాటి నుంచి వచ్చిన రసాన్ని రంగుగా ఉపయోగిస్తున్నారు. ఈ విగ్రహాలను గ్రామాల్లోని చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేసినా పర్యావరణానికి ప్రమాదం ఉండదని నిపుణులు చెబుతున్నారు. విజయవాడ వాసుల్లో పర్యావరణంపై మరింత అవగాహన పెంపొందించడానికి భారీ మట్టి విగ్రహాలతో ర్యాలీ నిర్వహించడానికి సమాయత్త మవుతున్నారు.



ఇంట్లో ఇలా నిమజ్జనం చేసుకోవచ్చు.

మహిళలను సోదర భావంతో చూడాలి

నగర జేసీపీ రమణకుమార్

గుణదల: మహిళలను సోదర భావంతో చూడాలని, ఈవ్ టీజింగ్‌కు పాల్పడడం నేరమని జాయింట్ పోలీస్ కమిషనర్ బి.వి.రమణకుమార్ తెలిపారు. ఈనెల మూడు నుంచి 20వతేదీ వరకు పట్టుబడ్డ 63మంది ఈవ్ టీజర్లకు కౌన్సెలింగ్ కార్యక్రమం పటమట వాసవ్య మహిళా మండలిలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేసీపీ రమణకుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి 25న మహిళా రక్షక్ బృందాలను ప్రారంభించిన తరువాత నగరంలో చాలా వరకు మార్పు వచ్చిందని చెప్పారు. ఈవ్ టీజింగ్ చేస్తూ పట్టుబడ్డ వారిలో మార్పు తెచ్చేందుకు ప్రయత్నించడంతోపాటు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే విధించే చట్టాలను వివరించారు. ఆకతాయిలకు చెక్ పెట్టేందుకు నగర పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ మహిళా రక్షక్‌ను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడ్డే వారిలో మైనర్లు 18, విద్యార్థులు 24, రోజువారి కూలీలు 21మంది ఉన్నారని చెప్పారు. వాసవ్య మహిళా మండలిలో చెన్నుపాటి విద్య ఆధ్వర్యంలో మహిళా మండలి, మహిళామిత్ర సభ్యులతో కౌన్సిలింగ్ ఇచ్చి, వారికి స్త్రీ ఔన్నత్యం గురించి తెలియజేశారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడటం వల్ల జరిగే అనర్థాల గురించి విద్య వివరించారు. ఎక్కడైనా మహిళా వేధింపులు జరుగుతుంటే డయల్ 100కు లేదా ఫోర్ లయన్ యాప్ ద్వారా సమాచారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏడీసీపీ నాగరాజు, ఏసీపీలు నాయుడు,రమేష్‌బాబు, కీర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నగర జేసీపీ రమణకుమార్


ఫుడ్ ఫెస్టివల్‌లో ప్రదర్శిస్తున్న తమిళ వంటకాలు

నగరంలో తమిళ రుచులు

ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీలైఫ్

పోరుగునే ఉన్న తమిళనాడుకు మనకు సంస్కృతి, సంప్రదాయాల్లో స్వల్ప వ్యత్యాసాలు ఉన్నప్పటికీ వంటకాలు విషయంలో చాలా దగ్గర పోలికలు ఉన్నాయి. బెజవాడ వాసులకు తమిళ రుచులను అందించడానికి గేట్‌వే హోటల్‌లో చెన్నై ఎక్స్‌ప్రెస్ పేరుతో ఫుడ్‌ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నారు. సోమవారం నుంచి ప్రారంభమైన పది రోజులపాటు ఫెస్టివల్ కొనసాగుతుందని సేల్స్ అండ్ మార్కెటింగ్ మేనేజర్ షాబుల్ హస్సన్ తెలిపారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ హామీపై హర్షం

గాంధీనగర్ : ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం ఆనందంగా ఉందని ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పెనుగొండ సుబ్బారాయుడు హర్షం వ్యక్తం చేశారు. ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు వలన ఆర్యవైశ్యులు ఆర్థికంగా ఎదగటానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటు హామీ విషయంలో సహకారం అందించిన మంత్రి సిద్దా రాఘవరావు, రాజ్యసభ సభ్యుడు టి.జి.వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో టీడీపీ అర్బన్ వాణిజ్య విభాగపు అధ్యక్షుడు దూండి రాకేష్, ఆర్యవైశ్య సంఘ నాయకులు టి.శ్రీనివాస్, రఘురామ్, జి.రవి, పేర్ల రవి, ఎన్.సుధాకర్, శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ మాయ..!

- స్థానిక మార్కెట్లో సామగ్రి కొనుగోలు
- బ్రాండెడ్ లేబుల్‌పై ధరలు మార్పు
- పన్నులకు ఎగనామం
- విజిలెన్స్ తనిఖీతో అమ్మకాల నిలిపివేత
- రూ.4లక్షల సరుకు సీజ్

విజయవాడ/విద్యాధరపురం

ప్లాస్టిక్ మగ్ రూ.50.. వ్యర్థాలను వేసుకునే డస్ట్‌బిన్ రూ.250.. ప్లాస్టిక్ బకెట్ రూ.400..ఈ ధరలు వింటుంటే ఇవేవో కార్పోరేట్ సంస్థ తయారు చేసిన వస్తువులను కుంటారా? కానే కాదు. చిల్లర మార్కెట్లలో రూ.10, 20, 40, 50ల ప్లాస్టిక్ సరుకులను కొనుగోలు చేసి వాటికి ధర కోటింగ్ ఇస్తున్నాడు ఓ వ్యాపారి. ఢిల్లీలోని ఆలీఘర్‌కు చెందిన ప్రముఖ బ్రాండెడ్ సంస్థ భారత్ మ్యాను ఫ్యాక్చర్స్ పేరుతో స్టిక్కర్లను స్థానికంగా ముద్రించుకుని, వాటిపై నచ్చిన ధరలను వేసుకుని ప్రజలకు టోకరా వేస్తున్నాడు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన కె.రుషి కొన్నాళ్ల క్రితం విజయవాడకు వలస వచ్చాడు. భవానీపురం మసీదు రోడ్డులోని ఓ అపార్ట్‌మెంట్‌ను అద్దెకు తీసుకున్నాడు. 2011 లో ట్రేడ్ లైసెన్స్‌ను పొంది ప్లాస్టిక్ సరుకులను ఎగుమతి చేయడం మొదలుపెట్టాడు. వన్‌టౌన్, బందరులో తక్కువ ధరకు లభించే ప్లాస్టిక్ సామాన్లను కొనుగోలు చేసి వాటిపై భారత్ మ్యాను ఫాక్చరర్స్ స్టిక్కర్‌ను అతికించ చేస్తాడు. దానిపై ధర రూ.5 ఉంటే రూ.25 స్టిక్కర్ వేస్తాడు. రూ.50 ఉంటే, రూ. 350 స్టిక్కర్ అతికిస్తాడు. తర్వాత పత్రికల్లో క్లాసిఫైడ్స్‌లో "రూపాయి పెట్టుబడి పెట్టండి. కోటీశ్వరులుగా మారండి" అని ప్రకటనలు ఇస్తాడు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన నిరుద్యోగ యువతీ యువకులను రిప్రజెంటేటివ్‌లుగా నియమించుకుంటున్నాడు. ఎన్ని వస్తువులు అమ్మితే అంత కమీషన్ వస్తుందని నమ్మిస్తాడు. వారికి భోజన, వసతి సదుపాయాలు ఏర్పాటు చేస్తాడు. రెండు, మూడు నెలలపాటు వాళ్లతో పని చేయించుకుని తర్వాత మొండి చేయి చూపిస్తాడు. ఇలా ధరలు మార్చేసిన నాశిరకం సరుకులను గుంటూరు, ప్రకాశం, ఖమ్మం, తిరుపతి, నెల్లూరు నగరాల్లో విక్రయించాడు. ఇందుకోసం అక్కడ బ్రాంచ్‌లను తెరిచాడు. పక్కా సమాచారం అందుకున్న విజిలెన్స్ డీఎస్పీ విజయ్‌పాల్, సీఐలు అపర్ణ, నబీ, ఉప వాణిజ్య పన్నుల అధికారి మూర్తి, తూనికలు కొలతల శాఖ అధికారులు సోమవారం తనిఖీలు చేశారు. ఈ సరుకుల విక్రయాల ద్వారా రుషి వారానికి రూ. మూడు లక్షల వరకు లాభాన్ని ఆర్జిస్తున్నాడని గుర్తించారు. అధికారులు సుమారుగా రూ.నాలుగు లక్షల విలువ గల సరుకును సీజ్ చేశారు.



గొడౌన్‌లో సరుకులను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fabulous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.

లింగం : ఏమన్నాడేంటి?

సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.

లింగం : !!!!!!!!

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్‌లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్‌లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టొపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ కాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానుభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.

అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రగ్మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.


పదాలు కనుక్కోండి

w	f	a	k	o	i	x	h	p	k
a	i	b	r	e	l	l	i	m	f
r	z	s	p	i	n	n	i	n	g
t	r	i	c	k	d	l	o	g	q
s	k	s	d	f	p	o	t	k	h

gold
straw
miller
trick
spinning



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్


1. సఆక్తి ▶ ....
2. డిరాబ ▶ ....
3. వియంష ▶ ....
4. క్కువఎ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. HNTU ▶ ....
2. MBOB ▶ ....
3. WODO ▶ ....
4. DETI ▶ ....



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

విరిలో ఉన్నా
కానీ పురిలో లేను

లుప్తంలో ఉన్నా
కానీ గుప్తంలో లేను

వరిలో ఉన్నా
కానీ గిరిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలువ
జంతర్‌మంతర్
1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ
జంబ్లింగ్ వర్డ్స్ :
1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.



అధికారులతో మాట్లాడుతున్న మేయర్ శ్రీధర్

పెండింగ్ పనులు పూర్తి చేయండి

నగర మేయర్ కోనేరు శ్రీధర్

కార్పొరేషన్: నగరంలో నిర్మాణ పనులు నిలిచిపోవడంతో కార్పొరేషన్‌కు వచ్చే ఆదాయానికి గండిపడుతుందని నగర మేయర్ కోనేరు శ్రీధర్ అన్నారు. ఇంజనీరింగ్ పనులపై సోమవారం ఆయన చాంబర్‌లో ఇంజనీర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను పరిశీలించడానికి వెళ్లినప్పుడు వర్క్ ఇన్‌స్పెక్టర్ కనిపించడం లేదని, తప్పనిసరిగా వర్క్ ఇన్‌స్పెక్టర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. గాంధీనగర్ రిజర్వాయర్ వద్ద నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులు ఆగిపోయి నాలుగు నెలలు అయినప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో కార్పొరేషన్ ఆదాయం కోల్పోవలసి వస్తోందన్నారు. జక్కంపూడి, ఆటోనగర్ ఎస్‌టీపీల పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీరు ఆర్. అంకయ్య, ఎస్ఈ జె.వి.రామకృష్ణ పాల్గొన్నారు.

తపాలా శాఖ ప్రత్యేక చర్యలు

- సబ్‌పోస్టాఫీసుల్లో బట్వాడా డెలివరీ తీసుకోవాలి
- విజయవాడ సీనియర్ సూపరింటెండెంట్ సంతోష్‌నేత

వన్‌టౌన్: తపాలా శాఖలో ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్‌లు చేపట్టిన సమ్మె సందర్భంగా సామాన్య ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తపాలా శాఖ ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు విజయవాడ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసు సంతోష్‌నేత ఒక ప్రకటనలో తెలిపారు. సేవింగ్స్ బ్యాంకు, సుకన్యా సమృద్ధి ఖాతా, రికరింగ్ డిపాజిట్ ఖాతా ఉన్నవారు, గ్రామీణ తపాలా జీవిత బీమా ప్రీమియం చెల్లించే వారు తమ సమీపంలోని సబ్‌పోస్టాఫీసులోగాని లేదా హెడ్ పోస్టాఫీసులోగాని జమ చేయవచ్చునని ఆయన తెలియజేశారు. తపాలా శాఖలో ఆన్‌లైన్ వ్యవస్థ ఉన్నందున ఈ సదుపాయం ఉచితంగా వినియోగించుకోవాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన రిజిస్టర్ పోస్ట్, స్పీడ్ పోస్ట్, మనీ ఆర్డర్ లాంటివి పిన్‌కోడ్ ఏరియాలోని సబ్ పోస్టాఫీసును సంప్రదించి తగిన గుర్తింపు పత్రం చూపి బట్వాడ తీసుకోవచ్చునని ఆయన తెలిపారు.

పనులను వేగవంతం చేయండి

నగర కమిషనర్ జె. నివాస్

కార్పొరేషన్: నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తున్న అన్న క్యాంటీన్ పనులను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ జె. నివాస్ అధికారులను ఆదేశించారు. సర్కిల్-3 పరిధిలోని ప్రభుత్వ జనరల్ హాస్పటల్ వద్ద నిర్మిస్తున్న అన్నా క్యాంటిన్ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. సుమారు రూ.రెండు లక్షల అంచనాలతో నిర్మించతలపెడుతున్న క్యాంటిన్ నిర్మాణంపై ఈ సందర్భంలో పలు సూచనలు చేశారు. క్యాంటిన్ వద్ద సుమారు 200 మంది వరకు బఫే పద్ధతిలో అల్పాహారం, భోజనం చేసేందుకు వీలుగా నిర్మాణం చేపట్టాలని సూచించారు. క్యాంటిన్‌ను ఆకర్షణీయంగా, మోడల్ క్యాంటిన్‌గా కనిపించేలా నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ప్రభాకర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

దళిత క్రైస్తవుల శ్మశాన వాటికపై చర్చ

వివాదంలో ఉన్న దళిత క్రైస్తవుల శ్మశానవాటికపై నగరపాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆయన చాంబర్‌లో సోమవారం కమిటీ ప్రతినిధులు, అధికారులతో మాట్లాడి, పలు సూచనలు చేశారు. రామలింగేశ్వరనగర్‌లో ఉన్న రుద్రభూమి హిందూ శ్మశానవాటిక పక్కనే కేటాయించిన దళిత క్రైస్తవుల శ్మశానవాటిక స్థల వివాదం తెలిసిందే. ఈ సమస్య పరిష్కారం నిమిత్తమై ప్రత్యేకంగా చర్చను ఏర్పాటు చేశామని, త్వరలోనే సమస్య పరిష్కరిస్తానని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో దళిత క్రైస్తవ స్మశాన భూమి పరిరక్షణ కమిటీ సభ్యులు ఎం.ప్రవీణ్‌దాస్, 18వ డివిజన్ కార్పొరేటర్ పాల ఝాన్సీలక్ష్మీ, పి. భాగ్యరాజు, విజయవాడ క్రైస్తవసంఘాల ఐక్యవేదిక సభ్యులు పాస్టర్ జి. మేలివజ్రం, సిటీప్లానర్ ఎ. లక్ష్మణరావు, సెంట్రల్ ఏసీపీ సత్యానంద్, ఎస్సై జానకి రామయ్య పాల్గొన్నారు.



అన్న క్యాంటిన్ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ జె.నివాస్

అనుమతి తప్పనిసరి

వినాయకచవితి పందిళ్లపై నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికాధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. పండుగను దృష్టిలో ఉంచుకొని ఉత్సవ నిర్వాహకులు ముందుగా నగరపాలక సంస్థ నుంచి, పోలీసు, ఫైర్ సర్వీసుల నుండి తప్పనిసరిగా అనుమతి పత్రాలు పొందాలని సూచించారు. అలాగే పందిళ్లు ఏర్పాటు చేసేవారు రోడ్లపై తప్పనిసరిగా డబ్బాలు ఏర్పాటు చేసుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

డీఆర్ఎం కార్యాలయం వద్ద

రైల్వే కాంట్రాక్టర్ల ధర్నా

ఆంధ్రజ్యోతి, విజయవాడ

పాత టెండర్లతో జరుగుతున్న పనులపై జీఎస్టీ విధించడాన్ని వ్యతిరేకిస్తూ రైల్వే కాంట్రాక్టర్లు టూల్‌డౌన్ ప్రకటించారు. పనులను నిలిపేసి విజయవాడలోని డీఆర్ఎం (డివిజనల్ రైల్వే మేనేజర్) కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేశారు. జూలై ఒకటో తేదీ నుంచి ఖరారైన పనులకు మాత్రమే జీఎస్టీ వసూలు చేయాలని స్పష్టం చేశారు. అంతకుముందు దక్కించుకున్న టెండర్లపై విధిస్తున్న జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం దిగి వచ్చే వరకు తాము పనులను ప్రారంభించబోమని ప్రకటించారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.



ర్యాలీ నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లు

ఈ కార్యక్రమంలో ఐఆర్ఐపీఏ (ఇండియన్ రైల్వే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్ అసోసియేషన్) ప్రతినిధులు వల్లభనేని రామకృష్ణ, జె.వెంకటేశ్వరరావు, జె.తాండవకృష్ణ, ఎన్.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు



(నిన్నటివి)

టమాటో 38-00, వంకాయ (గులాబీ) 26-00,వంకాయ(గుండ్రం) 22-00, బెండ కాయలు15-00, పచ్చిమిర్చి-సన్నం 18-00, కాకరకాయలు 12-00, బీర నాటు 14-00, క్యాబేజీ 18-00, క్యారెట్ 45-00, దొండకాయలు 20-00, బంగాళా దుంపలు 13-00/10-00, ఉల్లిపాయలు 22-00, గోరుచిక్కుళ్ళు 20-00, దోస 10-00, సొరపెద్ద/చిన్న 8-00/7-00, పొట్ల 12-00 /10-00, అరటికి 8-00/7-00, చిక్కుళ్లు నాటు 38-00, చిక్కుళ్లు హైబ్రిడ్ 28-00, చామదుంప 25-00, మునగ పెద్దది/ చిన్నది 6-00/5-00, ఆకుకూరలు 2-00, కంద కేజీ 25-00, బీట్‌రూట్ 22-00, కాప్సికం 47-00, కీర దోస 20-00, ఫ్రెంచ్ బీన్స్ 58-00, ఆ కాకర-120, పెండలం- 20, నిమ్మకాయలు డజను 14-00/12-00, బొప్పాయి 22-00, కొత్తిమీర కట్ట 10-00/5-00, పొదీన 3-00/ 7-00, ముల్లంగిదుంప (ఒకటికి)8-00

గరుడ, ఇంద్ర బస్సు రిజర్వేషన్



విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లు ఆర్టీసీ సర్వీసులు

సర్వీసు	సమయం	బస్సు	22	23	24	25
35105	ఉ.04.30	(మియాపూర్,గ)	43	42	45	47
3565	ఉ.05.30	(మియాపూర్,గ)	46	38	47	47
3567	ఉ.06.30	(మియాపూర్,గ+)	41	42	46	47
3581	ఉ.07.30	(బీహెచ్ఈఎల్,గ)	43	45	46	47
3657	ఉ.10.30	(మియాపూర్,గ)	46	40	44	46
3858	ఉ.11.30	(ఆర్‌జీఐఎ-గరుడ)	32	22	31	38
3559	మ.13.00	(ఏఎస్‌రావు,గ)	39	37	39	39
3571	మ.13.30	(బీహెచ్ఈఎల్)	41	43	39	41
35117	మ.14.15	(ఆర్‌జీఐఏ,గ)	38	37	27	37
3583	మ.14.30	(మియాపూర్,గ+)	42	44	39	47
3886	మ.15.00	(ఆర్‌జీఐఎపి,గ)	27	30	29	38
3573	మ.15.30	(మియాపూర్,గ+)	46	47	38	42
3585	సా.4.30	(మియాపూర్,గ)	43	43	29	47
35133	సా.5.00	(మియాపూర్,గ)	46	45	37	46
35135	సా.05.30	(మియాపూర్,గ)	40	45	37	45
35085	సా.06.30	(మియాపూర్,గ)	45	45	38	47
35189	రా.9.00	(ఆర్‌జీఐ,గ)	23	33	40	22
35155	రా.10.00	(మియాపూర్,గ)	22	22	22	21
35179	రా.10.00	(ఆర్‌జీఐ, ఏపీ,వె)	16	17	17	16
3938	రా.10.00	(మధురవాడ,గ)	38	33	13	36
9377	రా.11.15	(మియాపూర్,గ)	39	38	38	39
3575	రా.10.15	(మియాపూర్,ఏసీ)	47	35	39	45
3599	రా.10.45	(మియాపూర్,గ)	46	44	45	46
3633	రా.10.30	(మియాపూర్,గ+)	38	45	42	47
3579	రా.10.45	(ఏఎస్‌రావు, గ)	37	35	34	37
3838	రా.11.00	(మియాపూర్,గ+)	46	46	44	46
3569	రా.11.15	(మియాపూర్,గ)	35	37	33	38
3545	రా.11.30	(బీహెచ్ఈఎల్)	41	43	39	45
3872	సా.5.00	(బెంగళూర్, గ)	30	25	23	37
3874	సా.6.00	(బెంగళూర్, గ)	37	34	16	37
35115	రా.8.30	(వీజేఏ-సీఎన్ఐ,గ)	34	35	35	37
3918	రా.9.30	(వీజేఏ-సీఎన్ఐ, గ)	31	36	00	35
3876	రా.8.00	(కుప్పం, గ)	29	25	17	37
47140	రా.10.00	(తిరుపతి,ఏసీ)	46	43	36	46
47138	రా.10.30	(తిరుపతి,ఏసీ)	40	45	29	43
35103	రా.10.30	(విశాఖ, ఇంద్ర)	33	34	35	37
6058	రా.9.45	(కడప ఇంద్ర)	33	21	04	00
6727	రా.6.15	(విజయ-ఏటీపీ)	34	34	00	32

వివరాలకు ఫోన్ : 0866- 2523928లో సంప్రదించవచ్చు

అంతా వైటే..

పింక్ పది శాతమే!

● 12.40 లక్షల కుటుంబాలకు తెల్లకార్డులు ● బీపీఎల్‌కు ఎగువున లక్షా 63 వేల కుటుంబాలు!

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

రాష్ట్రంలోనే సుసంపన్నమైన జిల్లాగా కృష్ణాకు పేరుంది. కాని ఈ జిల్లాలో అందరూ పేదలే కనిపిస్తున్నారు. జిల్లాలో 14.03 లక్షల కుటుంబాలు ఉండగా వీటిలో 12.40 లక్షల కుటుంబాలు దారిద్ర్య రేఖకు (బీపీఎల్) దిగువన ఉన్నాయి. జిల్లా పౌరసరఫరాల శాఖ వెల్లడిస్తున్న ఈ లెక్కలు విస్మయాన్ని కలిగిస్తున్నాయి. పదేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వంలో విచ్చలవిడిగా తెలుపు కార్డులు పంపిణీ చేశారు. ప్రభుత్వ పింఛనుతో పాటు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం కోసం అప్పట్లో అందరికీ తెల్లకార్డులు అవసరం అయ్యాయి. ఇప్పటికీ ప్రభుత్వ పథకం ఏది కేటాయించాలన్నా తెల్లరేషన్ కార్డునే ప్రామాణికంగా తీసుకుంటారు. దీంతో ఆ కార్డుకు ఎంతో ప్రాధాన్యత ఏర్పడింది. అర్హులతో పాటు అనర్హులు ఈ కార్డులు పొందారు. తెల్ల రేషన్‌కార్డు ఉన్న కుటుంబాన్ని దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్టు అంచనా వేస్తారు. గ్రామీణ ప్రాంతంలో సంవత్సరం ఆదాయం 65 వేల రూపాయలు ఉన్న వారికి, అర్బన్‌లో 70 వేల ఆదాయం గల కుటుంబాలకు తెల్ల రేషన్‌కార్డులు పంపిణీ చేస్తారు. ఈ కార్డు ద్వారా నిత్యావసరాలు పొందడంతో పాటు, పింఛన్లు, కార్పొరేట్ వైద్య సదుపాయం, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతారు. ఇవన్నీ నిజమైన పేదలకు సమకూరితే తప్పులేదు. కానీ అందుకు భిన్నంగా జరుగుతోంది. పింఛను సదుపాయం డబ్బున్నవారూ పింఛన్లు పొందుతున్నారు. సబ్సిడీపై బియ్యం, నిత్యావసరాలు పొందుతున్నారు. ఈ రకంగా సబ్సిడీ పక్కాగా పక్కదారి పడుతోంది.

ఆధార్ అనుసంధానంతో అడ్డుకట్ట...

కొత్తగా తెల్ల కార్డు జారీ చేయాలంటే ఆధార్ నెంబర్లు పరిగణలోకి తీసుకుంటున్నారు. దీంతో అక్రమాలకు కొంతమేర అడ్డుకట్ట పడుతోంది. ఫలితంగా అనేక మంది బీపీఎల్‌కు ఎగువున కనిపిస్తున్నారు.

ప్రస్తుతం జిల్లాలో తెల్లకార్డులు 12.40 లక్షలుండగా ప్రతి నెలా 18,500 మెట్రిక్ టన్నుల బియ్యం కిలో రూపాయికి పంపిణీ చేస్తున్నారు. ఈ బియ్యంలో మూడొంతులు నల్లబజారుకు తరలి పోతున్నాయి. ఇప్పటికైనా దీనిని కట్టడి చేయాలనే అభిప్రాయంతో ఆధార్ అనుసంధానం చేస్తున్నారు. దీంతో ఇన్‌కంటాక్స్ చెల్లించే వారు, కారు (ఫోర్‌వీలర్) ఉంటే, లేదా రెండున్నర ఎకరాల భూమి ఉన్నా, నెలకు నాలుగువేల రూపాయల కరెంట్ బిల్లు చెల్లిస్తున్నా అలాంటి వారిని తెల్లకార్డు పొందడానికి అనర్హులుగా గుర్తిస్తున్నారు. ఇవన్నీ ఆధార్ లింక్‌తో ఇట్టే బయటకు వస్తున్నాయి.

డిక్లరేషన్ అడుగుతున్నాం

నాగేశ్వరరావు, డీఎస్‌వో

కిలో రూపాయి బియ్యం బ్లాక్ మార్కెట్ జరుగుతున్న విషయం ప్రభుత్వం గుర్తించింది. దానిని అరికట్టడానికి చర్యలు తీసుకుంటుంది. దానిలో భాగంగానే రేషన్ బియ్యం తినని వారు ఒక డిక్లరేషన్ ఇస్తే సరిపోతుంది. బియ్యం వద్దని డిక్లరేషన్ ఇచ్చే వారికి తెల్లకార్డు తొలగించం. పింఛను, సంక్షేమపథకాలకు కార్డు వాడుకోవచ్చు.

90 శాతం పేదలే!

జిల్లాలో 90 శాతం మందికి తెల్ల రేషన్‌కార్డులు ఉండటం ఇందుకు నిదర్శనం. ఈ లెక్కల ప్రకారం జిల్లాలో ఉన్న 14.03 లక్షల కుటుంబాలలో 12.40 లక్షల కుటుంబాలు దారిద్ర్యరేఖకు దిగువన ఉండగా మిగిలిన లక్షా 63వేల కుటుంబాలు మాత్రమే బీపీఎల్‌కు ఎగువన ఉన్నాయి. తెల్లరేషన్‌కార్డులు గల 12.40 లక్షల కుటుంబాలు పేద కుటుంబాలని నిర్ధారించడానికి ఆస్కారం కానరావడం లేదు. అపార్ట్‌మెంట్లలో నివాసం ఉంటున్న వారు, కార్లు, బంగ్లాలు గల వారు జిల్లాలో తెల్లరేషన్ కార్డుదారులుగా ఉండటం గమనార్హం. వీరంతా కలసి 90 శాతం.. అంతా పేదలుగా కనిపిస్తున్నారు.

India's largest trade partner?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on.....**
   1) 27 August 2017 2) 28 August 2017
   3) 29 August 2017 4) 30 August 2017
   5) 31 August 2017
2. **Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?**
   1) Uhuru Kenyatta
   2) Muhammadu Buhari 3) Jacob Zuma
   4) Robert Mugabe 5) None of these
3. **Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?**
   1) Switzerland 2) South Sudan
   3) South Africa 4) Saudi Arabia
   5) Germany
4. **Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?**
   1) India and USA 2) India and UK
   3) India and Russia 4) India and China
   5) India and Japan
5. **Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ......**
   1) Jamaica 2) Kenya 3) Zimbabwe
   4) Brazil 5) None of these
6. **Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?**
   1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
   3) Hamid Ansari 4) Sumitra Mahajan
   5) None of the above
7. **Which of the following lines forms border between North Korea and South Korea?**
   1) 18th Parallel north
   2) 28th Parallel north
   3) 38th Parallel north
   4) 48th Parallel north
   5) None of the above
8. **Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?**
   1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
   2) The Headquarters of AIIB is in Beijing, China.
   3) Jin Liqun (China) is currently President of AIIB.
   4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
   5) All of the above
9. **Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?**
   1) State Bank of India
   2) Punjab National Bank
   3) Corporation Bank
   4) Bank of India 5) None of these
10. **The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the ....**
    1) World Bank
    2) International Monetary Fund
    3) World Trade Organisation
    4) SAARC 5) None of these
11. **Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?**
    1) Vijender Singh 2) Manoj Kumar
    3) Jitender Kumar 4) Gurcharan Singh
    5) None of these
12. **Match the following?**

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. **The 75th anniversary of the Quit India Movement was observed across the country on ......**
    1) 7th August 2017 2) 8th August 2017
    3) 9th August 2017 4) 10th August 2017
    5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

14. **The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..**
    1) Manila, Philippines
    2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
    4) Phnom Penh, Cambodia
    5) None of these
15. **Find the Arundhati Roy's first novel?**
    1) The God of Small Things
    2) The End of Imagination
    3) The Cost of Living
    4) The Greater Common Good
    5) The Algebra of Infinite Justice
16. **Usain Bolt, greatest sprinter, belongs to .....**
    1) South Africa 2) South Sudan
    3) South Korea 4) Sierra Leone
    5) None of these
17. **World's largest Crude Oil importer?**
    1) China 2) USA 3) India 4) Japan
    5) None of these
18. **World's largest Crude Oil exporter?**
    1) Saudi Arabia 2) Russia 3) Iraq
    4) Canada 5) None of these
19. **India's largest trade partner?**
    1) China 2) USA 3) UAE
    4) Saudi Arabia 5) None of these
20. **NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?**
    1) Andhra Pragathi Grameena Bank
    2) Karnataka Vikas Grameena Bank
    3) Telangana Grameena Bank
    4) Kaveri Grameena Bank
    5) None of these
21. **Who is the author of book "The Adivasi Will Not Dance"?**
    1) Arundhati Roy
    2) Hansda Sowvendra Shekhar
    3) Chetan Bhagat 4) Amitav Ghosh
    5) None of these
22. **Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?**
    1) Karnataka 2) Assam 3) Kerala
    4) Tamil Nadu 5) None of these
23. **Who is the Union Minister for Environment, Forests and Climate Change?**
    1) Suresh Prabhu 2) Prakash Javadekar
    3) Harsh Vardhan
    4) Thawar Chand Gehlot
    5) Radha Mohan Singh
24. **India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?**
    1) 27,312 2) 37,312 3) 47,312
    4) 57,312 5) None of these
25. **What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?**
    1) Project Elephant
    2) Project Heritage Animal
    3) Project Gaja Raja 4) Gaj Yatra
    5) None of these
26. **Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?**
    1) Andhra Pragathi Grameena Bank
    2) Prathama Bank
    3) Allahabad UP Gramin Bank
    4) Maharashtra Gramin Bank
    5) Kerala Gramin Bank
27. **Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?**
    1) North America
    2) South America
    3) Africa 4) Asia 5) None of these
28. **McMohan Line represents boundary between which following two countries?**
    1) India and Afghanistan
    2) India and Pakistan 3) India and China
    4) India and Bangladesh 5) None of these
29. **Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?**
    1) Walmart 2) State Grid
    3) Sinopec Group
    4) China National Petroleum
    5) Toyota Motors
30. **How many Indian companies listed in Fortune Global 500 companies list?**
    1) 6 2) 7 3) 8 4) 9 5) None of these
31. **SBI's rank in the Fortune Global 500 companies list?**
    1) 117 2) 217 3) 317 4) 417
    5) None of these
32. **Match the following?**

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. **First bank to introduce ATM in India was HSBC in...**
    1) 1957 2) 1967 3) 1977 4) 1987
    5) None of these

Answers

1) 2	6) 1	11) 1	16) 5	22) 1	28) 3
2) 1	7) 3	12) 4	17) 1	23) 3	29) 1
3) 5	8) 5	13) 3	18) 1	24) 1	30) 2
4) 3	9) 2	14) 1	19) 1	25) 4	31) 2
5) 1	10) 1	15) 1	20) 2	26) 5	32) 5
			21) 2	27) 2	33) 4

ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42
- **కంటెంట్ ఆడిటర్**

ఖాళీలు: 1
అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ఐ/ పిటిఐ/ యుఎన్ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.
- **సీనియర్ మానిటర్**

ఖాళీలు: 3
అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.
- **మానిటర్**

ఖాళీలు: 38
అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సెల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.
విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్/ ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.
సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17
పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్
పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23
వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజెటిఎస్ఎయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజెటిఎస్ఎయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 224
విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?


విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు
2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω
3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3
4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω
5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్థ వాహకాలు
6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు
7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్
8. 1 KWH విలువ =
ఎ) 36×10^{5} J బి) 36×10^{5} ev
సి) 36×10^{6} J డి) 36×10^{3} J
9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω . అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8
10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C
11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్
12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన
13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ
14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు
15. పాస్ఫర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం తక్కువ
16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం
17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^{4} T బి) 10^{3} T సి) 10^{2} T డి) 10T
18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు
19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది
20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు
21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0 H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$
22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.
23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2
24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.
26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం
27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు
28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω
29. మానవుని నిరోధం సుమారు --------
ఎ) 10^{2} Ω బి) 10^{4} Ω సి) 10^{5} Ω డి) 10^{6} Ω
30. ఒక అర్థ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు
31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω
32. శక్మాంతరాన్ని ------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్
33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్
34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం
35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి
36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్
37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు
38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం
39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో
40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం
41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ
42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
సి) $w = i^2 Rt$ డి) $w = i^2 t/R$
43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) $p = vi$ బి) $p = v^2/R$
సి) $p = i^2 R$ డి) పైవన్నీ
44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v
45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను
46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) $Q = mst$ బి) $Q = ms/t$
సి) $Q = m/st$ డి) $Q = ms$
47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్
48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది
49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు
50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**‌నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యుమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

వెలుగు ఫలాలు



● పేదరిక నిర్మూలనకు పండ్ల తోటల పెంపకం
● పెట్టుబడి లేకుండా పెంచే అవకాశం
● జిల్లాలో 1500 ఎకరాల్లో ● మూడేళ్లపాటు ఇన్‌పుట్స్

ఆంధ్రజ్యోతి, విజయవాడ : సన్న, చిన్నకారు రైతులు తమ భూమిలో రూపాయి పెట్టుబడి లేకుండా ఫల సాయం పొందవచ్చు. జిల్లాలో పేదరిక నిర్మూలనకు వెలుగు ప్రాజెక్ట్ ద్వారా పండ్లతోటల పెంపకాన్ని ఇటీవలే ప్రారంభించారు. వెలుగు ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో 50వేలు, జిల్లాలో 1500 ఎకరాల్లో పెంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్), మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, వెలుగు సంస్థ ల సంయుక్త ఆధ్వర్యంలో తోటల అభివృద్ధిపై పర్యవేక్షణ జరుగుతుంది. అన్ని జిల్లాల కంటే తక్కువగా కృష్ణాజిల్లాలో పండ్లతోటల పెంపకానికి కేటాయించారని, లక్ష్యాన్ని సాధిస్తామని అధికారులు చెబుతున్నారు.

ఏ యే పండ్ల తోటలు పెంచితే మంచి ఫలితాలు వస్తాయన్న దానిపై ముందుగా ఎంపిక చేసిన పొలంలో భూసార పరీక్షలు చేయిస్తారు. నీరు నిలువని సారవంతమైన భూమి పెంపకానికి అనుకూలం. రాతిపొర నేలలు పనికిరావు. ఈ దృష్ట్యా పరీక్షలు చేయించి సర్టిఫికెట్ తీసుకోవాలి. ఆ సర్టిఫికెట్ ఆధారంగా అనుకూలమైన పండ్ల మొక్కలు ఎంచుకోవాలి.

గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు గుర్తించిన నర్సరీలోనే మొక్కలను తీసుకోవాలి. రెండునుంచి రెండున్నరేళ్ల వయస్సు ఉన్న మొక్కలు మాత్రమే నాటాలి. మొక్కలకు అయిన వ్యయాన్ని నేరుగా రైతు ఖాతాకు గానీ, నర్సరీ ఖాతాకు గానీ జమ చేస్తారు. పొలం దున్నుకున్నందుకు రైతుకు ఏడాదికి వెయ్యి, లేదా ఏక మొత్తంగా రెండు వేల ఇస్తారు. మొక్కలు నాటేందుకు నిపుణుల సూచనలు పాటించాలి. నాటిన తరువాత వాటి ఎదుగుదలకు ఎరువులు వాడాలి. దానికి ఒక్కో మొక్కకు ఒకసారికి రూ.12.50 చొప్పున మొత్తంగా ఏడాదికి రెండుసార్లకు గాను రూ.25 ఇస్తారు. ఇలా మూడేళ్లు ఎరువులకు డబ్బులిస్తారు. వర్మీకంపోస్ట్ మాత్రమే వాడాలి.



రసాయనిక ఎరువులు వాడకూడదు. మొక్కలు పడిపోకుండా ఊతం ఏర్పాటు చేసేందుకు ఒక్కోమొక్కకు రూ.7.23 చెల్లిస్తారు.

వర్షాధార భూముల్లోని మొక్కలకు ఏడాదికి 40సార్లు నీరు పెట్టాలి. తడులు పెట్టడం కోసం మొక్కకు రూ.4.25 చెల్లిస్తారు. డ్రిప్ కింద సాగు చేసే పొలాల్లో మాత్రం మొదటి ఏడాదికి సంబంధించి 40 సార్లు వరకే డబ్బు చెల్లిస్తారు.



ఏయే పండ్ల తోటలు వేసుకోవచ్చు

మామిడి, జీడిమామిడి, బత్తాయి, నిమ్మ, జామ, సపోటా, కొబ్బరి, అయిల్‌ఫామ్, నేరేడు, చింత పండు, పెదరేగి పండ్ల మొక్కలతోపాటు, గట్ల వెంట సీతాఫలం కూడా వేసుకోవచ్చు. మామిడి మొక్కలయితే ఎకరాకు 70, నేరేడు 40, కొబ్బరి 60, జామ 110 మొక్కలు నాటాలి. ఇలా అన్ని మొక్కలకు సంబంధించి నిపుణులు సూచించారు. వాటికి వచ్చే ప్రతిఫలం కూడా వేర్వేరుగా ఉంటుంది. ఉదాహరణకు జామకు ఎకరాకు మూడేళ్లకు రూ.1,05,845, అదే వర్షాధారమయితే రూ.1,32,062 ఆదాయం వస్తుంది. ఇలా ప్రతి పండ్ల మొక్కలకు సంబంధించి మాగాణి, వర్షాధార భూముల్లో ఎంత ఆదాయం వస్తుందన్న దానిపై అధికారులు అవగాహన కల్పిస్తారు.

ఎంపిక ఇలా...

- లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వ మార్గదర్శకాలు అమలు చేస్తారు. ఉపాధి హామీ జాబ్‌కార్డు కలిగి ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులకు కనీసం 50సెంట్ల నుంచి గరిష్ఠంగా ఐదెకరాల భూమి ఉండాలి. మెట్ట అయితే 5, మాగాణయితే 2.5 ఎకరాలుండాలి.
- రేషన్ కార్డు, జాబ్‌కార్డు, పట్టాదారు పుస్తకం, మీసేవా ద్వారా పొందిన 1బి, ఆర్వోఆర్, నీటి, విద్యుత్ సౌకర్యం వంటి వివరాలతో సహా దరఖాస్తులను మండలంలోని అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారికి అందజేయాలి.

పర్యవేక్షణ ఖర్చూ ఇస్తారు...

నాటిన మొక్కల్లో కనీసం 75శాతం బతికేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అధికారులు పరిశీలించినప్పుడు 75 శాతంపైగా బతికి ఉంటే పర్యవేక్షణకు మొదటి ఏడు నెలలకు గరిష్ఠంగా నెలకు రూ.2814 చొప్పున, తరువాత రెండు, మూడేళ్లలో 24 నెలలకు నెలకు రూ.1641 చొప్పున చెల్లిస్తారు. జాబ్ కార్డులోని కుటుంబ సభ్యుల పేరిట మాత్రమే రోజువారీ కూలీ కింద రోజుకు రూ.197 చొప్పున వంద రోజులు మించకుండా చెల్లిస్తారు.

అంతర్ పంటలూ వేసుకోవచ్చు...

నేలకోత తగ్గడానికి, కలుపు నివారణకు మొక్కల మధ్య అంతర్ పంటలు కూడా వేసుకోవచ్చు. ఎక్కువ ఎత్తు పెరిగి, భూసారాన్ని లాగివేసే అంతర్ పంటలు వేయకూడదు. కూరగాయలు, పూలు, పసుపు పంటలు వేసుకోవచ్చు, వేరుశనగ, పెసర, మినుము, అలసంద, ఉలవ పంటలు వేసుకుంటే అదనపు ఆదాయం వస్తుంది. ఈ పంటలు వేయడానికి రెండేళ్లపాటు ఏడాదికి వెయ్యి రూపాయలు చెల్లిస్తారు. తోటలో నేమ్ బోర్డు పెట్టడానికి రూ.750 కూడా చెల్లిస్తారు.

ఖరీఫ్‌కు పుష్కలంగా సాగునీరు

● ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు

గుడ్లవల్లేరు : కృష్ణా డెల్టాలో ఖరీఫ్ సాగుకు నీటి కొరత లేదని, పుష్కలంగా ఉందని ఇరిగేషన్ ఎస్ఈ కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. గుడ్లవల్లేరులో బంటుమిల్లి లాకుల వద్ద నీటి ప్రవాహాన్ని, రికార్డులను సోమవారం రాత్రి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది కృష్ణాడెల్టాలో 5.61 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగుకుగాను ఇప్పటివరకు 4.80 లక్షల ఎకరాల్లో వరినాట్లు పూర్తయ్యాయన్నారు. ఈనెల 26లోపు నూరుశాతం పూర్తవుతాయన్నారు. మునేరు నుంచి వరద నీరు ఐదువేల క్యూసెక్కులు వచ్చిందని, కీసర వద్ద 11 వేల క్యూసెక్కులు నీటి ప్రవాహం ఉందని వివరించారు. పట్టిసీమ నుంచి 7,200 క్యూసెక్కుల గోదావరి జలాలు తీసు కుంటున్నట్టు ఆయన చెప్పారు. 2015 నుంచి ఇప్పటివరకు పట్టిసీమ ద్వారా 98 టీఎంసీల నీరు తీసుకున్నామన్నారు. వరద నీరు కృష్ణాబ్యారేజీ వద్ద సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు 11.7 అడుగుల మట్టానికి చేరుకుందన్నారు. తూర్పు కృష్ణా డెల్టాకు 15,035 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామనీ, కేఈబీ కెనాల్‌కు 1507 క్యూసెక్కులు, బందరుకాల్వకు 1412, ఏలూరు కాల్వకు 1204, రైవస్ కాల్వకు 3,910, కేడబ్ల్యూఎస్‌కు 6,752 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నామన్నారు. ఇవికాక పులిచింతలలో మూడు టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగునీటికి ఎటువంటి ఇబ్బంది ఉండద న్నారు. బంటుమిల్లి కెనాల్‌కు 700 క్యూసెక్కులు విడు దల చేస్తున్నామని, నీటిని ఉపయోగించుకొని త్వరిత గతిన వరినాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. సమావేశంలో జేఈ సిద్ధార్థ, ఉదయ భాస్కర్ పాల్గొన్నారు.


లాకుల వద్ద రికార్డులు పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు

ఉప రాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్లు

● కలెక్టర్ లక్ష్మీకాంతం

విజయవాడ : భారత ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు ఈనెల 27న ఆత్కూరులో జరగనున్న మెగా మెడికల్ క్యాంపులో వెంకయ్య పాల్గొంటారని, అందులో భాగంగా ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధికారులను ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ గన్నవరం విమానాశ్రయం నుంచి రాష్ట్ర అతిధిగృహానికి ఆయన చేరుకునే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ, మున్సిపల్, ప్రొటోకాల్‌తోపాటు విద్యుత్, ఆర్ అండ్ బీ, పోలీస్, సమాచార, రవాణా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఉప రాష్ట్రపతి పర్యటనకు మూడు హెలీప్యాడ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో నగర కమిషనర్ జె.నివాస్, ఆర్డీవో హరీష్, డీసీపీ బ్రహ్మానందరెడ్డి, ట్రాన్స్‌కో డీఈ ఎ.మురళిమోహన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు బ్యాంకుల సమ్మె

ఆంధ్రజ్యోతి, విజయవాడ : ప్రైవేటీకరణ ప్రయత్నాలు నిలుపుదల చేయాలని, ఇతర డిమాండ్లతో మంగళవారం బ్యాంకులు సమ్మె పాటిస్తున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ నేతలు పేర్కొన్నారు.

విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాన్ఫడరేషన్ ఆఫ్ బ్యాంకు ఆఫీసర్ల సంఘం నేత మోహన్, ఆల్ ఇండియా బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ నేతలు హనుమంతరావు, కె.ఎస్.రావు, బ్యాంకు ఆఫీసర్ల సంఘం నేత శ్యామ్‌బాబు, బ్యాంకు ఆఫీసర్ల ఫెడరేషన్ నేత ఆర్.అజయ్‌కుమార్ తదితరులు మాట్లాడారు.

మొత్తంగా 17 డిమాండ్లతో ఉద్యోగ సంఘాలు సమ్మెలో పాల్గొంటున్నట్లు వివరించారు. గాంధీనగర్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వద్ద మంగళవారం ఉదయం 9.30 గంటలకు ఉద్యోగుల నిరసన ధర్నా జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నేతలు గోడ పత్రికను ఆవిష్కరించారు.

జిల్లా వ్యవసాయ శాఖకు సీఎం ప్రశంస

విజయవాడ : జిల్లా వ్యవసాయ రంగంలో సాధిస్తున్న ప్రగతికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ శాఖను ప్రశంసించినట్లు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యాప్తంగా మూడు లక్షల హెక్టారుల్లో వరినాట్లు వేసినట్లు వివరించారు. ఇతర జిల్లాల కంటే ముందుగా నాట్ల ప్రక్రియ పూర్తి చేయడం పట్ల జిల్లా అధికార యంత్రాగాన్ని ముఖ్యమంత్రి అభినందిచినట్లు పేర్కొన్నారు.


గిరిజన ఐక్య వేదిక నాయకుల సంఘీభావం

ఎస్సీల మాదిరే సీట్లు కేటాయించాలి

● రాష్ట్ర గిరిజన సంఘాల అధ్యక్షుడు రవి

గాంధీనగర్ : ఎస్సీ వర్గాలకు రాజకీయంగా ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు కేటాయించిన విధంగానే జిల్లా యూనిట్‌గా తీసుకుని ఎస్టీలకు కూడా సీట్లు కేటాయించాలని రాష్ట్ర గిరిజన సంఘాల అధ్యక్షుడు పాలకీర్తి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రెస్‌క్లబ్‌లో సోమవారం గిరిజన సంఘాల జేఏసీ కార్యవర్గ కమిటీ ఎన్నిక జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయన మాట్లాడుతూ బోగస్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు చేస్తున్న ఎస్టీలను గుర్తించి, చర్యలు చేపడతామని హెచ్చరించారు.

మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులకు ఎమ్మెల్సీ, రాజ్యసభ, జడ్పీ ఛైర్మన్‌లు, నామినేటెడ్ పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కొత్త కార్యవర్గంలో వర్కింగ్ ప్రెసిడెంట్, ట్రెజరర్‌గా ఎం.శివనాయక్, వైస్ ప్రెసిడెంట్‌గా ఇట్టా బాబురావు, దావీదు, ప్రధాన కార్యదర్శిగా పరమేష్ ఎన్నికయ్యారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సినిమా గైడ్

అలంకార్	ఆన్‌బెలి
అన్నపూర్ణ	నేనేరాజు నేనేమంత్రి
అప్సర	జయ జానకి నాయక
శ్రీదుర్గాకళామందిర్	చంటి
జయరామ్	నక్షత్రం
కళ్యాణచక్రవర్తి	దండుపాళ్యం-2
కపర్థి	ఫిదా
నవరంగ్	ఆన్‌బెలి
నీలిమ	జయ జానకి నాయక
రాజ్	ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి
రామ్‌గోపాల్	ఆనందోబ్రహ్మ
రాజకుమారి	ఆనందోబ్రహ్మ
రాఘవేంద్ర	ఆనందోబ్రహ్మ
స్వర్ణప్యాలెస్	ప్రతిక్షణం
శకుంతల	నిన్నుకోరి
శైలజ	లై
శ్రీనివాసమహల్	నేనేరాజు నేనేమంత్రి
స్వాతి	ఆనందోబ్రహ్మ
సౌమ్య	జయ జానకి నాయక
వెంకటేశ్వరప్యాలెస్	ఆనందోబ్రహ్మ
వెంకటస్వర్ణ ప్యాలెస్	దర్శకుడు
యువరాజ్	ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనే మంత్రి

పాయకాపురం

రవీంద్ర సినిమాస్ - ఆనందోబ్రహ్మ, నేనే రాజు నేనే మంత్రి, జయ జానకి నాయక

స్వర్ణలక్ష్మి	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వరడీలక్స్	ప్రతిక్షణం

పటమట

దుర్గామహల్	నేనేరాజు నేనేమంత్రి
రామకృష్ణ	లై
వినాయక్	జయ జానకి నాయక
విజయలక్ష్మి (కానూరు)	జయ జానకి నాయక

పోరంకి

బాలాజీ సినీవిల్లా	ఆనందోబ్రహ్మ
వెంకటకృష్ణ	నేనేరాజు నేనేమంత్రి
శ్రీనివాస	జయ జానకి నాయక

కంకిపాడు

శ్రీవిజయలక్ష్మి	ఆనందోబ్రహ్మ
శ్రీచంద్ర	జయ జానకి నాయక
శ్రీరామచంద్ర	నేనేరాజు నేనేమంత్రి

గన్నవరం

శాంతి	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వర	నేనేరాజు నేనేమంత్రి

ఇబ్రహీంపట్నం

బాలాజీ	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వరడీలక్స్	నేనేరాజునేనేమంత్రి
శివకృష్ణ(కొండపల్లి)	జయ జానకి నాయక

ఊర్వశి ఐనాక్స్: ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, జయ జానకి నాయక, లై, ఆన్‌బెల్

మీరజ్ సినిమాస్: ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, ఆన్ బెల్, జయ జానకి నాయక

వైస్క్రీన్స్: ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై

పీవీఆర్ సినిమాస్: ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, ఆన్ బెల్, ఫిదా

క్యాపిటల్ సినిమాస్: ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, ఆన్ బెల్, ఫిదా, టాయ్‌లెట్, డన్‌కిర్క్, విక్టరీ హౌస్

ఎల్ఈపీఎల్ఐనాక్స్: ఆనందోబ్రహ్మ, జయ జానకి నాయక, నేనేరాజు నేనేమంత్రి, లై, ఆన్ బెల్, ఫిదా

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)		వెన్‌కాబ్ (రూపాయల్లో)	
బ్రాయిలర్ బర్డ్	95, 103, 114	ఫారం ధర	88
చికెన్ విత్ స్కిన్	184	రిటైల్ ధర	103
చికెన్ స్కిన్‌లెస్	194	చికెన్ విత్ స్కిన్	144
		చికెన్ స్కిన్‌లెస్	170

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.59

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.2,99,000
బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా)	రూ.27,750
వెండి (కిలో)	రూ.40,200
వెండి (10 గ్రా)	రూ.402

ఇగ్నోలో దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

వన్‌టౌన్: ఇగ్నోలో 2017 జూలై సెమిస్టర్‌కు జరుగుతున్న ప్రవేశాలకు, సర్టిఫికెట్ ప్రోగ్రాంలు తప్ప ఇతర అన్ని ప్రోగ్రామ్‌లకు ఈ నెల 28వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పూర్తి చేయవచ్చునని ఇగ్నో విజయవాడ ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డాక్టర్ దోనేపూడి రామాంజనేయశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు డిప్లమో, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లు, ప్రస్తుతం అందుబాటులో ఉన్న పలు ప్రోగ్రామ్‌లకు దరఖాస్తులు పంపవచ్చునన్నారు. అడ్మిషన్ ఫారాలు విద్యార్థులు తమకు దగ్గరలో ఉన్న ఇగ్నో స్టడీ సెంటర్ల నుంచి గాని విజయవాడ ప్రాంతీయ కేంద్రం నుంచి గాని పొందవచ్చునని తెలియజేశారు. వివరాలకు కొత్తపేట హిందూ హైస్కూల్ ప్రాంగణంలో ఉన్న ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో స్వయంగా గాని, 0866-2565253, 2565959 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని శర్మ కోరారు.

ఉపాధ్యాయులకు అర్ధజీతపు సెలవు ఎన్‌క్యాష్‌మెంట్ ఉత్తర్వులు

విజయవాడ సెంట్రల్: జిల్లా , మండల పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు అర్ధజీతపు సెలవు ఎన్‌క్యాష్‌మెంట్‌ను అనుమతిస్తూ సోమవారం ప్రత్యేక కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ ఉత్తర్వులను అనుసరించి రిటైర్మెంట్ అనంతరం ఎరండ్‌లీవ్, అర్ధజీతపు సెలవు కలిపి 300 రోజులకు ఎన్‌క్యాష్ చేసుకోవచ్చు. 9వ పీఆర్సీ సిఫార్సుల మేరకు అనుమతించిన ఈ రాయితీని ప్రభుత్వం ఉపాధ్యాయులకు నిలుపుదల చేసింది. సంఘాల విజ్ఞప్తి మేరకు 10వ పీఆర్సీ తిరిగి వీరందరికీ అర్ధజీతపు సెలవు ఎన్‌క్యాష్‌మెంట్ సదుపాయం వర్తింప చేయాలని సిఫార్సు చేసింది. ఉత్తర్వుల పట్ల యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐ. వెంకటేశ్వరరావు, పి. బాబురెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు.

సిటీ డైరీ

ఆధ్యాత్మికం
విషయం: శృంగేరీ శారదా పీఠం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు
సమయం: ఉదయం 8 గంటలకు
వేదిక: శివరామకృష్ణ క్షేత్రం

ధర్నా
విషయం: బ్యాంకు ఉద్యోగుల ధర్నా
సమయం: ఉదయం 9.30 గంటలకు
వేదిక: ఎస్‌బీఐ, గాంధీనగర్

మహోత్సవం
విషయం: జానపద మహోత్సవం
సమయం: ఉదయం 9.30 గంటలకు
వేదిక: సంగీత నృత్య కళాశాల, దుర్గాపురం

సెమినార్
విషయం: హెయిర్ ఫ్యాషన్‌పై సెమినార్
సమయం: ఉదయం 10 గంటలకు
వేదిక: తబలా బార్బెక్యు, ఎల్ఈపీఎల్ వద్ద

సెమినార్
విషయం: ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్‌పై రెండురోజుల సెమినార్
సమయం: ఉదయం10.30 గంటలకు
వేదిక: సెమినార్ హాల్, సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి, మొగల్రాజపురం

చలో విజయవాడ
విషయం: ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఛలో విజయవాడ
సమయం: ఉదయం10.30 గంటలకు
వేదిక: రైల్వేస్టేషన్ నుంచి ర్యాలీ

ధర్నా
విషయం: ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా
సమయం: ఉదయం11.30 గంటలకు
వేదిక: ధర్నా చౌక్

'అన్నమయ్య పదనృత్య యజ్ఞం' 26న

విజయవాడ కల్చరల్: శ్రీమువ్వ గోపాల కల్చరల్ ఆర్ట్స్ అకాడమి, ఏపీ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన 'అన్నమయ్య పదనృత్య యజ్ఞం' నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షులు ఎన్.అరుణకళ్యాణి పేర్కొన్నారు. మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో ఉదయం 7 నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. 36 మంది నాట్య గురువుల శిష్య బృందాలు నాట్య ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ప్రముఖ నాట్యాచార్యుడు వేదాంతం పాండురంగశర్మకు విశిష్ఠ పురస్కారం, తిరుపతికి చెందిన అన్నమయ్య వంశీకులు తాళ్లపాక శేసాధర రవికుమారాచార్యులకు అన్నమయ్య ప్రత్యేక పురస్కారం ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. మరో ఆరుగురు కళాకారులకు కళా ప్రతిభా పురస్కారాలు, మరో ఇద్దరికి మువ్వగోపాల పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు అరుణ కళ్యాణి తెలిపారు.

వీఎంసీలో కారుణ్య నియామకాలు

● 30 మందికి నియామక ఉత్తర్వులు అందించిన కమిషనర్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తు మృతి చెందిన ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామకాల కింద మునిసిపల్ కమిషనర్ నియామక ఉత్తర్వులను సోమవారం అందించారు. 30 మందిని పలు విభాగాలకు కేటాయిస్తూ పత్రాలు అందజేశారు.



ధర్నా చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు, సంఘం నాయకులు

గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఏఐజీడీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రఘుబాబు

వన్‌టౌన్: గ్రామీణ తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆల్ ఇండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.రఘుబాబు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ ఆల్ ఇండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం పాతబస్తీలో చేపట్టిన సమ్మె సోమవారానికి ఆరవ రోజుకు చేరింది. పాతబస్తీలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల మొండి వైఖరిని నిరసిస్తూ, సమ్మెకు దిగినట్లు తెలిపారు. ఈ నెల 23న హనుమాన్‌పేటలోని దాసరి భవన్ నుంచి గాంధీనగర్‌లోని పోస్టు ఆఫీసు కార్యాలయం వరకు ర్యాలీ చేయనున్నట్లు రఘుబాబు తెలిపారు. కార్యక్రమంలో విజయవాడ డివిజన్ సంఘం సెక్రటరి వెంకటేశ్వరరావు,అధ్యక్షుడు రామారావు, అసిస్టెంట్ సెక్రటరీ కె.రాధాకృష్ణ పాల్గొన్నారు.

త్రివేణిలో ప్రాంగణ ఎంపికలు రేపు

పటమట: పటమట త్రివేణి మహిళా కళాశాలలో ఈ నెల 23వ తేదీన విప్రో సంస్థ ప్రాంగణ ఎంపికలను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు సామవారం కళాశాలలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బీఎస్సీ, బీసీఏగ్రూపులకు చెంది, 2017లో ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. విప్రోకి ఎంపికయిన విద్యార్థులకు ఎంఎస్ చేయిస్తారని కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి శ్రీ హర్ష అన్నారు.

నిమ్రా కాలేజ్‌లో మెగా జాబ్ మేళా రేపు

గొల్లపూడి: నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జాబ్స్ డిస్ట్రిక్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. ఇబ్రహీంపట్నంలోని నిమ్రా కాలేజ్ ఆవరణలో ఈనెల 23న ఉదయం 10 నుంచి సాయంత్రం 3 వరకు జరుగుతుందని, టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లోమా, బిటెక్, ఎంటెక్, ఏంబీఏ, ఏఎన్ఎం, జిఎన్ఎం విద్యార్థులు అర్హులని, వివరాలకు 0866 2410178కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ వార్షికోత్సవం 24న

వన్‌టౌన్: పాతబస్తీలోని క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ (వస్త్రలత) 83వ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు చింతలపూడి రఘురామ్ చెప్పారు. సోమవారం వస్త్రలత ప్రాంగణంలోని సంఘ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సంఘం నగరంలో 83 ఏళ్లుగా కొనసాగుతుందన్నారు. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నట్లు తెలిపారు. అధ్యక్షుడిగా చింతలపూడి రఘురామ్, ప్రథమ ఉపాధ్యక్షుడు కె.నాగభూషణరావు, ద్వితీయ ఉపాధ్యక్షుడు కె.పుల్లారావు, ప్రధాన కార్యదర్శి బొగ్గవరపు నరసింహారావు (స్వామి), కార్యదర్శి కె.రామసుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శి కొత్త అనిల్ మరో 19 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎంపికైనట్లు తెలియజేశారు. ఈ నెల 24న సంఘ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 26న సంఘ సర్వసభ్య సమావేశం జరుగుతుందన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం ప్రకటించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులందరి పక్షాన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు కె.నాగభూషణరావు, కె.పుల్లారావు, కె.రామసుబ్రహ్మణ్యం, కె.అనిల్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిహెచ్.రఘురామ్

పీవీఆర్‌కే ప్రసాద్ మృతికి పలువురి సంతాపం

విజయవాడ సెంట్రల్:
విశ్రాంత ఐఏఎస్ అధికారి పీవీఆర్‌కే ప్రసాద్ (77)మృతిపట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు. పీవీఆర్‌కే సేవలు ఎనలేనివని, ఆయన అందించిన సేవలు ఐఏఎస్ పీఠానికే వన్నె తెచ్చాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో వివిధ స్థాయిల్లో తన బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వర్తించారని పేర్కొన్నారు. ప్రసాద్ మరణం పట్ల సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

రఘువీరారెడ్డి సంతాపం..

డాక్టర్ పీవీఆర్‌కే ప్రసాద్ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్. రఘు వీరారెడ్డి తీవ్ర సంతాపాన్ని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన మృతి తీరని లోటన్నారు. మరో ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదాసు గంగాధర్, సూర్యనాయక్‌లు ప్రసాద్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

బీసీ కమిషన్ ఏర్పాటైతే కాపుల చేరిక కుదరదు

సామాజిక కార్యకర్త శ్రీమన్నారాయణ

విజయవాడ, ఆంధ్రజ్యోతి

బీసీ కమిషన్ ఏర్పాటయిన తరువాత కాపులను బీసీలలో చేర్చడం వీలుపడదని సామాజిక కార్యకర్త పందలనేని శ్రీమన్నారాయణ చెప్పారు. బీసీ కమిషన్ అమలులోకి రాకముందే కాపులకు రిజర్వేషన్‌పై ఏపీ సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చాలని, వెంటనే రిజర్వేషన్లను ప్రకటించకపోతే, ఆ తరువాత రిజర్వేషన్లు చేయడానికి వీలుండదని ఆయన స్పష్టం చేశారు. సోమవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాపు నాయకులు గాజుల వెంకటేశ్వరరావు, గాదె కృష్ణ, చాపల రంగారావులతో కలిసి ఆయన మాట్లాడారు. బీసీ కమిషన్ ఏర్పాటుకు కిందటి నెల 30న రాజ్యసభలో ఆమోదం పొందిందని, ఈ బిల్లుపై లోక్‌సభలో చర్చించిన తరువాత రాజ్యసభకు వచ్చిందని, మళ్లీ లోక్‌సభకు ఈ బిల్లు రానున్నదని తెలిపారు. లోక్‌సభలో ఈ బిల్లు తప్పక పాసవుతుందన్నారు. ఈ కమిషన్ 9వ షెడ్యూలులో ఉంది గనుక, తప్పనిసరిగా ఇక రిజర్వేషన్లు కమిషన్ పరిధిలోకే వస్తాయన్నారు.

దూర విద్య పీజీ ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ: వర్సిటీ దూర విద్యా కేంద్రం పరిధిలో ఈ ఏడాది మేలో నిర్వహించిన పీపీ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు డిప్యూటీ రిజిస్ట్రార్ భవనం ఆంజనేయరెడ్డి తెలిపారు. ఎంఏ ఎకనామిక్స్, ఎమ్మెస్సీ (ఐటీ) ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలను వెల్లడించామన్నారు. సెప్టెంబరు 2లోగా రీవాల్యూయేషన్ ఫీజు చెల్లించాలన్నారు.

నేడు ఎంపీఈడీ రెండో విడత కౌన్సెలింగ్

వర్సిటీ పరిధిలో ఎంపీఈడీ ప్రవేశాలలో భాగంగా మంగళవారం రెండో విడత కౌన్సెలింగ్ జరుగుతుందని పీజీ ప్రవేశాల సంచాలకులు డాక్టర్ ఎం.రామిరెడ్డి తెలిపారు. విద్యార్థి కేంద్రం, మొదటి అంతస్తులో కౌన్సెలింగ్ జరుగుతుందని పేర్కొన్నారు.

● కాల్వకు పచ్చల హారం



బందరు కాల్వ చుట్టూ ఆహ్లాదాన్ని పంచుతున్న పచ్చదనం.. రామలింగేశ్వరనగర్ కట్టపై నుంచి గజమాల ఆకృతిలో..

● తెరచాప నిచ్చెన



ఫోటోలు : ఎస్.ఎండీ. రఫీ

నీటి నుంచి నింగికి.. కృష్ణానదిలో అపురూప దృశ్యం

పద్య నాటకాలతో విజ్ఞానం

రంగస్థల, టి.వి నటుడు చలపతి

విజయవాడ కల్చరల్ : పద్య నాటకాలు అదరించిన పల్లెలు విజ్ఞాన కేంద్రాలుగా విరాజిల్లుతున్నాయని రంగస్థల, టి.వి నటుడు జి.ఎస్.చలపతి అన్నారు. అమ్మ ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమి ఆధ్వర్యంలో సోమవారం సత్యనారాయణపురం ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో "పౌరాణిక రంగస్థల" ఆణిముత్యాలు పేరిట పద్యనాటక సన్నివేశాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్యాలు, పద్యనాటకం యువతకు నేర్పించే దిశగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు.



కళాకారులకు ఆత్మీయ సత్కారం నిర్వహిస్తున్న మిరియాల ప్రసన్నలక్ష్మి, అల్లూరి సత్య శ్రీనివాసరాజు



రామాంజనేయ యుద్ధంలో సన్నివేశం

రంగస్థల కళాకారుల భృతికి పింఛను అందజేస్తే పద్యనాటకం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మిరియాల ప్రసన్న లక్ష్మి, జ్యోతిష్యులు కె.అచ్చిరెడ్డి, అల్లూరి సీతారామరాజులు పాల్గొన్నారు. అనంతరం ప్రముఖ రంగస్థల నటుడు ఆచంట బాలాజీ నాయుడు, కె.మురళీకృష్ణ, కె.శ్రీనివాసరావు, సిహెచ్. ఆదినారాయ ణశాస్త్రి, ప్రగడ నాగేంద్ర, కె.కళ్యాణి, కె.గోవర్ధన్, ప్రగడ బాబులకు ఆత్మీయ సత్కారం నిర్వహించి జ్ఞాపిక, ప్రశంసా పత్రాలు అందజేశారు.

రక్తికట్టించిన పౌరాణిక ఆణిముత్యాలు....

పౌరాణిక రంగస్థల ఆణిముత్యాలు పేరిట ప్రదర్శించిన మూడు పద్యనాటక సన్నివేశాలు రక్తికట్టించాయి. హైదరాబాద్‌కు చెందిన కె.మురళీ కృష్ణ రాముడిగా, రేలంగికి చెందిన కె.గోవర్ధన్ ఆంజనే యుడిగా ప్రదర్శించిన శ్రీరామాంజనేయ యుద్ధం సన్నివేశం కట్టిపడేసింది. రేలంగి ప్రాంతానికి చెందిన ప్రగడబాబు దుర్యోధనుడిగా మయసభ సీను ఏకపాత్రాభినయం అలరించింది.. వేంపాడుకు చెందిన కె.శ్రీనివాస్, హరిశ్చంద్రుడిగా, నారాయణపురంకు చెందిన కె.కళ్యాణి - చంద్రమతిగా "హరిశ్చంద్ర" "కాటిసీను" ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. మధుర పద్యగానంతో చక్కని వాచకాన్ని వినిపించారు. వీరికి హార్మోనిస్టు - ప్రగడ నాగేంద్ర, వై.రమణ, డోలక్ - డి.దానయ్యలు సహకరించారు.

సంస్కృతిని భావితరాలకు అందించాలి

ఆర్టీసీ ఎండీ మాలకొండయ్య



గ్రంథాలను పరిశీలిస్తున్న ఆర్టీసీ ఎండీ

విజయవాడ కల్చరల్ : ప్రాచీన రాత ప్రతుల్లో మన చరిత్ర, సంస్కృతి నిక్షిప్తమై ఉన్నందున వాటిని సేకరించి, భద్రపరిచి భావితరాలకు అందించాలని ఏపీఎస్ ఆర్టీసీ ఎండీ డాక్టర్ ఎం.మాలకొండయ్య అన్నారు. విజయవాడ కల్చరల్ సెంటర్‌లో యంగ్ ఇండియన్స్, కల్చరల్ సెంటర్ సంయుక్తంగా నిర్వహించిన ప్రాచీన రాతప్రతుల ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో విలువైన, అరుదైన ఈ తాళపత్ర, గ్రంథ బాండాగారాన్ని విద్యార్థులకు పరిచయం చేస్తే వారిలో చరిత్ర, సంస్కృతులపై కొత్త ఆసక్తి చిగురిస్తుందన్నారు. ప్రదర్శనలో కాకతీయ ప్రతాప రుద్రని ఆస్థాన కవి సాకల్య మల్లుడు రాసిన ఉదారరాఘం, హేమాద్రి రాసిన చతుర్వర్గ చింతామణి, తెలుగు ద్విపదలో భగవద్గీత, నంజన శిరోమణి రాసిన పద్దార్థ చంద్రిక తదితర గ్రంథాలను పరిశీలించారు. కార్యక్రమంలో కల్చరల్ సెంటర్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, మాలక్ష్మి ప్రోపర్టీస్ సీఈవో సందీప్ మండవ, యంగ్ ఇండియన్ ప్రతినిధులు దాసరి అన్వేష్, కోనేరు రాజా హరీన్, లీనా చౌదరి మాట్లాడారు.



కార్యక్రమంలో పాల్గొన్న యువతులు

ఉత్సాహంగా తంబోలా ట్విస్ట్ హ్యాపీ

విజయవాడ, ఆంధ్రజ్యోతి

రెట్రోస్టైల్ ఆధ్వర్యంలో సోమవారం తంబోలా ట్విస్ట్ హ్యాపీ.. కార్యక్రమం హుషారుగా సాగింది. పేద విద్యార్థుల సహాయార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. లబ్బీపేటలోని మినర్వాగ్రాండ్‌లో మహిళలకు ఉత్సాహ వాతావరణంలో వివిధ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్రన్ డాన్స్‌లు, టాలెంట్ నిర్వహణ, గ్రూప్ గేమ్స్, ఫన్‌ఫిల్డ్ ఉత్సాహంగా నిర్వహించారు. అందరికీ బహుమతులు అందజేశారు. రెట్రోక్వీన్‌గా చారుగోయల్, ద్వితీయ బహుమతి ప్రియాంకా కౌర్, తృతీయ బహుమతి పూజ, ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ ప్రతినిధులు సావిత్రి, మల్లీశ్వరి, డాక్టర్ కె.శ్రీదేవి జడ్జీలుగా వ్యవహరించారు.

స్వయం ఉపాధి లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

విజయవాడ రూరల్ : ప్రభుత్వ సంక్షేమ కార్పొరేషన్ల నుంచి స్వయం ఉపాధి పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు బుధ, గురువారాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు రూరల్ మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకురాలు డి.శకుంతల తెలిపారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలలో 409 మందికి స్వయం ఉపాధి కల్పించడం లక్ష్యమన్నారు. 2337 మంది నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందాయని ఆమె వివరించారు. బుధవారం గూడవల్లి, నిడమానూరు, ఎనికేపాడు, ప్రసాదంపాడు, రామవరప్పాడు, గురువారం గొల్లపూడి, రాయనపాడు, షైదారుపాడు, కె.తాడేపల్లి, జక్కంపూడి, అంబాపురం, నైనవరం, పాతపాడు, నున్న గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులు నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు.

మంచినీటి పైపులైన్ లీకేజీ పట్టదా?

● బురదబురదగా కొత్తూరు తాడేపల్లి రోడ్డు ● పట్టించుకోని అధికారులు

కె.తాడేపల్లి (విజయవాడ రూరల్) : తాగునీటి పైపులైనుకు లీకేజీ ఏర్పడి నీరంతా రోడ్డుపాలవుతున్నా ఎవరికీ పట్టని పరిస్థితి విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లిలో నెలకొంది. వారం రోజుల క్రితం గ్రామంలో రోడ్డు వెడల్పు పనులను ఆర్ అండ్ బీ అధికారులు చేపట్టారు. ఎక్సకవేటర్‌తో రోడ్డు వెడల్పు పనులు చేస్తున్న సమయంలో పైపులైన్ పగిలింది. దీంతో వారం రోజుల నుంచి నీరంతా విజయవాడ - విస్సన్నపేట ఆర్ అండ్ బీ రోడ్డుపై ప్రవహిస్తూ, రోడ్డు బురద బురదగా తయారైంది. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బీ అధికారులు చేపట్టిన పని వల్లే పైపులైను లీకైనా, దానికి మరమ్మతులు చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవటంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపులైన్ లీకేజీని నిలుపుదల చేయటంతో పాటు రోడ్డుపై నిలిచిన నీటిని తొలగించేందుకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.


పైపు లైన్ లీకేజీతో కొత్తూరు తాడేపల్లిలో విజయవాడ - విస్సన్నపేట ఆర్ అండ్ బీ రోడ్డు దుస్థితి


బ్యాంకుల సమ్మె కర పత్రాలు పంపిణీ చేస్తున్న సీఐటీయు నాయకులు

బ్యాంకింగ్ రంగాన్ని కాపాడుకుందాం

గన్నవరం: బ్యాంకింగ్ రంగాన్ని కాపాడుకునేందుకు ఐక్య ఉద్యమాలే శరణ్యమని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నరసింహారావు అన్నారు. మంగళవారం జరగనున్న బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా సోమవారం ఆయా బ్యాంకులలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ జాతీయం అయిన బ్యాంకులు దేశ వ్యవసాయం, పారిశ్రామిక, సర్వీస్ రంగాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాయన్నారు. లక్షల మందికి ఉద్యోగాలు కల్పించటంతో పాటు పేదలను ఆదుకున్న చరిత్ర జాతీయ బ్యాంకింగ్ రంగానికి ఉందన్నారు. బ్యాంక్ రుణాలు ఎగ్గొట్టిన 30శాతం కార్పొరేట్ కంపెనీల పేర్లు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ చట్టాలలో మార్పులు తెస్తుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ కార్యదర్శి పిల్లి మహేష్, మోతుమర్రి నాగ బ్రహ్మాచారి, మిరప నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


డ్వాక్రా మహిళలకు గేదెలను అందజేస్తున్న ఎంపీపీ కవిత

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

దావాజీగూడెం(గన్నవరం): ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతులుగా ఎదగాలని ఎంపీపీ పత్రా కవిత అన్నారు. మండల పరిధిలోని దావాజీగూడెంకు చెందిన 15మంది డ్వాక్రా మహిళలకు రూ.60వేలు విలువ చేసే హర్యానా గేదెలను రూ.45వేలు సబ్సిడీపై అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఒక్కొక్కరు రూ.15వేలు చెల్లిస్తే గేదెలను అందించటం జరుగుతుందన్నారు. పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు సబ్సిడీపై గేదెలను అందిస్తున్నామన్నారు. వైస్ ఎంపీపీ గొంది పరందామయ్య మాట్లాడుతూ పాడి పరిశ్రమ ద్వారా స్వయం ఉపాధి సాధించాలన్నారు. డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం రుణాల మాఫీ చేయటంతోపాటు తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తుందన్నారు. దీనికితోడు సబ్సిడీపై గేదెలు ఇవ్వటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరివీధి మరియమ్మ, టీడీపీ మండల అధ్యక్షులు పడమట సురేష్, పాలకేంద్రం అధ్యక్షుడు గొంది నరేంద్ర, నాయకులు మేచినేని బాబు, కనగాల ప్రసాద్, తోటకూర రాగూర్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఆదినారాయణరెడ్డి క్షమాపణ చెప్పాలి

గొల్లనపల్లి(గన్నవరం): దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ యువసేన మండల అధ్యక్షులు పులపాక విజయ్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని గొల్లనపల్లి గ్రామంలో సోమవారం ఎమ్మార్పీఎస్, మాలమహానాడు సంయుక్త ఆధ్వర్యంలో మంత్రి దిష్టి బొమ్మతో రాస్తారోకో, మానవహారం చేసి దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకులకు దళితులంటే లెక్కలేదని, అందుకు తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు మెండే శ్రీనివాసరావు మాట్లాడుతూ దళితుల ఓట్లతో గెలిచి వారినే అగౌరవ పరచటం తగదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కొమరవల్లి రాజేష్, పులపాక పండు, శ్యాం, అజయ్, కుమార్, నాగరాజు, బాబూరావు, రాజు, ఎం.రమేష్, తదితరులు పాల్గొన్నారు.


దిష్టి బొమ్మతో రాస్తారోకో చేస్తున్న దళిత సంఘ నాయకులు


మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి

అమిత్‌షా పర్యటన విజయవంతం చేయాలి

గన్నవరం: బీజేపీ జాతీయ అధ్యక్షులు అమిత్‌షా పర్యటనను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృత సమావేశం అధ్యక్షులు పోలిమెట్ల జయరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ 28, 29, 30 తేదీలలో అమిత్‌షా రాష్ట్రంలో పార్టీ పరిస్థితులపై పర్యటిస్తారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, బూత్ కమిటీల పటిష్టతపై చర్చించటం జరుగుతుందన్నారు. 28న గన్నవరం ఎయిర్‌పోర్టుకి వస్తారని 3వేల బైకులు, 200 కార్లతో భారీ ర్యాలీ విజయవాడ వరకూ ఉంటుందన్నారు. 29న మండలంలోనే జక్కులనెక్కలం గ్రామంలో జరిగే బూత్‌స్థాయి కమిటీ సమావేశంలో పాల్గొంటారని చెప్పారు. సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నారుమంచి అరుణ, నాయకులు షేక్ బాజీ, తుమ్మల అంజిబాబు, నాదెండ్ల మోహన్, నెరుసు శ్రీనివాసరావు, కానూరి శేషుమాధవి, ధారం దుర్గావర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గన్నవరంలో వరుస గొలుసు దొంగతనాలు

● బెంబేలెత్తుతున్న పట్టణ ప్రజలు ● బాధితులతో మాట్లాడిన డీసీపీ

గన్నవరం: గన్నవరంలో వరుస చైన్ స్నాచింగ్‌లతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఆదివారం రాత్రి గ్యాస్ కంపెనీ సమీపంలోని బడ్డీ కొట్టులో పార్వతి మెడలోని రెండున్నర కాసుల చైనును ఇద్దరు దొంగలు లాక్కుపోయిన ఘటన మరువక ముందే సోమవారం మరొకటి జరిగింది. స్థానిక శ్రీనగర్ కాలనీలోని ఆళ్ల శ్రావణి ఇంటిలో పని చేసుకుంటుంది. బయట నుంచి అక్కా అని గుర్తు తెలియని వ్యక్తి పిలువుతో బయటకు వచ్చింది. ఎవరు అని అడిగేలోపే నోరు మూసి మెడలోని అయిదు కాసుల బంగారాన్ని దోచుకుపోయాడు. సీసీ కెమేరా ఫుటేజ్ ద్వారా చైన్ స్నాచర్ వాడిన వాహనం గ్లామర్ బైక్‌గా గుర్తించారు. దొంగను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

డీసీపీ గజరావ్ భూపాల్ పరిశీలన

స్థానిక శ్రీనగర్ కాలనీలో ఆళ్ల శ్రావణి చైన్ తెంపుకుపోయిన ఇంటిని, పరిసరాలను సోమవారం రాత్రి డీసీపీ గజరావ్ భూపాల్ పరిశీలించారు. బాధితురాలు, కుటుంబ సభ్యులతో మాట్లాడి సంఘటన వివరాలను తెలుసుకున్నారు. చైన్ స్నాచర్‌లను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాల పుటేజ్ ఆధారంగా దొంగలను పట్టుకుంటామన్నారు. మహిళలు అధైర్య పడాల్సిన పనిలేదన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తుంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని చెప్పారు. ఏసీపీ విజయభాస్కర్, ఇన్‌చార్జి సీఐ శ్రీధర్‌కుమార్ పాల్గొన్నారు.


సంఘటనా స్థలాన్ని పరిశీలించి మహిళలతో మాట్లాడుతున్న డీసీపీ భూపాల్

సంఘటన జాతీయ కార్యదర్శి సతీష్‌కు వీడ్కోలు

ఎయిర్‌పోర్టు(గన్నవరం): బీజేపీ అనుబంధ సంఘం సంఘటన జాతీయ కార్యదర్శి సతీష్‌కు ఆ పార్టీ నాయకులు సోమవారం గన్నవరం ఎయిర్ పోర్టులో వీడ్కోలు పలికారు. నగరంలో కార్యక్రమాన్ని ముగించుకుని తిరిగి వెళ్ళేందుకు ఇక్కడికి విచ్చేశారు. బిజేపీ జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి, మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ, రాజ్‌నాధ్‌రెడ్డి, పోలిమెట్ల జయరాజ్, ఎన్‌వి శ్రీనివాసరావు, దుర్గా ప్రసాద్, పవన్‌కుమార్ వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.


జాతీయ సంఘటన కార్యదర్శికి వీడ్కోలు పలుకుతున్న బీజేపీ నాయకులు

ఆత్కూర్‌లో గ్రామోత్సవం

ఆత్కూరు(ఉంగుటూరు): వర్షాలు సకాలం కురిసి పాడిపంటలతో సుఖంగా ఉండాలని ఆత్కూరు గ్రామస్తులు సోమవారం వారాల పండుగను నిర్వహించారు. కనకదుర్గ ఆలయం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేసి, పసుపు, కుంకుమ, నూతన వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కుబడులను చెల్లించుకున్నారు. అమ్మవారిని గ్రామ పురవీధుల్లో ఊరేగించడం ద్వారా గ్రామం సభిక్షంగా ఉంటుందని నిర్వాహకులు చెబుతున్నారు.





అంబాపురం ప్రాంతంలో ప్రతిపాదిత ఆరులైన్ల జాతీయ రహదారి ప్రదేశంలో సర్వే చేస్తున్న ఎన్‌హెచ్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ అధికారులు

హైటెన్షన్ తీగలు తగలకుండా ప్రత్యామ్నాయ చర్యలు

● సర్వే ప్రారంభించిన ఎన్‌హెచ్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్

అంబాపురం (విజయవాడ రూరల్) : విజయవాడ రూరల్ మండలం మీదుగా నిర్మించనున్న ఆరులైన్ల జాతీయ రహదారికి విద్యుత్ హైటెన్షన్ తీగలు తగలకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) అధికారులు భావిస్తున్నారు. నున్నలోని పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుంచి 400 కేవీ నుంచి హైటెన్షన్ లైన్లు ప్రతిపాదిత జాతీయ రహదారి మీదగా వెళ్లనున్నాయి. దీని వల్ల ముందుముందు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండటంతో ఎన్‌హెచ్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ అధికారులు సోమవారం అంబాపురం, జక్కంపూడి ప్రాంతంలో సర్వే నిర్వహించారు. జాతీయ రహదారికి లైన్లు తగలకుండా ఉండాలంటే భూమిలో నుంచి కేబుల్ వేస్తే ఎలా ఉంటుందా అని అధికారులు సర్వే చేశారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఇలాంటి ఇబ్బందులు ఉండటంతో అధికారులు ఈ సర్వేను చేపట్టారు.



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ శివాజీబాబు

యోగాసనలో పీవీపీ విద్యార్థుల ప్రతిభ

కానూరు (పెనమలూరు రూరల్): యోగాసన పోటీల్లో కానూరు పీవీపీ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన పది మంది విద్యార్థులు ప్రతిభ కనబ ర్చినట్లు ప్రిన్సిపాల్ శివాజీ బాబు తెలిపారు. పటమట హైస్కూల్ రోడ్డులోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో ఈ నెల 19న జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగాసన పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సోమ వారం అభినందించారు.

రేషన్ డీలర్ల భర్తీకి ఇంటర్వ్యూలు నేడు

పెనమలూరు: మండలంలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల భర్తీకి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వి.మురళీకృష్ణ తెలిపారు. పది గ్రామాల్లో 56 రేషన్ షాపులు ఉండగా ఎనిమిది రేషన్ షాపులకు ఖాళీలు ఏర్పడ్డాయి. యనమలకుదురులో మూడు, తాడిగడపలో మూడు, పెనమలూరులో ఒకటి, గోసాలలో ఒకటి చొప్పున మొత్తం ఎనిమిది షాపులకు డీలర్ల నియా మకం జరగాల్సి ఉంది. దరఖాస్తుదారులకు ఆదివారం రాత పరీక్షలు నిర్వహించారు. ఎంపికైన వారికి సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించి డీలర్లను నియమించనున్నారు.

అర్జీలు తక్షణం పరిష్కరిస్తున్నాం

తహసీల్దార్ ఎల్లారావు

కంకిపాడు: మీ కోసం, మీ ఇంటికి - మీ భూమిలో వస్తున్న అర్జీలను తక్షణం పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తహసీల్దార్ ఎల్లారావు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మీ కోసంలో వచ్చిన అర్జీలు పరిష్కారానికి సమయం పట్టేదన్నారు. నేడు మీ కోసం, మీ ఇంటికి - మీ భూమి గ్రామ సభల్లో వచ్చిన అర్జీలను తక్షణం పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు, రేషన్ సమస్యలు ఉంటే నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో కలవాల న్నారు. ఇన్‌చార్జి ఎంపీడీవో వేమూరి వెంకటరామకృష్ణ, పీఆర్ ఏఈ బి.శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.



నిండుకుండలా ప్రవహిస్తున్న పోలవరం కాలువ



పోలవరం కాలువనుంచి మోటార్లతో గోదావరి నీరుపంపింగ్

వాణిజ్య, డెల్టా రైతుల కలలు సాకారం

● నిండుకుండలా ప్రవహిస్తున్న పోలవరం కాలువ ● పెరిగిన భూగర్భ నీటిమట్టం

హనుమాన్‌జంక్షన్ రూరల్: పోలవరం నిండుకుండలా ప్రవహిస్తోంది. వాణిజ్యపంటలు సాగుచేస్తున్న రైతులు, డెల్టా రైతుల కలలు సాకారమవుతున్నాయి. ఈ ఏడాది జూన్‌నెలలో పోలవరం నుంచి 24పంపులతో కాలువద్వారా కృష్ణానదికి రోజుకు సుమారు 8,500 క్యూసెక్కుల నీరు చేరుతోంది. బాపులపాడు మండల పరిధిలో వేలేరు, రేమల్లె, రంగన్నగూడెం, కోడూరుపాడు, అంపాపురం, బండారుగూడెం కలువుతూ సాగే ఈ పోలవరం నీటితో వేలాదిఎకరాలకు పంపులద్వారా భూములకు నీరందుతోంది. వాణిజ్యపంటలు పండే ఈ ప్రాంతంలో గతంలో నీరులేక బోర్లుసైతం వట్టిపోయాయి. పోలవరంకాలువ నీటిప్రవాహం వల్ల భూగర్భజలాల నీటిమట్టంపెరిగి బోర్లుపూర్తి స్థాయిలో రైతులకు ఉపయోగకరంగా మారాయి.

గన్నవరం నియోజకవర్గంలో సుమారు మూడున్నర కోట్లతో పోలవరం కాలువనీరు తోడేందుకు పంపుసెట్లను ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ సొంత నిధులతో గత ఏడాది ఏర్పాటుచేశారు. ఈ ఏడాది ఆపంపుసెట్లు మరిన్ని పెరిగాయి. ఒక్కబాపులపాడు మండలంలోనే సుమారు 50పంపుసెట్ల వరకు పనిచేస్తున్నాయి. వీరవల్లి 15, వేలేరు 8, రంగన్నగూడెంలో 8, కోడూరుపాడు 8, అంపాపురం 6, బండారుగూడెం 4 పంపుసెట్లతో పోలవరం నీటిని తోడుతున్నారు. అలాగే నియోజకవర్గంలో బాపులపాడు, గన్నవరం, విజయవాడ రూరల్ మండలాల్లో 45చెరువులకు పూర్తిస్థాయిలో జలకళ సంతరించుకుంది. పోలవరం నీటితో బోరుపంపులతో నీటిని సరఫరా చేయడంతో చెరువులు పూర్తిసామర్థ్యం చేకూరింది. ఎంతటివర్షాభావ పరిస్థితి అయినా ఎదుర్కొనేందుకు ఆయాగ్రామాల రైతులు సిద్ధమేనని అందుకుతగినట్లుగా సమృద్ధిగా చెరువుల్లో నీరునిల్వ ఉందని రైతులు వివరించారు.

చివరిభూములకు నీటిసరఫరా

పోలవరం కాలువనుంచి కృష్ణానదికి గోదావరిజలాలు చేరడంతో బాపులపాడు మండలంలోని చివరి భూములకు కాకులపాడుఛానల్ ద్వారా నీరుచేరుతోందని ఆప్రాంత రైతులు వివరించారు.ఇటీవల చివరిభూములకు నీరుచేరటం లేదంటూ ఆయాగ్రామాల రైతులు ఆందోళన వ్యక్తంచేస్తూ ఎమ్మెల్యే వంశీని ఆశ్రయించారు. దీంతో ఆయన ఆరుపంపుసెట్లను ఏర్పాటుచేసి ఏలూరు కాలువనుంచి కాకులపాడు ఛానల్‌ద్వారా రంగయ్యఅప్పారావుపేట, రామ శేషాపురం, ఒగిరాల తదితరగ్రామాల చివరి భూములకు సాగునీరుచేరేవిధంగా చర్యలు చేపట్టారు.

పేదలకు వెలుగు.. చంద్రన్న బీమా

హనుమాన్‌జంక్షన్ రూరల్: ప్రమాదవశాత్తు, సహజంగా మరణించిన పేద కుటుంబాలకు చంద్రన్న బీమాపథకం ఆ కుటుంబాల్లో వెలుగునింపుతోందని ఎంపీపీ తుమ్మల కోమలి అన్నారు. సోమవారం బాపులపాడు మండలపరిషత్ కార్యాలయంలో చంద్రన్నబీమా మంజూరుపత్రాలను ఎంపీపీ కోమలి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకవ్యక్తి మరణిస్తే ఆ కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు ఏర్పడతాయని ఆమె అన్నారు. వారిని ఆదుకునేందుకు చంద్రన్నబీమా అండగా నిలుస్తోందని వివరించారు.

1.50లక్షల పత్రాలు లబ్ధిదారులకు అందజేత

చంద్రన్నబీమాపథకంలో 1.50లక్షలు లబ్ధిదారులకు అందించారు. ఐదు కుటుంబాలకు చెందిన సభ్యులకు పత్రాలను పంపిణీ చేశారు. రేమల్లెగ్రామానికి చెందిన పి.దుర్గారావు కుటుంబానికి రూ.30వేలు, కొత్తమార్తమ్మ కుటుంబానికి రూ.30వేలు, తాళం వెంకటేశ్వరమ్మ కుటుంబానికి రూ.30వేలు, బొమ్ములూరు గ్రామానికి చెందిన కత్తుల ఫ్రాన్సిస్ కుటుంబానికి రూ.30వేలు, బాపులపాడు గ్రామానికి చెందిన కటారి జయలక్ష్మి కుటుంబానికి మరో రూ.30వేలు మంజూరుపత్రాలను ఆమె అందించారు. కార్యక్రమంలో మండల దేశం పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని సత్యప్రసాద్, కొల్లి వెంకట్రావు, పుట్టా సురేష్, ఏపీఎం గురవయ్య, బీమామిత్ర సభ్యులు, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.



తపాలాశాఖ కార్యాలయం ముందు నినాదాలిస్తున్న సిబ్బంది

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె

హనుమాన్‌జంక్షన్ రూరల్: హనుమాన్‌జంక్షన్ తపాలా శాఖ కార్యాలయ సిబ్బంది సమ్మె కొనసాగుతోంది. శనివారం ఆ శాఖ సిబ్బంది డిమాండ్‌లను పరిష్కరించాలంటూ సమ్మె ప్రారంభించగా మంగళవారం నాటికి 4వరోజుకు చేరింది. గ్రామీణ తపాలాశాఖ ఉద్యోగులకు 8గంటల పని విధానం అమలు చేయాలని, పింఛన్‌సదుపాయం కల్పించాలని తపాలాశాఖ సిబ్బంది ఆందోళన చేపట్టారు. కమలేష్‌చంద్ర కమిటీ సిపార్సు కేంద్రప్రభుత్వం తక్షణమే అమలుచేయాలని సిబ్బంది డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హనుమాన్‌జంక్షన్ తపాలాశాఖ సిబ్బంది, గ్రామీణ శాఖ ఉద్యోగుల సంఘం నేతలు కె.వి సత్యనారాయణ, ఎమ్డీ అజ్మతుల్లా, ఎం.జె వేదనాయకం, సుభానీ, పటాన్‌ఖాన్, పి.నాగేశ్వరరావు, సుభానీబాషా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గన్నవరం:ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పత్రా కవిత సూచించారు. సోమవారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయాల్లో సోషల్ ఆడిట్‌లో భాగంగా సమావేశం ఏపీవో వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో అడిగిన ప్రతి ఒక్కరికి పనులు చూపించాలన్నారు. 2016-17 సంవత్సరానికి రూ.3.22కోట్లు విలువ గల పనులు చూపించడం జరిగిందని వచ్చే ఏడాదికి రెట్టింపు పనులు చేయించాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రోడ్లు, కాలువలు, చెరువులు అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. 50శాతం నిధులు పంచాయతీ ఇస్తే మరో 50శాతం కలిపి 100శాతం నిధులతో గ్రామాభివృద్ధి చేయటం జరుగుతుందన్నారు. ఎంపీడీవో వై.ఇందిరా ప్రియదర్శిని, ఏపీడీ నాద్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ పత్రా కవిత

బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన నిందితుడిపై కేసు

కానూరు (పెనమలూరు): తోటి పిల్లలతో ఆడుకుంటున్న ఐదేళ్ల బాలికను ఇంట్లోకి తీసుకెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితుడిపై పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. కానూరు సిరి నగర్‌కు చెందిన బాలిక ఆదివారం సాయంత్రం తోటిపిల్లలతో ఆడుకుంటుండగా అదే ప్రాంతానికి చెందిన ముమ్మండు చంద్రశేఖర్ (38) బాలికకు మాయమాటలు చెప్పి ఒక ఇంట్లోకి తీసుకెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాలిక స్నేహితులు చూసి తల్లికి చెప్పడంతో ఆమె వచ్చేసరికి నిందితుడు పరారయ్యాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ శివాజీబాబు

యోగాసనలో పీవీపీ విద్యార్థుల ప్రతిభ

కానూరు (పెనమలూరు రూరల్): యోగాసన పోటీల్లో కానూరు పీవీపీ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన పది మంది విద్యార్థులు ప్రతిభ కనబ ర్చినట్లు ప్రిన్సిపాల్ శివాజీ బాబు తెలిపారు. పటమట హైస్కూల్ రోడ్డులోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో ఈ నెల 19న జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగాసన పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సోమవారం అభినందించారు.



గండిగుంటలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు

ఉయ్యూరులో 93 సీసీ రోడ్ల నిర్మాణం

ఉయ్యూరు: మండలంలో 2016 - 17 సంవత్సరంలో 93 సీసీ రోడ్ల నిర్మాణానికి ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు రూ.3.54 కోట్లు మంజూరైనట్లు ఎంపీడీవో కె.యూస్సీరాణి తెలిపారు. వీటిలో 51 రోడ్ల నిర్మాణం పూర్తికాగా 12 రోడ్ల నిర్మాణంలో ఉన్నాయని మిగిలిన రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

మండలంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు వ్యక్తిగత, గ్రూపుగా దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 23, 24 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే ఇంటర్వ్యూలకు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని పేర్కొన్నారు.



మీ కోసంలో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ ఎల్లారావు

అర్జీలు తక్షణం పరిష్కరిస్తున్నాం

తహసీల్దార్ ఎల్లారావు

కంకిపాడు: మీ కోసం, మీ ఇంటికి - మీ భూమిలో వస్తున్న అర్జీలను తక్షణం పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తహసీల్దార్ ఎల్లారావు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మీ కోసంలో వచ్చిన అర్జీలు పరిష్కారానికి సమయం పట్టేదన్నారు. నేడు మీ కోసం, మీ ఇంటికి - మీ భూమి గ్రామ సభల్లో వచ్చిన అర్జీలను తక్షణం పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు, రేషన్ సమస్యలు ఉంటే నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో కలవాలన్నారు. ఇన్‌చార్జి ఎంపీడీవో వేమూరి వెంకటరామకృష్ణ, పీఆర్ ఏఈ బి.శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వర్షం లోపలే!

ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాల పరిస్థితి ఇదీ

ఉయ్యూరు: చిన్నపాటి వర్షానికే ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాలలో నీరు కారడంతో చికిత్స కోసం వచ్చేవారికి అసౌకర్యం కలుగుతుంది. మహిళల వార్డు సమీపంలో, వరండాలో రెండు మూడు చోట్ల శ్లాబు నుంచి నీరు కారుతుండటంతో సిబ్బంది బకెట్లు పెట్టే పరిస్థితి నెలకొంది. ప్రధాన ద్వారం నుంచి వార్డులకు, నర్సింగ్ రూమ్‌కు వెళ్లే దారిలో నీరు లీకై ఆ ప్రాంతమంతా పడుతుంది. దీంతో శ్లాబుతోపాటు గోడలు నానిపోతున్నాయి. వైద్య శాల భవనానికి గత ఏడాది మరమ్మతులు చేపట్టినప్పటికీ నీరు కారుతుండటం విశేషం.





శ్లాబు నుంచి కారుతున్న వర్షం నీరు పడేందుకు ఏర్పాటు చేసిన బకెట్

పల్లవ సేవా సంఘం రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

తాడిగడప (పెనమలూరు): పల్లవ సేవా సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు నాగిడి శివరామ్ నాయకర్ (తాడిగడప) తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరిగిన రాష్ట్ర సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నా మన్నారు. ప్రధాన కార్యదర్శిగా పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం చెందిన బర్రె నాగరాజు, వివిధ జిల్లాలకు చెందిన తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యా రన్నారు. ఈ సందర్భంగా శివరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అగ్నికుల క్షత్రియులను సంఘటితం చేసి సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. అగ్నికుల క్షత్రియులకు రావాల్సిన రాయితీలు, సంక్షేమ పథకాలు అమలు జరిగేలా పోరాటం చేస్తానన్నారు. వచ్చే నెల నుంచి ప్రతి జిల్లాలో అగ్నికుల క్షత్రియులను ఐక్యం చేసి ఉపాధి కల్పనకు కృషి చేస్తానన్నారు.

రేషన్ డీలర్ల భర్తీకి ఇంటర్వ్యూలు నేడు

పెనమలూరు: మండలంలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల భర్తీకి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వి.మురళీకృష్ణ తెలిపారు. పది గ్రామాల్లో 56 రేషన్ షాపులు ఉండగా ఎనిమిది రేషన్ షాపులకు ఖాళీలు ఏర్పడ్డాయి. యనమలకుదురులో మూడు, తాడిగడపలో మూడు, పెనమలూరులో ఒకటి, గోసాలలో ఒకటి చొప్పున మొత్తం ఎనిమిది షాపులకు డీలర్ల నియామకం జరగాల్సి ఉంది. పది రోజుల క్రితం వివిధ వర్గాల వారు రేషన్ షాపులకు దరఖాస్తు చేసుకోగా ఆదివారం రాత పరీక్షలు నిర్వహించారు. ఎంపికైన వారికి సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించి డీలర్లను నియమించనున్నారు. మంగళవారం అధికారికంగా ప్రకటించనున్నారు.

బ్యాంకు అకౌంట్ సమాచారం ఎవరికీ ఇవ్వద్దు

సీఐ దామోదరరావు

పెనమలూరు: అపరిచిత వ్యక్తులు ఫోన్‌లో బ్యాంక్ అకౌంట్ సమాచారం అడిగితే ఎవరూ ఇవ్వవద్దని సీఐ దామోదరరావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం పెద్దల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎక్కువగా బ్యాంక్ అకౌంట్‌లో సొమ్ము గల్లంతవుతున్నాయని బాధితులు పోలీస్ స్టేషన్‌కు వస్తున్నారన్నారు. ఎవరో తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీ బ్యాంక్ అకౌంట్ లాక్ అయిందని, ఆధార్ నంబర్, ఏటీఎం నంబర్ తెలుసుకొని సొమ్ము డ్రా చేసేస్తున్నారని తెలిపారు. ఎవరైనా ఫోన్ చేసి ఈ వివరాలు అడిగితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలన్నా రు. లేనిపక్షంలో ఆ వ్యక్తి పూర్తి సమాచారం తెలుసుకొని సమీపంలోని బ్యాంకులకు వెళ్లి మేనేజర్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ప్రధానంగా విశ్రాంత ఉద్యోగులనే వారు టార్గెట్ చేస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పారిశుధ్యంపై ఎన్ఎస్ఎస్ అవగాహన ర్యాలీ

పాములలంక (తోట్లవల్లూరు): పాములలంకలో జ్వరాలు విజృంభించటంతో ఉయ్యూరు శ్రీ శ్రీనివాస డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సోమవారం గ్రామంలో పారిశుధ్యంపై ర్యాలీ నిర్వహించారు. ప్రోగ్రాం ఆఫీసర్ పణికుమార్ ఆధ్వర్యంలో వందమంది వలంటీర్లు బృందాలుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి పారిశుధ్యంపై పలు సూచనలు చేశారు. మరుగుదొడ్డిని వాడాలని, బహిరంగ మలవిసర్జన చేయకూడదని వివరించారు.



మాట్లాడుతున్న నగర పంచాయతీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు

కార్పొరేషన్ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

ఉయ్యూరు: వివిధ కార్పొరేషన్ల నుంచి తీసుకునే రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని నగర పంచాయతీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు అన్నారు. నగర పంచాయతీ కార్యాలయంలో మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల రుణాల దరఖాస్తుదారులకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ బ్యాంకుల ఉద్యోగులు, లబ్ధిదారులనుద్దేశించి ఆయన మాట్లాడారు. నగర పంచాయతీ పరిధిలో మైనారిటీ కార్పొరేషన్ ద్వారా 24 యూనిట్లు మంజూరు కాగా 298 దరఖాస్తులు వచ్చాయన్నారు. యూనిట్ల సంఖ్య పెంచాల్సిందిగా కార్పొరేషన్‌కు విజ్ఞప్తి చేస్తామన్నారు. బ్యాంకులు మరింత మందికి రుణాలివ్వాలని కోరారు. ఎంపిక కమిటీ సభ్యుడు రామారావు తదితరులు పాల్గొన్నారు.



గోతులమయంగా ఎగినపాడు - సాయిపురం రహదారి

ఎగినపాడు - సాయిపురం రహదారి అధ్వానం

ఎగినపాడు (ఉయ్యూరు): ఎగినపాడు - సాయిపురం రహదారి గోతులమయంగా తయారైంది. ఉయ్యూరు నుంచి ఎగినపాడు మీదుగా సాయిపురం వెళ్లే ఈ రహదారిపై పలుచోట్ల పెద్ద గోతులుపడి వర్షపునీరు నిలుస్తోంది. గోతులు, మట్టితో నిండిన రహదారిపై ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లేందుకు అనువుగా లేక ఆయా గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. సాయిపురం నుంచి ప్రతిరోజూ వివిధ పనుల నిమిత్తం పలువురు ఉయ్యూరు వచ్చి వెళ్తుంటారు. అలాగే ఎగినపాడు రైతులు ఎరువులు, ఇతర వ్యవసాయ పరికరాలతో ఈ రహదారిపైనే పొలాలకు వెళ్లాల్సి రావడంతో గోతుల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై గోతులు పూడ్చేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

బైక్ ఢీకొని మహిళకు గాయాలు

పోరంకి (పెనమలూరు): పోరంకి బందరు రోడ్డుపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ గాయపడింది. పోలీసుల కథనం ప్రకారం ప్రభునగర్‌కు చెందిన సారంగినేని స్వరూపరాణి తన ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఎదురుగా బైక్ ఢీకొంది. ఈ సంఘటనలో ఆమె గాయపడింది. ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేశారు.



ఉయ్యూరు రైతు బజార్ ధరలు

టమాటా 39, వంకాయలు 26/22, బెండకాయలు 15, మిర్చి 19, కాకరకాయలు 12, బీరకాయలు 14, క్యాబేజి 18, క్యారెట్ 46, దొండకాయలు 20, బంగాళదుంపలు 14, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుడు 20, దోసకాయలు 10, సొర కాయ 7/8, పొట్లకాయ 12/10, అరటికాయ 8/7, చిక్కుడు 38/22, చామదుంపలు 25, ములగకాయ ఒకటి 6/5, కంద 25, ఆకుకూరలు కట్ట 2, బీట్‌రూట్ 23, కీరదోస 21, బీన్స్ 59, క్యాప్సికమ్ 48, చిలగడ దుంప 26, కొత్తిమీర కట్ట 10/5, పుదీనా 3/7, ముల్లంగి 8, బజ్జీమిర్చి 20, నిమ్మకాయలు డజను 14/16, కోడిగుడ్డు ఒకటి 3-75 (నిన్నటివి)

బాబోయ్.. పాములు

• ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చిమొక్కలు • ఆందోళనలో బ్యాంకు కాలనీ వాసులు

కంకిపాడు: నివాసాల మధ్య ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పాములకు ఆవాసాలుగా మారాయి. పాములు ఇళ్లలోకి వస్తున్నాయని స్థానికులు బెంబేలె త్తిపోతున్నారు. రోడ్డు లెవల్‌లో ఉన్న ఇళ్ల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. కంకిపాడులో ఇళ్ల తక్కువ.. ఖాళీ స్థలాలు అధికంగా ఉన్నాయి. ప్రధా నంగా బ్యాంక్ కాలనీలో నివాసాల మధ్య ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగి అడవిని తలపిస్తు న్నాయి. మరోవైపు మురుగు నీరు నిలిచి దోమల ఆవాస కేంద్రాలుగా మారుతున్నాయి. దట్టంగా పెరి గిన చెట్లు, ముళ్ల కంపలు, పిచ్చి మొక్కల మధ్య పెద్ద పెద్ద పాములు సంచరిస్తున్నాయి. నిత్యం పాములు ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నాయని ప్రజలు భయాందోళన వ్య క్తం చేస్తున్నారు. దట్టంగా పెరిగిన చెట్లను తొలగించ టమా? లేక ఖాళీ స్థలాలను మెరక చేయించటమా అ న్న దానిపై పంచాయతీ అధికారులు చర్యలు తీసుకో వాలని ప్రజలు కోరుతున్నారు.


బ్యాంక్ కాలనీలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు


రోడ్డుపై ఆటలాడుతున్న చిన్నారులు


ఇంట్లోకి వచ్చిన పామును చంపిన స్థానికులు

నిత్యం రోడ్డుపైనే పాములు

బ్యాంక్ కాలనీలోని మూడు రోడ్లలో చాలా ఖాళీ స్థలాలు ఉన్నాయి. అందులో పెద్ద పెద్ద చెట్లు పెరిగి అడవులను తలపిస్తున్నాయి. రోజూ రోడ్డుపైనే పాములు సంచరిస్తు న్నాయి. రోడ్డుపైకి రావాలంటేనే భయమేస్తుంది.

- మద్దూరు చంద్రకాంత్



ఇంట్లోకి పాము వస్తే చంపాము

ఇంట్లో పిల్లలు ఆడుకుంటుండగా పాము వచ్చింది. స్థాని కుల సాయంతో పామును చంపేశాము. ఇళ్ల చుట్టూ ఉన్న ఖాళీ స్థలాల్లో పాములు అధిక సం ఖ్యలో సంచరిస్తున్నాయి. ఇంట్లో పిల్లలను కింద వదలాలంటేనే భయమేస్తుంది.

- కోటేశ్వరరావు




ఆందోళన చేస్తున్న గ్రామీణ డాక్ సేవకులు

కమలేష్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలి

కంకిపాడు: కమలేష్‌చంద్ర కమిటీ సిఫార్సులు తక్షణం అమలు చేయాలని గ్రామీణ డాక్ కమిటీ ప్రతినిధులు డిమాం డ్ చేశారు. స్థానిక పోస్టాఫీసు వద్ద ఆరవ రోజు సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు టి.రాజ శేఖర్, షేక్ నవాజ్ షరీఫ్‌లు మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందని విమర్శించారు. గ్రామీణ డాక్ సేవకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్క రించే వరకు ఉద్యమం విరమించేది లేదని స్పష్టం చేశారు. గ్రామీణ డాక్ సేవకుల కమిటీ ప్రతినిధి పి.సుబ్రహ్మణ్యం తది తరులు పాల్గొన్నారు.


కార్యదర్శికి వినతిపత్రం సమర్పిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

స్థలం కేటాయించాలని వినతి

కంకిపాడు: అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు కూరగాయలు, ఆకుకూరలు పండించేందుకు అవసరమైన స్థలాన్ని కేటాయిం చాలని అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు కోరారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి ఐ.సుధాకర్‌బాబుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మా ట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్న అమృతహస్తం పథ కంలో గర్భిణులు, బాలింతలకు కడుపు నిండా భోజనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అవసరమైన కూరగాయలు, ఆకుకూరలు పం డించేందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు నళిని కుమారి, కోలవెన్ను భవాని, బి.శారద, బి.లీలకుమారి, డి.లక్ష్మి, రత్నకుమారి, కె.వాణి తదితరులు పాల్గొన్నారు.


వినాయక చవితి పందిళ్లు ఏర్పాటు చేసే ప్రదేశాలను పరిశీలిస్తున్న రూరల్ ఎస్సై రామారావు

చవితికి నిబంధనలు పాటించాల్సిందే!

కడవకొల్లు (ఉయ్యూరు): వినాయక చ వితి ఉత్సవాలు నిర్వహించే వారు నిబంధనల కు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని లేని పక్షంలో అనుమతించేది లేదని రూరల్ ఎస్సై రామారావు అన్నారు. స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో గణపతి నవరాత్రుల నిర్వహణ అనుమతికి దరఖాస్తు చేసుకోగా విగ్రహాలు ఏర్పాటు చేసే, నిమజ్జనం చేసే ప్రదేశాలను అగ్నిమాపక, విద్యుత్, పంచాయతీ ఉద్యోగు లతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులకు పలుసూ చనలు చేశారు. నిర్వాహకులందరూ కచ్చి తంగా వివిధ శాఖలు సూచించిన నిబంధనల మేరకు ఏర్పాట్లు చేసుకుంటేనే అనుమతి లభి స్తుందన్నారు. ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, ఇతర శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ఉయ్యూరు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి యాకమూరు రోడ్డులో సోమవారం నిర్వహిం చిన స్పెషల్ డ్రైవ్‌లో మద్యం తాగి ద్విచక్ర వా హనం నడిపే వ్యక్తితో పాటు నంబరు ప్లేటు లేకుండా మోటార్ సైకిల్ నడుపుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై రాంబాబు తెలిపారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

కంకిపాడు: మండలంలోని వివిధ గ్రామా ల్లో ఏర్పాటు చేయనున్న వినాయకుడి విగ్ర హాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి అని ఎస్సై హనీష్ బాబు చెప్పారు. స్థానిక విలేకరు లతో సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా మండలంలోని వివిధ గ్రామాల్లో వినా యకుడి విగ్రహాల ఏర్పాటు చేస్తున్నారని, విగ్రహ ఏర్పాట్లకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా అను మతి లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విరిగిపడిన షట్టర్.. తప్పిన ప్రమాదం

తోట్లవల్లూరు: స్థానిక పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఓ షాపు షట్టర్ ఆదివారం ఒక్క సారిగా విరిగిపడింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని షాపు యజమాని సాంబశివరావు చెప్పాడు. షాపులు శిథిలావస్థకు చేరడంతో తక్షణ మర మ్మతులు చేపట్టాలని అధికారులను కోరాడు.


మొక్కలు నాటుతున్న నగర పంచాయతీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు

చెట్లను రక్షించడం అందరి బాధ్యత

ఉయ్యూరు: ప్రగతికి మెట్లయిన పచ్చని చెట్లను సంరక్షించడం అం దరి బాధ్యత అని నగర పంచాయతీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో సోమవారం స్థానిక కౌన్సిలర్లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణా నికి దోహదపడే చెట్లను నరకొద్దని, ప్రతి ఇంటా మొక్కలు నాటి సంర క్షించి పచ్చని ఉయ్యూ రుగా తీర్చిదిద్దాలన్నారు. వార్డు కౌన్సిలర్లు జరీనా బేగం, రజియా సుల్తానా, పుట్టి రోజామణి, చంటి, రాంబాబు, రఫీ తదితరులు పాల్గొన్నారు.


నోట్ పుస్తకాలు అందజేస్తున్న రోటరీ క్లబ్ అధ్యక్షుడు సంపత్‌కుమార్

నోట్ పుస్తకాల పంపిణీ

కాటూరు (ఉయ్యూరు): కాటూరు జడ్పీ హైస్కూల్‌లో 250 మంది విద్యార్థులకు ఉయ్యూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రూ.15 వేల విలువైన నోట్ పుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని క్లబ్ అధ్యక్షుడు ఎస్.సంపత్‌కు మార్ సూచించారు. రోటరీ క్లబ్ సేవలను తెలియజేశారు. హెచ్ఎం పి.మురళీకృష్ణ, రైతు పెద్ద సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


గుర్తింపు కార్డులు అందజేస్తున్న ఏవో శ్రీనివాస్

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు

ఉయ్యూరు: మండలంలో 629 మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చినట్లు మండల వ్యవసాయాధికారి శ్రీనివా స్ తెలిపారు. స్థానిక కార్యాలయంలో సోమవారం కౌలు రైతు లకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ మండలంలో 570 మంది రైతులకు కౌలు గుర్తింపు కా ర్డులు ఇవ్వాలన్నది లక్ష్యం కాగా 629 కార్డులు ఇచ్చామన్నారు. ఇప్పటి వరకు కార్డులు పొందిన వారు బ్యాంకుల నుంచి రూ.50 లక్షల వరకు రుణాలు పొందారని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే డైరీ



ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ మంగళవారం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

ఎమ్మెల్సీ డైరీ



ఎమ్మెల్సీ వెంకన్న మంగళవారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

క్లిక్.. పోస్ట్ (Click.. Post)

వన్‌టౌన్, కుమ్మరిపాలెం, విద్యాధరపురం, భవానీపురం, కబేళా, పాలప్రాజెక్టు, కొత్తపేట, చిట్టినగర్, పాతరాజరాజేశ్వరిపేట, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నెంబర్ 9700255566 -చిట్టినగర్

ఎగుడుదిగుడుగా చప్టాలు



ఆర్‌సీఎం స్కూల్ ఎదుట జోడు బొమ్మల రోడ్డులో కాల్వపై ఏర్పాటు చేసిన చప్టాలు ఎగుడుదిగుడుగా ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటిని సరి చేయించాలి. **-లక్ష్మణ్, స్థానికుడు**

సమాధానం : సమస్య నా దృష్టికి రాలేదు. సిబ్బందిని పంపి చప్టాలను సరి చేయిస్తా. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తా.

- శాంతకుమార్, ఏఈ, సర్కిల్-1

నేత్ర వ్యాధులపై అప్రమత్తం



విద్యార్థులకు కంటి పరీక్షలు

చిట్టినగర్ : విద్యార్థులు నేత్ర వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని 37వ డివిజన్ కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి అన్నారు. మ్యాక్స్ విజన్ ఐ ఆస్పత్రి ఆధ్వర్యాన సోమవారం మహంతీపురం కె.బి. టాలెంట్ స్కూల్లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కంటి వ్యాధులను నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెస్‌లో సత్తాచాటిన 'తేలప్రోలు' విద్యార్థి



విద్యార్థికి సర్టిఫికెట్‌ను అందజేస్తున్న ప్రిన్సిపాల్ గంగాధర్

చిట్టినగర్ : నగరంలో జరిగిన చదరంగం పోటీల్లో తమ స్కూల్ విద్యార్థులు సత్తా చాటి బహుమతులు గెలుపొందారని తేలప్రోలు రాజా హైస్కూల్ ప్రిన్సిపాల్ బి.గంగాధర్ అన్నారు. బెజవాడ చెస్ అకాడమీ నిర్వహించిన సబ్ జూనియర్ చెస్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థికి సోమవారం కొత్తపేట స్కూల్ ప్రాంగణంలో అభినందన సభ నిర్వహించి బహుమతులు, సర్టిఫికెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రుల తదితరులు పాల్గొన్నారు.

● పడితే అంతే

కేదారేశ్వరపేట ప్రభాస్ కాలేజీ వద్ద సైడు డ్రెయిన్ ప్రమాదకరంగా మారింది. కాలేజీకి ఆనుకున్న ఈ డ్రెయిన్ దాదాపు 20 అడుగుల లోతులో ఉంటుంది. గతంలో ఒకరు పడి తీవ్రంగా గాయపడ్డారు. ఇక్కడే ఆటో స్టాండ్ ఉండటంతో, ప్రయాణికులు ఇక్కడే నిల్చుంటారు. కాలేజీ సమీపంలో బారులు ఉండటంతో, మందుబాబులు ఇటుగా ఆటోల కోసం వస్తు దీనిలో పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అధికారులు డ్రెయిన్ వద్ద రక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

-కేదారేశ్వరపేట (పాతరాజరాజేశ్వరి పేట)



స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయరూ....



పెజ్జోనిపేట మెయిన్ రోడ్డు అంటేనే ప్రజలు భయపడుతున్నారు. మెయిన్ రోడ్డులో స్పీడ్‌బ్రేకర్లు లేకపోవడంతో వాహనాలు వేగంగా వెళ్తున్నాయి. రామవరప్పాడు వైపు, సింగ్‌నగర్ వైపు, రైల్వేస్టేషన్ వైపు వెళ్లే జంక్షన్ ఈ రోడ్డు సమీపంలో ఉంటుంది. నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. స్పీడ్‌బ్రేకర్లు లేకపోవడంతో వాహనాలు దూసుకెళ్తున్నాయి. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి స్పీడ్‌బ్రేకర్లు వేయాలని పలువురు కోరుతున్నారు.

రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు



మాసశివరాత్రిని పురస్కరించుకొని పాలఫ్యాక్టరీ సమీపంలో విజయదుర్గా రామలింగేశ్వర, పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలోని రామలింగేశ్వర స్వామికి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి పాలు, పెరుగు వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, ప్రత్యేక హోమం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

- చిట్టినగర్

చక్కెర పొంగలి పంపిణీ

వన్‌టౌన్ : పాతబస్తీలోని నవ్యాంధ్ర కామాక్షి స్వర్ణకార సంఘం అధ్యక్షుడు జింకా దివ్యనారాయణ ఆధ్వర్యంలో పేదలకు, స్వర్ణకారులకు సోమవారం చక్కెర పొంగలి పంపిణీ చేశారు. దివ్యనారాయణ మాట్లాడుతూ సోమవారం అమావాస్య సందర్భంగా పాతబస్తీలో స్వర్ణకారులందరూ దుకాణాలను కట్టేసినట్లు చేసినట్లు తెలిపారు. ఇటీవల చనిపోయిన స్వర్ణకారులు గొల్లపూడి సత్యనారాయణ, దివి అచ్యుతాచారి సంతాప కార్యక్రమం సందర్భంగా చక్కెర పొంగలి పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి ధమర్ సింగ్, సూర్యప్రకాష్, సంఘం ప్రధాన కార్యదర్శి కడారు వెంకటేశ్వరరావు, కోశాధికారి భాజావతి పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేయండి

కబేళా : ఊర్మిళానగర్ నుంచి కబేళా వరకు రోడ్డు గోతులు పడిందని సిటీ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి చుక్క ఓంకార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. వాహనాలు వెళ్తే దుమ్ము, ధూళి లేస్తోందని పేర్కొన్నారు. గోతుల కారణంగా ఎప్పుడ ఏ ప్రమాదం జరుగుతుందో అని ఆందోళన వ్యక్తం చేశారు.

పూడికలు తీశారు



చిట్టినగర్ : చనమోలు వెంకట్రావ్ ఫ్లైఓవర్ కింద పూడుకుపోయిన కె.ఎల్.రావునగర్ ప్రధాన ఔట్ ఫాల్ డ్రెయిన్‌లో సోమవారం వీఎంసీ అధికారులు పూడికతీత పనులు చేపట్టారు. శనివారం ఆంధ్రజ్యోతి ప్రచురించిన 'అట్టలా చెత్తాచెదారం' కథనానికి అధికారులు స్పందించి పూడికలు తీయించారు. చెత్త వ్యర్థాలను ట్రాక్టర్ల ద్వారా తరలించారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

టీడీపీ నేత శ్రీనివాసరావు మృతి



వన్‌టౌన్ : మల్లికార్జునపేట కొండ ప్రాంతంలో నివసిస్తున్న టీడీపీ నేత సంపర శ్రీనివాసరావు(58) ఆదివారం రాత్రి గుండెపోటుతో మరణించారు. శ్రీనివాసరావు అనారోగ్యానికి గురై ఓ ప్రైవేటు హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఇటీవల ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చారు. అయితే ఆదివారం రాత్రి గుండెపోటు రావడంతో అతని కుటుంబ సభ్యులు, స్థానికులు గవర్నర్‌పేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు తెలిపారు. శ్రీనివాసరావు కాళేశ్వరరావు మార్కెట్ సెక్రటరీగా పని చేశారు. టీడీపీ 25వ డివిజన్ అధ్యక్షుడిగా చేశారు. ఆయనకు భార్య, ముగ్గురు సంతానం ఉన్నారు. కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు, కె.ఆర్.మార్కెట్ అసోసియేషన్ అధ్యక్ష, సెక్రటరీలు ఎ.కొండ, ఎం.కృష్ణ ఆయన ఇంటికి వెళ్లి భౌతికకాయం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చంద్రన్న బీమా అందజేత

పాతరాజరాజేశ్వరి పేట : చంద్రన్న బీమాను సోమవారం కార్పొరేటర్ జయలక్ష్మి బాధిత కుటుంబానికి అందజేశారు. పాతరాజరాజేశ్వరిపేట 35గజాల ప్రాంతంలో స్థానికుడు గుర్రం ఏడుకొండలు ఆదివారం మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులకు రూ.5000 ఇచ్చారు. ఆమె మట్లాడుతూ మరణ ధ్రువీకరణ పత్రం అందగానే మిగిలిన రూ.25 వేలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో నేతలు రబ్బానీ, డి.వి. హరికృష్ణ, సోషల్ వర్కర్ భవాని తదితరులు పాల్గొన్నారు.

పేరుకున్న చెత్త

స్థానిక తిరుపతమ్మ గుడికి వెళ్లే కొండ ప్రాంతం పక్కన డ్రెయినేజీలో చెత్త, వ్యర్థాలు పేరుకున్నాయి. కొండ పైనుంచి వచ్చే మురుగు నీరు పారకుండా ఇవి అడ్డుపడుతున్నాయని స్థానికులు అంటున్నారు. దీంతో మురుగు పొంగుతోంది. దుర్వాసన వెదజల్లుతుండటంతో ఈప్రాంతవాసులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉంది.
- కబేళా



'సంక్షేమానికి' కోత

- గొల్లపాలెంగట్టు జోడుబొమ్మల సెంటర్‌లో స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యాన ధర్నా



స్త్రీ విముక్తి సంఘటన నేతల నిరసన

చిట్టినగర్ : పేదల సంక్షేమానికి ప్రభుత్వం కోత పెడుతోందని స్త్రీ విముక్తి సంఘటన నేతలు విమర్శించారు. నగదు బదిలీ రద్దు చేసి, రేషన్ డిపోల ద్వారా చక్కెర కిరోసిన్ తదితర నిత్యావసర సరుకులు అందించాలని, గ్యాస్‌పై సబ్సిడీని కొనసాగించాలని కోరుతూ కృష్ణా జిల్లా స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యాన సోమవారం గొల్లపాలెంగట్టు జోడు బొమ్మల సెంటర్‌లో మహిళలు ధర్నా నిర్వహించారు. సంఘటన జిల్లా కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ ఆహార భద్రతే ప్రభుత్వ లక్ష్యమని, పేదల సంక్షేమమే ధ్యేయమని చెప్పి అధికారంలోకి వచ్చిన టీడీపీ పేదలను ఇబ్బంది పెడుతోందన్నారు. రేషన్‌కు కోత పెట్టడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్నారు. జిల్లా అధ్యక్షురాలు రాధిక మాట్లాడుతూ కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ, పేదల పొట్ట కొడుతున్నారన్నారు. ప్రభుత్వ విధానాలకు నిరసనగా మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు సంఘటన సభ్యులు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చెత్త వాహనాలు

ఎవరి బళ్లు వారే బాగు చేయించుకోవాలి



చెత్త సేకరణ బండి ఇలా..

సత్యనారాయణపురం : చెత్త తరలించే వాహనాలు చెత్తగా తయారయ్యాయి. ఇవి మరమ్మతులకు గురైతే సిబ్బందే బాగు చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. 47వ శానిటరీ డివిజన్‌లో చెత్త తరలించే బళ్లు పది ఉన్నాయి. వాటిలో మూడు పాడయ్యాయి. వీటితోనే చెత్త తీసుకెళ్లాల్సి వస్తోంది. ఎప్పుడో ఇచ్చినవి కావడంతో చక్రాలు విరిగిపోయాయి. చివరకు పరిస్థితి ఎలా ఉందంటే అధికారులు చెత్తను ఎందుకు తరలించడం లేదని అడుగుతున్నారే కానీ వారికి సరిపడా బళ్లు ఇవ్వడం లేదు. దీంతో పారిశుధ్య సిబ్బందే వీటి మరమ్మతులకు జీతంలో కొంత ఖర్చు పెట్టాల్సి వస్తోంది. అధికారులు బళ్లు ఇవ్వాలని పారిశుధ్య సిబ్బంది కోరుతున్నారు. లేకపోతే ఒక బండిలో రెండు బళ్లకు సరిపోయే చెత్తను వేసుకొని భారంగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటోంది. సోమవారం ఉదయం చెత్తను వేసుకొని వెళ్తున్న బండి ఆంధ్రరత్న పార్కు సమీపంలో బరువుకు కుంగిపోయింది. దీన్ని తీసుకెళ్తున్న మహిళ మరో రిక్షాను తీసుకొచ్చి అందులో చెత్త వేసుకెళ్లింది.



చెత్త సేకరణ చేస్తున్న పారిశుధ్య కార్మికురాలు

వాహనాల కొరత వాస్తవమే

బళ్ల కొరత ఉన్నమాట వాస్తవమే. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో కొత్తవి ఇస్తామని చెప్పారు. మరో ఏడు వాహనాలు వస్తే ఇబ్బంది ఉండదు.
-సోమరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

నేడు, రేపు పీబీ సిద్ధార్థలో జాతీయ సదస్సు



మొగల్రాజపురం : విద్యార్థులు విద్యతోపాటు ఇతర రంగాల్లో రాణించేలా ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్ జాతీయ సెమినార్‌ను పి.బి. సిద్ధార్థలో మంగళ, బుధవారాల్లో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలిపారు. సోమవారం కళాశాల సెమినార్ హాల్లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. యూజీసీ స్టార్టప్ సౌజన్యంతో సిద్ధార్థ కళాశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న సెమినార్‌కు దేశం నలుమూలల నుంచి అధ్యాపకులు, విద్యార్థులు వచ్చి 60 పరిశోధనా పత్రాలను సమర్పించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సదస్సు గోడపత్రికను ఆవిష్కరించారు. సమావేశంలో డైరెక్టర్ వేమూరి బాబురావు, కళాశాల డీన్ రాజేష్ సి జంపాల, మీడియా ఇన్‌చార్జ్ డాక్టర్ రెహమన్, కళాశాల ఉపాధి కల్పనా అధికారి శ్రీధర్ పాల్గొన్నారు.

విద్యార్థులు అన్నింటా రాణించాలి



మౌనిక, శ్రావణలక్ష్మిని అభినందిస్తున్న మంత్రి పితాని సత్యనారాయణ



విజేతలతో రాకేష్ పబ్లిక్‌స్కూల్ ఉపాధ్యాయులు

చిట్టినగర్ : విద్యార్థులు అన్నింటా రాణించాలని కె.ఎల్.రావునగర్ రాకేష్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్వీరావు అన్నారు. రాష్ట్ర స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో నగదు బహుమతులు పొందిన విద్యార్థులకు సోమవారం స్కూల్ ప్రాంగణంలో అభినందన సభ నిర్వహించి బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ కౌండిన్య సేవా సమితి హైదరాబాద్ ఆధ్వర్యాన గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుపొందటం ఆనందంగా ఉందన్నారు. కార్మికశాఖమంత్రి పితాని సత్యనారాయణ నుంచి వీటిని అందుకున్నారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, ఎన్.లక్ష్మి, సాధిక, సురేఖ, కల్పన, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కుమారుడి అదృశ్యంపై ఫిర్యాదు

సత్యనారాయణపురం : కుమారుడి అదృశ్యంపై తల్లి సోమవారం సత్యనారాయణపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధురానగర్ పసుపుతోటలో దుర్గారావు నివసిస్తుంటాడు. ఇతనికి ఏడు నెలల క్రితం లక్ష్మితో వివాహమైంది. కొన్నిరోజులుగా వారి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం వారిమధ్య ఘర్షణ జరగడంతో దుర్గారావు ఆదివారం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తిరిగి రాక పోవడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. వారు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నాళ్లకెన్నాళ్లకు

- దేవినగర్‌లో డ్రెయిన్ల ఆధునీకరణ పనులు మొదలు
- మురుగునీటి పారుదలకు చర్యలు
- డిప్యూటీ మేయర్ రమణారావు

అజిత్‌సింగ్‌నగర్ :
దేవినగర్‌లో 20 ఏళ్ల క్రితం నిర్మించిన కాల్వలకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. ఇటీవల శివారు ప్రాంతాలు విస్తరించాయి. పెరిగిన జనాభాకుతోడు అక్కడ ఏళ్ల క్రితం నిర్మించిన డ్రెయిన్లు శిథిలమవ్వడంతో ఎక్కడి మురుగు అక్కడ నిలిచి దోమల ఉత్పత్తి కేంద్రంగా మారాయి. మురుగు సమస్యపై ఆంధ్రజ్యోతి వరుస కథనాలు ప్రచురించడంతో దేవినగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇటీవల స్వచ్ఛందంగా మురుగునీటిని బయటకు పంపించే చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో డిప్యూటీ మేయర్ రమణారావు సానుకూలంగా స్పందించారు. దేవినగర్ ఒకటో రోడ్డు నుంచి ఎనిమిదో రోడ్డు వరకు మురుగు పారుదలకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా దేవినగర్ మూడో రోడ్డులో పనులను సోమవారం డిప్యూటీ మేయర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దేవినగర్‌లో డ్రెయినేజీ వ్యవస్థ ప్రధాన సమస్యగా ఉందన్నారు. దీన్ని అధిగమించడానికి కార్పొరేషన్ చర్యలు చేపట్టిందన్నారు. రైల్వే స్థలాల్లో నిలుస్తున్న మురుగునీటిని పంపడానికి ప్రధాన డ్రెయిన్ల నిర్మాణ పనులు త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో 53వ డివిజన్ టీడీపీ నేతలు తంగిరాల విజయ్‌కుమార్, ఫణికుమార్, కాంట్రాక్టర్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



దేవినగర్‌లో డ్రెయిన్ల ఆధునీకరణ పనులు ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్ రమణారావు

క్రీడలకూ సమయం కేటాయించండి



విద్యార్థిని భవానిని అభినందిస్తున్న ఎం.జి.పి కుమార్, పీఈటీ వెంకటేశ్వరరావు, స్టాఫ్ సెక్రటరీ శ్యాంప్రసాద్ తదితరులు

సత్యనారాయణపురం : చదువుతో పాటు క్రీడలకూ కొంత సమయం కేటాయించాలని టీవీఆర్ పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు ఎం.జి.పి కుమార్ అన్నారు. దుర్గాపురం టీవీఆర్ పాఠశాల టెన్త్ విద్యార్థిని పి.భవాని బాల్‌బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన సందర్భంగా పాఠశాల ఆవరణలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆమెను అభినందించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. కార్యక్రమంలో పీఈటీ జె.వెంకటేశ్వరరావు, స్టాఫ్ సెక్రటరీ శ్యాంప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మంగళవారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

సీతన్నపేటలో రోడ్ల పనులు ప్రారంభం

గాంధీనగర్ : సీతన్నపేట జామి అప్పన్న వీధిలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు. కార్పొరేటర్ ముప్పా వెంకటేశ్వరరావు పనులు ప్రారంభించారు. రూ. 25 లక్షల వ్యయంతో మీసాల వారి వీధి, నాగం వారి వీధి, వాకమూడి వారి వీధుల్లో రోడ్లను వేయనున్నారు. టీడీపీ డివిజన్ అధ్యక్షుడు బోను సుందరయ్య, బోను ప్రసాద్, రామచంద్రరావు, ఎం.బాబూరావు పాల్గొన్నారు.



సింగ్‌నగర్, పాయకాపురం, సత్యనారాయణపురం, గాంధీనగర్, మధురానగర్, గవర్నర్‌పేట, సూర్యారావుపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు.
మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 8885972333 -సత్యనారాయణపురం

ఎన్నాళ్లకెన్నాళ్లకు

- దేవినగర్‌లో డ్రెయిన్ల ఆధునీకరణ పనులు మొదలు
- మురుగునీటి పారుదలకు చర్యలు
- డిప్యూటీ మేయర్ రమణారావు

అజిత్‌సింగ్‌నగర్ : దేవినగర్‌లో 20 ఏళ్ల క్రితం నిర్మించిన కాల్వలకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. ఇటీవల శివారు ప్రాంతాలు విస్తరించాయి. పెరిగిన జనాభాకుతోడు అక్కడ ఏళ్ల క్రితం నిర్మించిన డ్రెయిన్లు శిథిలమవ్వడంతో ఎక్కడి మురుగు అక్కడ నిలిచి దోమల ఉత్పత్తి కేంద్రంగా మారాయి. మురుగు సమస్యపై ఆంధ్రజ్యోతి వరుస కథనాలు ప్రచురించడంతో దేవినగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇటీవల స్వచ్ఛందంగా మురుగునీటిని బయటకు పంపించే చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో డిప్యూటీ మేయర్ రమణారావు సానుకూలంగా స్పందించారు. దేవినగర్ ఒకటో రోడ్డు నుంచి ఎనిమిదో రోడ్డు వరకు మురుగు పారుదలకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా దేవినగర్ మూడో రోడ్డులో పనులను సోమవారం డిప్యూటీ మేయర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దేవినగర్‌లో డ్రెయినేజీ వ్యవస్థ ప్రధాన సమస్యగా ఉందన్నారు. దీన్ని అధిగమించడానికి కార్పొరేషన్ చర్యలు చేపట్టిందన్నారు. రైల్వే స్థలాల్లో నిలుస్తున్న మురుగునీటిని పంపడానికి ప్రధాన డ్రెయిన్ల నిర్మాణ పనులు త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో 53వ డివిజన్ టీడీపీ నేతలు తంగిరాల విజయ్‌కుమార్, ఫణికుమార్, కాంట్రాక్టర్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.


దేవినగర్‌లో డ్రెయిన్ల ఆధునీకరణ పనులు ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్ రమణారావు

నిత్యం లీకులే..!


పాయకాపురం పోలీస్‌స్టేషన్ ఎదుట నూజివీడు రహదారి పక్కన

కండ్రిక కాలనీ నుంచి వాంబేకాలనీ వరకు ఉన్న డ్రెయినేజీ ప్రధాన పైపు లైన్ పలుచోట్ల లీకవుతోంది. పైపులైన్ పగిలి నెలలు గడుస్తున్నా పట్టించుకున్నవారే లేరు. దీంతో పంపింగ్ స్టేషన్‌కు చేరాల్సిన మురుగునీరు ఇళ్ల మధ్యే నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. మురుగు నీటిని తరలించడానికి గతంలో కండ్రికకాలనీ నుంచి వాంబేకాలనీ వరకు భారీ పైపు లైన్‌ను ఏర్పాటు చేశారు. అయితే ప్రధాన పైపులైన్ పాయకాపురం పోలీస్ స్టేషన్ ఎదురుగా నూజివీడు రహదారిపై, శాంతినగర్ ఏటీఎంల వద్ద, వాంబే కాలనీరోడ్డులో పగిలిపోయింది. మురుగునీరు సైడ్ కాల్వల్లో కలిసి దుర్వాసన వెదజల్లుతోంది. పైపులైన్ పగిలి దాదాపు నాలుగు నెలలు గడుస్తున్నా అధికారులు రాకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణం పైపులైన్‌కు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.


శాంతినగర్ ఏటీఎం వద్ద

\- పాయకాపురం

ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే చర్యలు

సత్యనారాయణపురం : రోడ్లపై వాహనాలు నిలిపితే చర్యలు తీసుకుంటామని సీఐ రామకృష్ణ హెచ్చరించారు. సాంబమూర్తి రోడ్డు కూర్మయ్య వంతెన నుంచి కొత్త వంతెన వరకూ సోమవారం ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రోడ్లకు ఇరువైపులా నిలిపి ఉన్న వాహనాలను తొలగించారు. సాంబమూర్తి రోడ్డులో రోజుల తరబడి నిలిపిన రెండు కార్లను టోయింగ్ వ్యాన్ ద్వారా తరలించారు. ఆయన మాట్లాడుతూ సాంబమూర్తి రోడ్డులో తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోందని, ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా ప్రత్యేక డ్రైవ్ చేపట్టామన్నారు. ఇక్కడి మాల్ వద్ద వాహనాలు రోడ్డుపై పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ డ్రైవ్‌లో ఎస్సై బోస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇనుపచువ్వలు కనిపిస్తున్నా పట్టించుకోరా..


శాంతినగర్‌లో చప్టా పగిలి బయటకు కనిపిస్తున్న ఇనుపచువ్వలు


మరోచోట ఇలా..

శాంతినగర్ ప్రాంతంలో సైడు కాల్వలపై ఏర్పాటు చేసిన చప్టాలు ధ్వంసమవుతున్నాయి. ఇనుపచువ్వలు బయటపడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. ఇప్పటికే శాంతినగర్, ప్రకాష్‌నగర్ ప్రాంతాల్లో పలుచోట్ల చప్టాలు పగిలి ఇనుప చువ్వలు బయటకు వచ్చి ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. మరికొన్నిచోట్ల గోతులు పడి వాహనచోదకులను ఇబ్బంది పెడుతున్నాయి. రాత్రిళ్లు ఇనుపచువ్వలు తగిలి పలువురు గాయపడ్డారని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి వీటిని మార్చాలని కోరుతున్నారు.

\- పాయకాపురం

క్రీడలకూ సమయం కేటాయించండి


విద్యార్థిని భవానిని అభినందిస్తున్న ఎం.జి.పి కుమార్, పీఈటీ వెంకటేశ్వరరావు, స్టాఫ్ సెక్రటరీ శ్యాంప్రసాద్‌తదితరులు

సత్యనారాయణపురం : చదువుతో పాటు క్రీడలకూ కొంత సమయం కేటాయించాలని టీవీఆర్ పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు ఎం.జి.పి కుమార్ అన్నారు. దుర్గాపురం టీవీఆర్ పాఠశాల టెన్త్ విద్యార్థిని పి.భవాని బాల్‌బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన సందర్భంగా పాఠశాల ఆవరణలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆమెను అభినందించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. కార్యక్రమంలో పీఈటీ జె.వెంకటేశ్వరరావు, స్టాఫ్ సెక్రటరీ శ్యాంప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తరలించని వ్యర్థాలు.. తొలగని ఇబ్బందులు..


గద్దె వెంకట్రామయ్యనగర్ ప్రధాన రోడ్డు వెంట చెత్త, వ్యర్థాలు

అజిత్‌సింగ్‌నగర్ : స్వచ్ఛతకు సహకరించాలని పాలకులు కోరుతున్నా.. క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి కనిపించడం లేదు. ఎందుకంటే పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యం.. కొందరి స్థానికులు తీరుతో ఇబ్బందులు తప్పడం లేదు. దీనికి తార్కాణం జీవీఆర్‌నగర్, దావు బుచ్చయ్య కాలనీలకు ప్రధాన రోడ్డుగా ఉన్న బుడమేరు కాల్వ వెంట రహదారి. ఇటువస్తే ముక్కు మూసుకోవాల్సిందే. మధురానగర్ వంతెన నుంచి జీవీ నగర్ రోడ్డు వెంట పారిశుధ్య సిబ్బంది స్థానికంగా సేకరించిన చెత్త, వ్యర్థాలను డంప్ చేస్తుండటంతో ఇటుగా రాకపోకలు సాగించే వారు ఇబ్బంది పడుతున్నారు. శివారు విస్తరిస్తున్న నేపథ్యంలో రోడ్లను అభివృద్ధి చేసి, కాల్వ గట్లను సుందరీకరించాల్సిన కార్పొరేషన్ ఆ దిశగా చర్యలు చేపట్టకుండా చెత్తను డంప్ చేయడం విమర్శలకు తావిస్తోంది. ఈ కట్టపై వనం- మనం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటి స్వచ్ఛ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయరూ..

పెజ్జోనిపేట (పాతరాజరాజేశ్వరిపేట) : పెజ్జోనిపేట మెయిన్ రోడ్డు అంటేనే ప్రజలు భయపడుతున్నారు. మెయిన్‌రోడ్డులో స్పీడ్‌బ్రేకర్లు లేకపోవడంతో వాహనాలు వేగంగా వెళ్తున్నాయి. ఈ రోడ్డు సమీపంలో రామవరప్పాడు వైపు, సింగ్‌నగర్ వైపు, రైల్వేస్టేషన్ వైపు వెళ్లే జంక్షన్ ఉంటుంది. నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. స్పీడ్‌బ్రేకర్లు లేకపోవడంతో వాహనాలు దూసుకెళ్తున్నాయి. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి స్పీడ్‌బ్రేకర్లు వేయాలని పలువురు కోరుతున్నారు.



అటు నిండుగా.. ఇటు పూడుకుపోయి..



ఉడాకాలనీలో పూడుకుపోయిన డ్రెయిన్

- ఉడాకాలనీ ప్రారంభించినప్పటి డ్రెయిన్లు..
- కాల్వల నిర్వహణ అధ్వానం.. పట్టించుకునే వారే లేరు
- మురుగు పోయే దారి లేక ఇళ్ల ముంగిటే..
- దోమల ఉత్పత్తి కేంద్రాలుగా ఖాళీ స్థలాలు



నిండి పైకి వస్తున్న మురుగు

పాయకాపురం : ఉడా కాలనీ పేరు వినడానికి ఘనంగా ఉన్నా.. సైడ్‌డ్రెయిన్ల నిర్వహణ అధ్వానంగా ఉంది. ఇక్కడ ఒకచోట కాల్వలు పొంగుతుంటే మరోచోట మట్టితో పూడుకుపోయి కనిపిస్తున్నాయి. ఒక్కోచోట ఒక్కోలా ఉన్న కాల్వల తీరు చూస్తే ఇక్కడ పారిశుధ్య నిర్వహణ ఎలా ఉందో అర్థమవుతుంది. ఉడా ఎల్ఐజీ కాలనీలో సుమారు రెండువందల కుటుంబాలు నివసిస్తున్నాయి. ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులు ఇక్కడ ఎక్కువ. కాలనీ ఏర్పాటు సమయంలో నిర్మించిన డ్రెయిన్లు కావడంతో ఇటీవల జరిగిన యూజీడీ పనులు, రోడ్ల ఏర్పాటుతో పూర్తిగా ధ్వంసమయ్యాయి. తర్వాత సైడ్‌డ్రెయిన్లు నిర్మించలేదు. దీంతో వాడుకనీటితోపాటు వర్షంనీరు వెళ్లే దారిలేక ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయి.

వింత పరిస్థితి

పారిశుధ్య సిబ్బంది నిర్వాకంతో ఒకచోట డ్రెయిన్లు పొంగుతుంటే మరోచోట పూడిపోయి కనిపిస్తున్నాయి. డ్రెయిన్లు పూడుకుపోవడంతో మిగిలిన కాల్వలు కదలని పరిస్థితి కనిపిస్తోంది. పూడికతీయకుండా సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.



ఖాళీ స్థలాల్లో మురుగు

ఖాళీ స్థలాల్లోకి మురుగునీరు

మురుగు కదలకపోవడంతో పక్కనే ఉన్న ఖాళీ స్థలాల్లోకి చేరుతోంది. దీంతో ఖాళీస్థలాలు మురుగు నీటి తటాకాల్లా మారి దోమల ఉత్పత్తి కేంద్రాలయ్యాయి. దీంతో కంటిపై కునుకు ఉండటం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

కాల్వలు నిర్మించాలి



ఉడాకాలనీతో పాటుగా రాజీవ్‌నగర్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఇలాగే ఉంది. అధికారులు డ్రెయిన్లు నిర్మించాలి. మురుగునీటి పారుదలకు ఆటంకం లేకుండా చూడాలి.

-టి.శివ

చెత్త వాహనాలు

ఎవరి బళ్లు వారే బాగు చేయించుకోవాలి



చెత్త సేకరణ బండి ఇలా..

సత్యనారాయణపురం : చెత్త తరలించే వాహనాలు చెత్తగా తయారయ్యాయి. ఇవి మరమ్మతులకు గురైతే సిబ్బందే బాగు చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. 47వ శానిటరీ డివిజన్‌లో చెత్త తరలించే బళ్లు పది ఉన్నాయి. వాటిలో మూడు పాడయ్యాయి. వీటితోనే చెత్త తీసుకెళ్లాల్సి వస్తోంది. ఎప్పుడో ఇచ్చినవి కావడంతో చక్రాలు విరిగిపోయాయి. చివరకు పరిస్థితి ఎలా ఉందంటే అధికారులు చెత్తను ఎందుకు తరలించడం లేదని అడుగుతున్నారే కానీ వారికి సరిపడా బళ్లు ఇవ్వడం లేదు. దీంతో పారిశుధ్య సిబ్బందే వీటి మరమ్మతులకు జీతంలో కొంత ఖర్చు పెట్టాల్సి వస్తోంది. అధికారులు బళ్లు ఇవ్వాలని పారిశుధ్య సిబ్బంది కోరుతున్నారు. లేకపోతే ఒక బండిలో రెండు బళ్లకు సరిపోయే చెత్తను వేసుకొని భారంగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటోంది. సోమవారం ఉదయం చెత్తను వేసుకొని వెళ్తున్న బండి ఆంధ్రరత్న పార్కు సమీపంలో బరువుకు కుంగిపోయింది. దీన్ని తీసుకెళ్తున్న మహిళ మరో రిక్షాను తీసుకొచ్చి అందులో చెత్త వేసుకెళ్లింది.



చెత్త సేకరణ చేస్తున్న పారిశుధ్య కార్మికురాలు

వాహనాల కొరత వాస్తవమే

బళ్ల కొరత ఉన్నమాట వాస్తవమే. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో కొత్తవి ఇస్తామని చెప్పారు. మరో ఏడు వాహనాలు వస్తే ఇబ్బంది ఉండదు.

-సోమరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులకు చెక్



దేవినగర్‌లో జరిగిన అవగాహన ర్యాలీలో డిప్యూటీ మేయర్ రమణారావు

అజిత్‌సింగ్‌నగర్ : పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులకు చెక్ పెట్టవచ్చని డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణారావు అన్నారు. వైరల్ జ్వరాల ప్రభావం కనిపిస్తుండటంతో దేవినగర్‌లో సోమవారం ప్రజారోగ్య, మలేరియా సిబ్బందితో కలసి డిప్యూటీ మేయర్ స్వచ్ఛభారత్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పారిశుధ్య కార్మికులు కాల్వల వెంట పిచ్చి మొక్కలు, పచ్చగడ్డిని తొలగించారు. డ్రెయిన్లలో పైరత్రం చల్లారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, టీడీపీ డివిజన్ నేతలు ఫణికుమార్, తంగిరాల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమానికి' కోత

స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యాన ధర్నా

చిట్టినగర్ : పేదల సంక్షేమ పథకాలకు ప్రభుత్వం కోత పెడుతోందని స్త్రీ విముక్తి సంఘటన నేతలు విమర్శించారు. నగదు బదిలీ రద్దు చేసి, రేషన్ డిపోల ద్వారా చక్కెర కిరోసిన్ తదితర నిత్యావసర సరుకులు అందించాలని, గ్యాస్‌పై సబ్సిడీని కొనసాగించాలని కోరుతూ కృష్ణా జిల్లా స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యాన సోమవారం గొల్లపాలెంగట్టు జోడు బొమ్మల సెంటర్‌లో మహిళలు ధర్నా నిర్వహించారు. సంఘటన జిల్లా కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ ఆహర భద్రతే ప్రభుత్వ లక్ష్యమని, పేదల సంక్షేమమే ధ్యేయమని చెప్పి అధికారంలోకి వచ్చిన టీడీపీ పేదలను ఇబ్బంది పెడుతోందన్నారు. జిల్లా అధ్యక్షురాలు రాధిక మాట్లాడుతూ కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ, పేదల పొట్ట కొడుతున్నారన్నారు. ప్రభుత్వ విధానాలకు నిరసనగా మహిళలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు సంఘటన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు పీబీ సిద్ధార్థలో జాతీయ సదస్సు

మొగల్రాజపురం : విద్యార్థులు విద్యతోపాటు ఇతర రంగాల్లో రాణించేలా ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్ జాతీయ సెమినార్‌ను పి.బి. సిద్ధార్థలో మంగళ, బుధవారాల్లో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలిపారు. సోమవారం కళాశాల సెమినార్ హాల్లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. యూజీసీ స్టార్టప్ సౌజన్యంతో సిద్ధార్థ కళాశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న సెమినార్‌కు దేశం నలుమూలల నుంచి అధ్యాపకులు, విద్యార్థులు వచ్చి 60 పరిశోధనా పత్రాలను సమర్పించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సదస్సు గోడపత్రికను ఆవిష్కరించారు. సమావేశంలో డైరెక్టర్ వేమూరి బాబురావు, కళాశాల డీన్ రాజేష్ సి జంపాల, మీడియా ఇన్‌చార్జ్ డాక్టర్ రెహమన్, కళాశాల ఉపాధి కల్పనా అధికారి శ్రీధర్ పాల్గొన్నారు.



సెమినార్ గోడపత్రికను అవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డీన్ రాజేష్, డైరెక్టర్ బాబురావు

కుమారుడి అదృశ్యంపై ఫిర్యాదు

సత్యనారాయణపురం : కుమారుడి అదృశ్యంపై తల్లి సోమవారం సత్యనారాయణపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. మధురానగర్ పసుపుతోటలో దుర్గారావు నివసిస్తుంటాడు. ఇతనికి ఏడు నెలల క్రితం లక్ష్మితో వివాహమైంది. కొన్నిరోజులుగా వారి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం వారిమధ్య ఘర్షణ జరగడంతో దుర్గారావు ఆదివారం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తిరిగి రాకపోవడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. వారు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులు అన్నింటా రాణించాలి

చిట్టినగర్ : విద్యార్థులు అన్నింటా రాణించాలని కె.ఎల్.రావునగర్ రాకేష్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్వీరావు అన్నారు. రాష్ట్ర స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో నగదు బహుమతులు పొందిన విద్యార్థులకు సోమవారం స్కూల్ ప్రాంగణంలో అభినందన సభ నిర్వహించి బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ కౌండిన్య సేవా సమితి హైదరాబాద్ ఆధ్వర్యాన గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుపొందటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, ఎన్.లక్ష్మి, సాధిక, సురేఖ, కల్పన, జ్యోతి పాల్గొన్నారు.

స్పందించారు.. పూడికలు తీశారు



ఎన్నార్పీ రోడ్డులో.. పూడికల తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

సత్యనారాయణపురం : ఎన్నార్పీ రోడ్డులోని డ్రెయిన్లలో పూడికలు తీశారు. ఈ రోడ్డుకిరువైపులా ఉన్న డ్రెయిన్‌లో మురుగు పారక దుర్గంధం వెదజల్లుతుండటంతో ఆంధ్రజ్యోతి కథనం ప్రచురించింది. దీనిపై స్పందించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి.సోమరాజు, డ్రెయినేజీ సెక్షన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు సోమవారం సాయంత్రం కాల్వలో పూడికలు తీయించారు. నిలిచిన నీటిని మెషిన్‌తో తీయించారు. టీడీపీ స్థానిక నేతలు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్‌కు సత్కారం

పటమట : సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా సోమవారం పదో డివిజన్ పప్పులమిల్ సెంటర్ వద్ద ఉన్న కృష్ణా గోదావరి అపార్టుమెంట్ల వద్ద సీనియర్ సిటిజన్లను అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి జక్కా శ్రీనివాస రావు ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో పువ్వాడ బుచ్చిబాబు అపార్టుమెంటు వాసులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మంగళవారం పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.



కడియాల శివరామకృష్ణయ్య పార్కు



ధ్వంసమైన ప్రధాన గేట్



తుప్పు పట్టిన ఆటపరికరాలు

అభివృద్ధికి దూరంగా...

● వసతులు కరువైన కడియాల శివరామకృష్ణయ్య పార్కు
● అధికారుల నిర్లక్ష్యంతో తుప్పుపట్టిపోతున్న ఆటపరికరాలు

ఆహ్లాదం పంచాల్సిన పార్కు అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో నిర్లక్ష్యానికి చిహ్నంగా నిలుస్తోంది. పిచ్చిమొక్కలు పెరిగి, ఆట పరికరాలు తుప్పుటి, మొక్కలు ఎండిపోవడంతో కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భారతీనగర్ : ఆహ్లాదం కలిగించాల్సిన పార్కు అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి దూరంగా వుంది. రెండో డివిజన్ భారతీనగర్‌కాలనీలోని కడియాల శివరామకృష్ణయ్య వీఎంసీ పార్కుకు వసతులు కరువయ్యాయి. కాలనీ ఏర్పాటు చేసిన సమయంలో ఐదో రోడ్డులో స్థానికులు సుమారు 500 గజాల స్థలంలో పార్కును అభివృద్ధి చేశారు. నాటి నుంచి అభివృద్ధికి అయ్యే ఖర్చులో సగం కార్పొరేషన్, మిగతా సగం కాలనీ పెద్దలు భరిస్తూ పదేళ్లపాటు పర్యవేక్షిస్తూ వచ్చారు. ఐదేళ్ల నుంచి కార్పొరేషన్ నిధులు మంజూరు కాకపోవడంతో మొత్తం ఖర్చు కాలనీ వాసులు భరించలేక పార్కు మూసివేశారు. దీంతో అందులోని ఆటపరికరాలు తుప్పుపట్టి, గ్రీనరీ ఎండిపోతోంది. చుట్టూ వున్న ప్రహరీ, ప్రధాన గేటు ధ్వంసమయ్యాయి. దీంతో ఆహాదం కోసం పక్క కాలనీకి వెళ్లవలసి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. ప్రస్తుతం పార్కు ఆకతాయిలకు అడ్డాగా మారింది. మందుబాబులు రాత్రివేళలో ఇక్కడ మద్యం తాగుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై కాలనీవాసులు మండిపడుతున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.



పార్కులో పడేసిన మద్యం సీసాలు

పంటకాలువలో దోమల బెడద



పంటకాలువలో వ్యర్థాలు

భారతీనగర్ : మురుగు కాల్వల్లో వ్యర్థాలు పేరుకుపోవడంతో స్థానికులు ఇక్కట్లు పడుతున్నారు. రెండో డివిజన్ గురునానక్‌నగర్, సుబ్బారావుకాలనీ, భారతీనగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, నాగార్జుననగర్, శ్రీరామచంద్రనగర్‌లోని కనకదుర్గానగర్ కాలనీ సమీపంలో మురుగు కాల్వ వుంది. దానిలోని వ్యర్థాలు తొలగించక పోవడంతో పూడికతో నిండిపోయి, దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు కూడా విజృంభిస్తున్నాయని వాపోతున్నారు.



మాచవరం డౌన్‌లో రోడ్డుపైన లేచిన కంకర

ధ్వంసమైన రోడ్డు

మాచవరం : మాచవరం డౌన్‌లో వర్షానికి రోడ్డుపై కంకర బయటపడింది. దీంతో వాహన చోదకులకు తరచూ ప్రమాదాలు జరిగి గాయాల పాలవుతున్నారు. అధికారులు గత ఏడాదే రోడ్డును ఏర్పాటు చేశారు. వర్షానికి రోడ్డు ధ్వంసమై కంకర బయటపడింది. ఐదేళ్లపాటు ఉండాల్సిన రోడ్డు ఏడాదికే దెబ్బ తింది. అధికార్లు స్పందించి మరమ్మతులు చేయాలని వాహనచోదకులు కోరుతున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సాంబశివరావు

ప్రభుత్వ ఉత్తర్వులు అమలు చేయాలి

ఆటోనగర్ : ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సు 60 ఏళ్లకు పెంచడం అభినందనీయమని ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి ఎ.సాంబశివరావు అన్నారు. ఆటోనగర్ ఏపీఐఐసీ కార్యాలయంలో సోమవారం ప్రభుత్వ రంగసంస్థల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు వెంటనే అమలు చేయాలన్నారు. తమ ఉద్యోగుల పదవీవిరమణ వయస్సు 60 ఏళ్లకు పెంచేందుకు కృషి చేసిన ఉద్యోగుల జేఏసీ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో సంఘం నేతలు వై.యు.భాస్కర్, ఓ.భాస్కరరావు, డి.చంద్రశేఖర్, ఎస్.రవికుమార్, శైలజా, ప్రకాష్‌కుమార్, ఏపీఐఐసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

వీటిని తొలగించరూ!

భారతీనగర్ (క్రీస్తురాజుపురం) : మూడో డివిజన్ పరిధిలోని క్రీస్తురాజుపురం సర్వీస్‌రోడ్డులో పెద్దబావి సెంటర్ వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మ్ చుట్టూ పిచ్చిమొక్కలు అల్లుకుపోయి ప్రమాదకరంగా మారాయి. వాటి వల్ల తరుచు విద్యుత్ అంతరాయం కలుగుతోందని, అంతేకాక తరచు మంటలు కూడా వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ అల్లుకున్న పిచ్చిమొక్కలు

పూర్తికావస్తున్న గుణదల ప్రీస్కూల్ పనులు

భారతీనగర్ : పేదరికానికి దిగువస్థాయిలో ఉన్న కుటుంబాల చిన్నారులకు కూడా మంచి విద్య, ఆంగ్ల బోధన అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రీస్కూల్స్‌ను ఏర్పాటు చేస్తోంది.

రెండో డివిజన్ గుణదలలోని దాసరి వెంకటగిరిధర్ కుమార్ - అవంతి నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో ఖాళీగా వున్న మూడు గదులను తీసుకుని ప్రీస్కూలు ఏర్పాటు చేస్తున్నారు. స్కూల్లోని గదుల్లో చిన్నారుల కోసం గోడలపై తెలుగు, ఆంగ్ల అక్షరాలు, కార్టూన్‌లతో కూడిన బొమ్మలు, జంతువులు, పక్షి, జాతీయజెండా, ఎల్‌ఈడీ టీవీ, కూరగాయల బొమ్మలు, నీటిలో జీవరాశులు, జంతువులు, పోషకాహార పదార్థాలు, వేశారు. ప్రీ స్కూలు పనులు పూర్తి కావస్తున్నాయని త్వరలో ప్రారంభిస్తామని సంబంధిత అధికారులు తెలిపారు.



రోజువారి దినచర్యకు సంబంధించిన చిత్రాలు, పక్కన జంతువులు, పక్షుల బొమ్మలు



విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్న షేక్ సైదులు

విద్యావంతులకే సమాజంలో గుర్తింపు

● నూర్‌బాషా సంఘం గౌరవాధ్యక్షుడు సైదులు

ఆటోనగర్ : సమాజంలో విద్యావంతులకే గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని నూర్‌బాషా ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షుడు షేక్‌సైదులు అన్నారు. జిల్లా నూర్‌బాషా ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డొంకరోడ్డులోని ఆషా ఫంక్షన్ హాల్‌లో సోమవారం విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు పంపిణీ చేశారు. ఈ స్కాలర్‌షిప్‌లు విద్యార్థులను ప్రొత్సహించేందుకేనన్నారు. కార్యక్రమంలో ఈడ్పుగల్లు సర్పంచ్ మహబూబ్ సుభాని, సంఘం అధ్యక్షుడు షేక్ బాషా, సంఘం గౌరవ సలహాదారుడు షేక్ కాలేషా వలి మాట్లాడారు. సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ అల్లానబి, జాయింట్ సెక్రటరీ వైజాక్ మస్తాన్ చాన్‌బాషా పాల్గొన్నారు.

శివగిరిలో ప్రత్యేక పూజలు

మొగల్రాజపురం : సోమా అమావాస్య సందర్భంగా మొగల్రాజపురం శివగిరి క్షేత్రంలో శివునికి విశేష మహ రుద్రాభిషేకం సోమవారం జరిగింది. ఉదయం నుంచే భక్తులు విశేషసంఖ్యలో విచ్చేశారు. ప్రత్యేక పూజలో ఫ్యామిలీ కోర్టు జడ్జి పార్థసారథి, రేడియో జాకీ దాస్, శివ గిరి వ్యవస్థాపకుడు మల్లికార్జున శర్మ పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలో పాల్గొన్న ఫ్యామిలీ కోర్టు జడ్జి పార్థసారథి, వ్యవస్థాపకుడు మల్లికార్జునశర్మ

సమస్యల వలయంలో ...



ముస్లింవీధిలో రాకపోకలకు అడ్డంగా ఉన్న ఇసుక, కంకర గుట్టలు



ఇసుకదిబ్బ అడ్డుగా ఉండడంతో వెళ్లేదారిలేక బారులుతీరిన వాహనాలు

● మాచవరం ముస్లింవీధి, మారుతినగర్, వీరయ్య వీధుల్లో ఇలా

మాచవరం : 4, 6 డివిజన్లలోని మాచవరం ముస్లింవీధి, మారుతీనగర్ వీరయ్యవీధు ల్లోని ప్రజలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ముస్లింవీధి మసీదు సమీపంలో భవన నిర్మాణ పనుల నిమిత్తం ఇసుక, కంకర రోడ్డుపై అడ్డదిడ్డంగా వదిలివేశారు. దీంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వీధి చివరిలో ఉండేవారు తమ నివాసాల వద్దకు వాహనాలను తీసుకు వెళ్లలేక మార్గ మధ్యంలోనే వదిలి వెళ్లావల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో వాహనాలకు భద్రత కరువైందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మారుతీనగర్ వీరయ్యవీధిలోని రేషన్ దుకాణం వద్ద నిత్యం మ్యాన్ హోల్ పొంగిపొర్లుతోంది. పక్కనే డ్రెయినేజీ పూడిక తీయకపోవడంతో పొంగి వీధిలోకి మురుగు చేరి దుర్గంధం వెదజల్లుతోంది. కార్పొరేషన్ సిబ్బందికి ఫిర్యాదు చేసినా పట్టిం చుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇకనైనా స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



పిన్నమనేని క్లినిక్ ఎదురుగా పూడ్చకుండా వదిలేసిన గుంత

సీఎం వస్తున్నారంటూ కొన్నిచోట్లే మరమ్మతులు

● పిన్నమనేని క్లినిక్ రోడ్డుపై వివక్ష

మొగల్రాజపురం : పిన్నమనేని క్లినిక్ రోడ్డులో ఇటీవల ఓ కార్పొరేట్ సంస్థ కేబుల్ పనుల నిమిత్తం తవ్వినగోతుల్లో అధికా రులు కొన్నింటికి మాత్రమే మరమ్మతులు చేసి మిగిలిన వాటిని వదిలేశారు. విషయం ఆరా తీయగా ఆ రోడ్డులో ఓ కళాశాలలో నిర్వహించిన అగ్రిఎక్స్‌పోకు సీఎం వస్తున్నారని తెలిసి అధికారు లు మూడు గోతులు మాత్రమే పూడ్చారు. సెవన్‌డేస్ హోటల్, పిన్నమనేని క్లినిక్ వద్ద ఉన్న గోతులు వదిలేశారు. దీంతో కార్లు, ఆటోల వెనుక వచ్చే ద్విచక్రవాహనదారులకు గోతులు కన్పించక ప్రమాదల పాలౌతున్నారు. వెంటనే స్పందించి మిగిలిన గోతులు కూడా పూడ్చాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇంటి స్థలం విషయమై ఇరుపక్షాల మధ్య గొడవ

● మొగల్రాజపురం కొండ ప్రాంతంలో ఉద్రిక్తత

● కేసు నమోదు చేసిన పోలీసులు

గుణదల : ఇంటి స్థలం నాదంటే నాదంటూ ఇరుపక్షాల మధ్య గొడవ చోటుచేసు కోవడంతో మొగల్రాజపురం కొండ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. మొగల్రాజపురం కొండపై ఉంటున్న చంద్రమౌళికి ఖాళీ స్థలం ఉంది. దానికి ఆయన పన్ను కూడా చెల్లిస్తున్నాడు. కొంతకాలంగా అక్కడ నివాసం ఉండడం లేదు. దీంతో అదే ప్రాంతా నికి చెందిన విద్యాసాగర్ ఆ స్థలంలో రేకులషెడ్డు నిర్మించి ఏకంగా కాపురం పెట్టే శాడు. సమాచారం తెలుసుకున్న చంద్రమౌళి కొండపైకి చేరుకుని తక్షణమే ఖాళీ చేయాలని కోరాడు. అందుకు అతను నిరాకరించాడు. స్థానిక కార్పొరేటర్ భర్త రత్నా కర్ మరికొంత మందితో చెప్పించినా ప్రయోజనం లే కపోయింది. విద్యాసాగర్ భార్య ఇంటి కప్పు రేకులను పగలకొట్టి హడావిడి చేసే ప్రయత్నం చేసింది. దీంతో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. సమాచారం అందుకున్న మాచవరం సీఐ ఉమామహేశ్వరరావు ఘటనా స్థలానికి చేరుకుని పూర్వాపరాలు సేకరించారు. ఇరుపక్షాల వాదనలు విని స్థలం ఎవరిదన్నది రెవెన్యూ శాఖ నిగ్గుతేల్చాల్సి ఉందని, సదరు సమస్యను అర్బన్ తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.



గంగానమ్మగుడి వద్ద అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ చందన సురేష్

గంగానమ్మ గుడి వద్ద అన్నదానం

కృష్ణలంక : కృష్ణలంక 24వ డివిజన్‌లోని భ్రమరాంబాపురంలోని గంగానమ్మ గుడి వద్ద జరిగిన గంగానమ్మ సంబరాల్లో భాగంగా సోమ వారం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమాన్ని కార్పొరేటర్ చందనసురేష్ ప్రారంభించారు. ఏటా ఈ సంబరాలు నిర్వహించడం ఆన వాయితీగా వస్తోందని తెలిపారు. కార్యక్రమంలో గుడి కమిటీ అధ్యక్షుడు బి.వెంకటేశ్వరరావు, కార్యదర్శి నాగవరపు గణేష్, కోశాధికారి ఆత్కూరి గోపి పాల్గొన్నారు.



రుణ పత్రాలు అందజేస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులు

సబ్సిడీతో రుణాలందజేస్తున్నాం

● రాష్ట్ర వాషర్‌మెన్ ఫెడరేషన్ డైరెక్టర్ సింహాచలం

మాచవరం : ప్రభుత్వం రజకులకు అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసు కోవాలని రాష్ట్ర వాషర్‌మెన్ ఫెడరేషన్ డైరెక్టర్ భవిరి సింహాచలం పేర్కొన్నారు. గుణ దల ఒకటో డివిజన్‌లో రుణాలపై సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ రజకులు 15మంది సభ్యులుగా ఏర్పడి వ్యాపారాలు చేయడానికి ముందుకు వస్తే రాష్ట్ర ప్రభుత్వం 5 నుంచి 20 లక్షల రుణాలందజేస్తున్నట్లు తెలి పారు. వృత్తిపనిముట్లు కొనుగోలు, వర్క్‌షాపు, దోబీఘాట్ల నిర్మాణాలు, లాండ్రీ ఏర్పా టుకు సబ్సిడీ ద్వారా రుణాలందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గంగయ్య, రాధమ్మ, శివమ్మ, రజక నేతలు పాల్గొన్నారు.

త్రివేణిలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ 24న

పటమట : త్రివేణి మహిళా కళాశాలలో వినాయక చవితిని పురస్కరించుకుని ఈనెల 24న మట్టి వినాయకుని ప్రతిమలు పంపిణీ చేయనున్నట్లు కళాశాల డైరెక్టర్ బి.సీతారామి రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పర్యావరణ, పరి రక్ష ణలో భాగంగా, వివిధ రకాల పూలు, పండ్లు, కాయలు, గవ్వలతో 74 రూపాల్లో ఆరు వేల విగ్రహాలు తయారుచేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు.

చవితి పందిరి వద్ద బాదుల తొలగింపు

● టౌన్ ప్లానింగ్ సిబ్బందితో స్థానికుల వాగ్వాదం

కృష్ణలంక : కృష్ణలంక సత్యం హోటల్ సమీపంలోని వినాయక చవితి పందిరి వద్ద లైటింగ్ కోసం రోడ్డుపై అడ్డంగా ఏర్పాటు చేసిన సరుగు బాదులను టౌన్‌ప్లానింగ్ సిబ్బంది సోమవారం ఉదయం తొలగించారు. ఏటా ఇక్కడ చవితి పందిరి ఏర్పాటు చేసి తొమ్మిది రోజులు వినాయక ఉత్సవాలను టీడీపీ డివిజన్ నేతలు నిర్వహిస్తారు. ఈ ఏడాది కొత్తగా సర్వీసురోడ్డు వేయడం, ఇంకా కొంత పూర్తి కావాల్సినందున గుర్తు తెలి యని వ్యక్తులు వాట్సప్, ఫేస్‌బుక్‌ల్లో ఫొటోలు తీసి ఫిర్యాదు చేయడం తో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. దీంతో పందిరి నిర్వాహకులకు, సిబ్బందికి మధ్య వాగ్వాదం చోటు చేసుకొంది. చివరకు లైటింగ్ పందిరి కోసం రోడ్డుపై అడ్డంగా ఏర్పాటు చేసిన బాదులు తొలగించి గోతులు పూడ్చారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

పటమట : ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని నాలుగో పట్టణ ట్రాఫిక్ సీఐ విజయ్ కుమార్ అన్నారు. యాదవుల బజారులోని శ్రీ సాయి ఉషోదయ విద్యానికేతన్ విద్యార్థులకు సోమవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ తప్పనిసరిగా పాటించాల న్నారు. నిబంధనలపై తల్లిదండ్రుకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జయశ్రీ, కరుణశ్రీ, పొత్తూరి సీతారామారావు, కరస్పాండెంట్ సుబ్రహ్మణ్యం, ప్రిన్సి పాల్ సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీబీ సిద్ధార్థలో నేడు, రేపు జాతీయ సదస్సు

● విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకే



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ రమేష్, డీన్ రాజేష్, డైరెక్టర్ బాబూరావు

మొగల్రాజపురం : చదువుతోపాటు ఇతరరంగా ల్లో రాణించేలా విద్యార్థుల కు ఇన్నోవేషన్ మేనేజ్ మెంట్ జాతీయ సెమినార్ పీబీ సిద్ధార్థ కళాశాలలో మంగళ, బుధవారాల్లో నిర్వ హిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మేకా రమేష్ పేర్కొన్నారు. కళాశాల సెమినార్ హాలులో సోమ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలి పారు. డైరెక్టర్ వేమూరి బాబూరావు మాట్లాడుతూ యువతలో వ్యాపార, పారిశ్రామిక సంస్థల స్థాపన, నిర్వహణలో సృజనాత్మక శక్తి పెంపొందించే ఉద్దేశంతోనే సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల డీన్ రాజేష్ సి జంపాల కార్యక్రమ వివరాలు తెలిపారు. సమావేశంలో మీడియా ఇన్‌చార్జ్ రహమాన్, కళాశాల ఉపాధి కల్పనా అధికారి కావూరి శ్రీధర్ పాల్గొన్నారు.

సీటు బెల్టుతో ప్రాణానికి రక్ష



సీటు బెల్టు పెట్టుకోవాలని సూచిస్తున్న సీఐ విజయ్‌కుమార్

పటమట : కార్లలో ప్ర యాణించే వారు సీటు బెల్టు ధరించడం వల్ల రోడ్డు ప్రమా దాల సందర్భంలో ప్రాణాలను రక్షిస్తుందని నాలుగో పట్టణ సీఐ విజయ్‌కుమార్ అన్నారు. పటమట మీసేవా సెంటర్ వద్ద సోమవారం జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న వాహనదారులను నిలిపి సీటు బెల్టును తప్పనిసరిగా ధరించా లని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

డేటా పరిమితి పెంచిన యాక్ట్ ఫైబర్ నెట్

లబ్బీపేట : అతిపెద్ద ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ సంస్థ యాక్ట్ ఫైబర్ నెట్ తన వినియోగదారుల కోసం వైజాగ్, విజయ వాడ, నెల్లూరు, తిరుపతి, ఏలూరు, గుంటూరు అన్ని బ్రాడ్ బాండ్స్ ప్లాన్లలోని ఖాతాదారులందరికీ డేటా పరిమితి పెంచుతు న్నట్లు అట్రియా కన్వర్జెన్స్ టెక్నాలజీస్ (యాక్ట్) ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో బాల మల్లాది సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడ, గుంటూరు, ఏలూరుల్లోని రిటైయిల్ ప్లాన్స్ పరిమి తిని రెట్టింపు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా మూడు ప్లాన్‌లను ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. మొదటి ప్లాన్ యాక్ట్‌సిల్వర్ ప్లాన్ అనీ, ఇందులో 75 జీబీ ఎఫ్‌యూపీ నుంచి 150 బీబీ వరకు, రెండో ప్లాన్ యాక్ట్ గోల్డ్‌లో 125 జీబీ ఎఫ్‌యూపీ నుంచి 250 జీబీ వరకు, మూడో ప్లాన్ యాక్ట్ డైమండ్‌లో 150 జీబీ ఎఫ్‌యూపీ నుంచి 300 జీబీ వరకు పెంచినట్లు తెలిపారు.